RNI TELTEL/2024/89620

నేటి శుభోదయం
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

Gk MEDiA

పచురణ : హైదరాబాద్, రంగారెడ్డి, సంపుటి 01, సంచిక 349, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -10, శనివారం - 29 - మార్చి - 2025 , వెల రూ.5/-

# 11రోజుల్లో 12 బిల్లులు..
# మూడు తీర్మానాలు..
## శాసనసభా పర్వంలో కీలకాంశాలివే!

- రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, అప్పులపై చర్చ
- 3 లక్షల 5 వేల కోట్ల రూపాయిల పైగా అంచనా వ్యయంతో వచ్చే ఆర్థిక సంవత్సరం 2025-26 కు బడ్జెట్
- తెలంగాణా షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డ్ తెగల రిజర్వేషన్ల హేతుబద్ధీకరణ బిల్లు 2025 ద్వారా ఎస్సి లో 59 కులాల వర్గీకరణ కు ఆమోదం



హైదరాబాద్: తెలంగాణా శాసన సభా సమావేశాలు రాష్ట్ర ద్రవ్య వినియోగ బిల్లు 2025 ను ఆమోదించిన అనంతరం గత రాత్రి పొద్దుపోయాక నిరవధికంగా వాయిదా పడ్డాయి. ఈ నెల 12న ప్రారంభం అయిన బడ్జెట్ సమావేశాలు 11రోజులలో రాష్ట్ర వార్షిక బడ్జెట్ ను ఆమోదించటంతో పాటూ, 12బిల్లులను, మూడు తీర్మానాలనూ ఆమోదించారు. ఈ సమావేశాల్లో 142 ప్రసంగాలు జరిగాయి, అధికార ప్రతిపక్షాల మధ్య వాద ప్రతివాదాలు, వాడి వేడి చర్చలు సాగాయి.

**మూజువాణీ ఓటుతో ద్రవ్య వినియోగ బిల్లు 2025 ఆమోదం**

ప్రధానంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, అప్పులపై చర్చ సాగింది. మొత్తం 12రోజుల్లో 97 గంటల పైగా వివిధ కార్యకలాపాలను శాసనసభ నిర్వహించింది. 3 లక్షల 5 వేల కోట్ల రూపాయిల పైగా అంచనా వ్యయంతో మిగతా 2లో



2 లో

## కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్ న్యూస్.. డీఏ 2 శాతం పెంపుకు కేబినెట్ ఆమోదం

- జూలై ఒకటి నుంచి చెల్లించాల్సిన డియర్‌నెస్ అలవెన్స్ రేటు 53శాతం నుంచి 55శాతానికి పెరిగింది
- కేంద్రం నిర్ణయంతో కేంద్ర ప్రభుత్వంలోని దాదాపు కోటిమందికిపైగా ఉద్యోగులకు లబ్ధి



2 లో

## త్రిభాషా సూత్రాన్ని అంగీకరించేది లేదు

- త్రిభాషా సూత్రం, డీలిమిటేషన్ పై విజయ్ పార్టీ కీలక తీర్మానం

## 'ప్రజాస్వామ్య స్ఫూర్తిని నిలబెట్టిన మిమ్మల్ని చూసి గర్వపడుతున్నా'

- స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో విజయంపై వైఎస్ జగన్ హర్షం
- ఎల్లప్పుడూ పార్టీకి వెన్నుముకలా నిలుస్తున్న కార్యకర్తలకు నా హ్యాట్సాఫ్
- పార్టీ కేడర్ అభినందనలు తెలిపిన వైఎస్ జగన్



తాడేపల్లి : స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేసిన ప్రతీ ఒక్కరికీ అభినందనలు తెలియ జేశారు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. ఈ మేరకు వైఎస్ జగన్ తన సోషల్ మీడియా అకౌంట్'ఎక్స్' ద్వారా వైఎస్సార్‌సీపీ విజయంపై హర్షం వ్యక్తం చేశారు.'స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపునకు పనిచేయటం హర్షించదగ్గ విషయం. స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో కూటమి పార్టీలకు ఎలాంటి మిగతా 2లో



2

## కేంద్రం సంచలనం.. ఇక మీ మెసెజ్‌లు అన్నీ చదివేస్తారు

### మీ అకౌంట్ ఖాతాలకు వాట్సప్, ఈ మెయిల్‌తోపాటు టెలిగ్రాఫ్‌ను యాక్సెస్ చేసుకోవచ్చు

ఆదాయపు పన్ను బిల్లు -2025ను అనుసరించి ఈ తరహా చర్యలు ఉంటాయి

క్రిప్టోకరెన్సీ వంటి వర్చువల్ ఆస్తులు విస్మరించబడకుండా చూసుకోవడానికి ఇది సహాయపడుతుంది



2

## మయన్మార్‌ను అన్ని విధాలుగా ఆదుకుంటాం : ప్రధాని మోదీ

- మయన్మార్ ను కుదిపేసిన భూకంపంపై ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం
- ఓ భవనం కూలడంతో శిథిలాల కింద 50 మంది చిక్కుకున్నారు
- భూమి లోపల.. పది కిలోమీటర్ల మేర భూకంపం



2

## పాలమూరు ఎత్తిపోతలకు జాతీయ హోదా కుదరదు

### కృష్ణానదీ జలాలపై తెలంగాణ, ఏపీ మధ్య వివాదం

ఢిల్లీ: పాలమూరు ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా కల్పించాలంటూ తెలంగాణ ప్రభుత్వం చేసిన ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వం తిరస్కరించింది. కృష్ణానదీ జలాలపై తెలంగాణ, ఏపీ మధ్య వివాదం కోర్టులో ఉన్న నేపథ్యంలో జాతీయ హోదా సాధ్యం కాదని జల్‌శక్తి శాఖ స్పష్టం చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలను తిరిగి పంపినట్లు లోక్‌సభకు కేంద్రం వెల్లడించింది. 2024 డిసెంబర్‌లోనే ఈ ప్రక్రియ చేపట్టినట్లు తెలిపింది. ఈ మేరకు ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అడిగిన ప్రశ్నకు జల్‌శక్తిశాఖ లిఖితపూర్వక సమాధానం ఇచ్చింది.

### బీఆర్ఎస్ ప్రభుత్వ కృషి ఫలితమే
## తెలంగాణకు బీవైడీ..

- 2023లోనే 10 బిలియన్ డాలర్ల పెట్టుబడికి బీవైడీ, ఒలెక్ట్రా అంగీకారం కుదుర్చుకున్నాయి
- బీవైడీ కంపెనీ రాష్ట్రానికి రావడం ఫార్ములా-ఈ రేసు ప్రత్యక్షఫలితం



హైదరాబాద్: రాష్ట్రానికి బీవైడీ కార్ల సంస్థ పెట్టుబడి రావడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంతోషం వ్యక్తంచేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ విధానాల వల్లే రాష్ట్రానికి బీవైడీ సంస్థ వచ్చిందన్నారు. 2023లోనే 10 బిలియన్ డాలర్ల పెట్టుబడికి బీవైడీ, ఒలెక్ట్రా అంగీకారం కుదుర్చుకున్నాయని చెప్పారు. బీవైడీ కంపెనీ రాష్ట్రానికి రావడం ఫార్ములా-ఈ రేసు ప్రత్యక్షఫలితమని వెల్లడించారు. బీవైడీ రాకకు ఏండ్ల తరబడి కష్టపడిన అందరికి ఎక్స్ వేదికగా అభినందనలు తెలిపారు. 'బీఆర్ఎస్ ప్రభుత్వ కృషితోనే తెలంగాణకు మిగతా 2లో

### బ్రిటీష్ వాళ్లు ఒక్క ఇంగ్లీష్ ని మాత్రమే వదిలేసి...
# అంతా తీసుకుపోయారు

- కమ్యూనికేషన్ రంగంలో ప్రైవేట్ సంస్థల ఎంట్రీ గేమ్ ఛేంజర్
- అందరం కలిసి కృషి చేస్తే ఇండియా నెంబర్ వన్ స్థానానికి చేరుకుంటుంది
- 2014లో ప్రపంచంలో పదో ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారత్ ఇప్పుడు ఐదో స్థానానికి చేరుకుంది
- మద్రాస్ ఐఐటీ ఎన్నో విషయాలలో నెంబర్ వన్ గా ఉంది
- మద్రాస్ ఐఐటీలో 35 నుంచి 40 శాతం మంది తెలుగు విద్యార్థులే ఉన్నారు



అమరావతి: కొంతకాలంగా భారత్ వృద్ధిరేటు ప్రపంచంలోనే అత్యధికంగా ఉందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. 2014లో ప్రపంచంలో పదో ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారత్ ఇప్పుడు ఐదో స్థానానికి చేరుకుందని చెప్పారు. యావత్ ప్రపంచం ఇప్పుడు భారత్ వైపే చూస్తోందని అన్నారు. మద్రాస్ ఐఐటీలో నిర్వహించిన 'ఆల్ ఇండియా రీసెర్చ్ స్కాలర్స్ సమ్మిట్ 2025' కార్యక్రమానికి చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆయన ప్రసంగిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. మద్రాస్ ఐఐటీ ఎన్నో విషయాలలో నెంబర్ వన్ గా ఉందని చంద్రబాబు కితాబునిచ్చారు. ఎన్నో రకాల ఆన్ లైన్ కోర్సులు కూడా అందిస్తోందని చెప్పారు. ఐఐటీ మద్రాస్ స్టార్టప్ లలో 80 శాతం సక్సెస్ అవుతున్నాయని తెలిపారు. స్టార్టప్ అగ్నికుల్ మంచి విజయాన్ని అందుకుందని చెప్పారు. మద్రాస్ ఐఐటీలో 35 నుంచి 40 శాతం మంది తెలుగు విద్యార్థులే ఉన్నారని అన్నారు. ఐఐటీలను స్థాపించడం దేశ విద్యారంగంలో గొప్ప ముందడుగు అని చెప్పారు. మిగతా 2లో

## వచ్చే ఖరీఫ్ నాటికి మరింత సమర్థవంతంగా ధాన్యం కొనుగోళ్లు



- విజయవాడలో సివిల్ సప్లయిస్ లిమిటెడ్ బోర్డు సమావేశం
- మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన సమావేశం
- ఖరీఫ్ సీజన్ లో రైతుల నుంచి సేకరించిన ధాన్యం వివరాలపై మంత్రి సమీక్ష

2లో



## తీవ్ర విషాదం...

2

## భూకంపం తీవ్రతకు కుప్పకూలిన వెయ్యి పడకల ఆసుపత్రి

మయన్మార్, థాయ్ లాండ్ ను వణికించిన భూకంపం

మయన్మార్ రాజధానిలో కుప్పకూలిన వెయ్యి పడకల ఆసుపత్రి

ఇక్కడే అత్యధిక ప్రాణనష్టం ఉంటుందని అంచనా

### ఏప్రిల్ 3 న థాయ్‌లాండ్..
## శ్రీలంకలో మోదీ పర్యటన..

- మోదీ థాయ్‌లాండ్ ప్రధానమంత్రి పేటోంగ్టార్న్ ఆహ్వానం మేరకు బ్యాంకాక్ వెళ్లనున్నారు
- బిమ్ స్టెక్ కూటమిలో భారతదేశం, శ్రీలంక, థాయ్‌లాండ్, బంగ్లాదేశ్, మయన్మార్, నేపాల్, భూటాన్ దేశాలు సభ్యులు



ఢిల్లీ: భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఏప్రిల్ 3 నుండి 6 వరకు థాయ్‌లాండ్, శ్రీలంక పర్యటనలో పాల్గొననున్నారు. ఈ విషయాన్ని కేంద్ర విదేశాంగ శాఖ అధికారికంగా ప్రకటించింది. మోదీ థాయ్‌లాండ్ ప్రధానమంత్రి పేటోంగ్టార్న్ ఆహ్వానం మేరకు బ్యాంకాక్ వెళ్లనున్నారు. బే ఆఫ్ బెంగాల్ ఇనీషియేటివ్ ఫర్ మల్టీ-సెక్టోరల్ టెక్నికల్ అండ్ ఎకనామిక్ కోఆపరేషన్ ( బిమ్ స్టెక్ ) సదస్సులో పాల్గొనడం ప్రధాన అంశం. కూటమి కీలక భేటీ బిమ్ స్టెక్ కూటమిలో మిగతా 2లో

### మహిళలు తలుచుకుంటే
## ఏదైనా చేయగలరు



హైదరాబాద్: కేరళలోని వాయనాడ్ జిల్లా లో పలు మహిళా సాధికారత ప్రాజెక్టుల కు కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకాగాంధీ శంకుస్థాపన చేశారు. ఈ అభివృద్ధి ప్రాజెక్టులు మహిళల నేతృత్వంలో పనిచేస్తాయని చెప్పారు. వాయనాడ్ జిల్లాలోని తన్నీర్వాల్ గ్రామ పంచాయతీ లో జరిగిన శంకుస్థాపన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రియాంకాగాంధీ మాట్లాడుతూ.. ఇవాళ నేను ఆధునిక అంగన్వాడీ కేంద్రమైన టేక్ ఎ బ్రేక్ సెంటర్కు శంకుస్థాపన చేశానని, ఇది పర్యాటకులకు విశ్రాంతి కేంద్రంగా, వినోద కేంద్రంగా పనిచేస్తుందని చెప్పారు. ఈ కేంద్రాన్ని మహిళా సంఘాల మహిళలు ఆపరేట్ చేస్తారని తెలిపారు. ఈ కేంద్రంలో కెఫటేరియా, మిగతా 2లో

## తీవ్ర విషాదం... భూకంపం తీవ్రతకు
# కుప్పకూలిన వెయ్యి పడకల ఆసుపత్రి

మయన్మార్, థాయ్ లాండ్ : భారీ భూకంపం మయన్మార్, థాయ్ లాండ్ లను వణికించింది. భూకంప తీవ్రతకు ఎన్నో భవంతులు కుప్పకూలిపోయాయి. శిథిలాల కింద ఎంత మంది ప్రాణాలు కోల్పోయారో అంచనా వేయలేని పరిస్థితి ఉంది. మరోవైపు మయన్మార్ రాజధాని నేపిడాలో వెయ్యి పడకల ఆసుపత్రి కుప్పకూలింది. ఎక్కువ ప్రాణ నష్టం, అత్యధికంగా క్షతగాత్రులు ఇక్కడే ఉంటారని భావిస్తున్నారు. ఈ ఆసుపత్రిని కొత్తగా నిర్మించారు. ఇంకా పేరు కూడా పెట్టలేదు. ఆసుపత్రి శిథిలాల్లో తమ ఆత్మీయుల కోసం ఎంతో మంది గాలిస్తున్నారు. ఈ ప్రాంతంలో తీవ్ర ఆందోళన నెలకొంది. థాయ్ లాండ్, మయన్మార్ తో పాటు ఇండియా, చైనా, బంగ్లాదేశ్, వియత్నాం సహా పలు తూర్పు ఆసియా దేశాల్లో ప్రకంపనలు వచ్చాయి. 7.7, 6.4, 4.9 తీవ్రతతో మూడు భూకంపాలు వచ్చాయి. మయన్మార్ లోని మాండలేలో మసీదు కూలి దాదాపు 20 మంది ప్రాణాలు కోల్పోయారు. టవుంగూలో పునరావాస కేంద్రం కుప్పకూలి ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. రెండు దేశాల్లో సహాయక కార్యక్రమాలు ముమ్మరంగా సాగుతున్నాయి. భారీ సంఖ్యలో ప్రాణనష్టం జరిగి ఉంటుందని అంచనా వేస్తున్నారు. శిథిలాలు తొలగిస్తున్న కొద్దీ మృతదేహాలు బయటపడుతున్నాయి.

## కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్ న్యూస్..
## డీఏ 2 శాతం పెంపుకు కేబినెట్ ఆమోదం

ఢిల్లీ: కేంద్ర ప్రభుత్వంలోని ఉద్యోగులకు ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం శుభవార్త చెప్పింది. డియర్‌నెస్ అలవెన్స్ (కరవు భత్యం) 2 శాతం పెంచింది. డీఏ పెంపు ప్రతిపాదనలకు కేంద్ర మంత్రివర్గం ఆమోద ముద్రవేసింది. తాజా నిర్ణయంతో జూలై ఒకటి నుంచి చెల్లించాల్సిన డియర్‌నెస్ అలవెన్స్ రేటు 53శాతం నుంచి 55శాతానికి పెరిగింది. కేంద్రం నిర్ణయంతో కేంద్ర ప్రభుత్వంలోని దాదాపు కోటిమందికిపైగా ఉద్యోగులకు లబ్ధి చేకూరనున్నది. ఇందులో 48లక్షల మంది ఉద్యోగులు, 67లక్షల మంది పెన్షనర్లు ఉన్నారు. ప్రస్తుతం 7వ వేతన సంఘం సిఫార్సుల ప్రకారం ఉద్యోగుల జీతభత్యాలు నిర్ణయిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం సాధారణంగా ఏటా రెండుసార్లు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల డీఏ పెంచుతుంది. ఇది జనవరి, జూలైల్లో జరగాల్సి ఉన్నప్పటికీ ఏటా మార్చి, అక్టోబరులో ప్రకటిస్తూ వస్తోంది. ఆలస్యంగా ప్రకటించినా.. బకాయిలతో కలిపి జనవరి, జూలై నుంచే చెల్లిస్తారు. ముఖ్యంగా డీఏ సవరణ కోసం ఆల్ ఇండియా కన్జూమర్ ప్రైస్ ఇండెక్స్ ఫర్ ఇండస్ట్రియల్ వర్కర్స్‌ను ప్రాతిపదికగా తీసుకుంటుంది. ఇదే ద్రవ్యోల్బణాన్ని అంచనా వేస్తుంది. గతేడాది అక్టోబర్‌లో దీపావళి కానుకగా డీఏ 3 శాతం పెంచిన విషయం తెలిసిందే. కేంద్రం డీఏను సవరించిన నేపథ్యంలో రాష్ట్రాలు సైతం తమ ఉద్యోగులకు ఆ మేరకు డీఏ పెంచే అవకాశం ఉంటుంది.

## మయన్మార్‌ను అన్ని విధాలుగా ఆదుకుంటాం : ప్రధాని మోదీ



ఢిల్లీ : మయన్మార్ ను కుదిపేసిన భూకంపంపై ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మయన్మార్‌ను అన్ని విధాలుగా ఆదుకునేందుకు సిద్ధంగా ఉందని ప్రకటించారు. మయన్మార్, థాయ్‌లాండ్‌లను భూకంపం కుదిపేసింది. భూకంపం ధాటికి భవనాలు ఊగాయి. బహుళజాతి భవనాలు నేల మట్టమయ్యాయి. ఓ భవనం కూలడంతో శిథిలాల కింద 50 మంది చిక్కుకున్నారు. నేల మట్టమైన భవనాల కింద వేలాది మంది ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. భారీ భూకంపంతో వేలాది భారీ నిర్మాణాలు నేల మట్టమయ్యాయి. భారీ ఆస్తి నష్టం సంభవించింది. ముఖ్యంగా మయన్మార్‌లో వరుసగా స్వల్ప వ్యవధిలో రిక్టర్ స్కేలుపై 7.7,6.4 భూకంప తీవ్రత నమోదైంది. ఆ భూకంపంపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మయన్మార్‌ను ఆదుకునేందుకు భారత్ సిద్ధంగా ఉందని తెలిపారు. అందరి భద్రత, శ్రేయస్సు కోసం ప్రార్థిస్తున్నట్లు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. భూకంపం ప్రభావం నేపథ్యంలో మయన్మార్, థాయిలాండ్ దేశాలతో కేంద్రం సంప్రదింపులు జరుపుతుంది. అవసరమైన సహాయాన్ని అందించేందుకు సిద్ధమైంది.

భూమి లోపల.. పది కిలోమీటర్ల మేర భూకంపం

మయన్మార్ వాయువ్య భాగమైన సాగైంగ్‌కు 16కిలోమీటర్ల దూరంలో 10కిలోమీటర్ల లోతులో భూకంపం సంభవించినట్లు యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్ సర్వే తెలిపింది. మయన్మార్‌లో గతంలో కూడా సాగైంగ్‌కు భూకంపాలు సంభవించిన చరిత్ర ఉంది. ఈసారి కూడా అదే ప్రాంతంలో భూకంపం రావడం గమనార్హం.

# త్రిభాషా సూత్రాన్ని అంగీకరించేది లేదు

తమిళనాడు: జాతీయ విద్యావిధానంలోని త్రిభాషా సూత్రాన్ని, నియోజవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్)ను తమిళ పార్టీలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్న సంగతి తెలిసిందే. కేంద్ర ప్రభుత్వంపై ద్రవిడ పార్టీలు విమర్శలు గుప్పిస్తున్నాయి. తాజాగా త్రిభాషా సూత్రాన్ని, డీలిమిటేషన్ ను వ్యతిరేకిస్తూ సినీ హీరో విజయ్ పార్టీ తమిళగ వెట్రి కళగం (టీవీకే) తీర్మానాలు చేసింది. తమిళనాడులోని తిరువన్మయూర్ లో టీవీకే తొలి జనరల్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసింది. ఈ సమావేశంలో పార్టీ అధినేత విజయ్ కూడా పాల్గొన్నారు. ఈ సమావేశంలో వక్ఫ్ సవరణ బిల్లుతో సహా మొత్తం 17 తీర్మానాలను పార్టీ ఆమోదించింది. జాతీయ విద్యావిధానంలోని మూడు భాషల విధానం ఫెడరలిజానికి విరుద్ధమని పార్టీ అభిప్రాయపడింది. త్రిభాషా సూత్రాన్ని తాము అంగీకరించేది లేదని తెలిపింది. డీలిమిటేషన్ తో దక్షిణాది రాష్ట్రాల్లో సీట్లు తగ్గుతాయని చెప్పింది. డీలిమిటేషన్ ను వ్యతిరేకిస్తామని చెప్పింది. ఇదే సమయంలో డీఎంకే ప్రభుత్వంపై విమర్శలు గుప్పించింది. ఉద్యోగుల పాత పెన్షన్ పథకంపై ప్రభుత్వం తప్పుడు వాగ్దానాలు చేసిందని విమర్శించింది. రాష్ట్రంలో డ్రగ్స్ వాడకం పెరిగిపోయిందని, దీన్ని నియంత్రించడంలో ప్రభుత్వం విఫలమయిందని దుయ్యబట్టింది. శ్రీలంక అరెస్ట్ చేసిన భారతీయ మత్స్యకారుల అంశంపై స్పందిస్తూ... మత్స్యకారులకు టీవీకే అండగా ఉంటుందని తెలిపింది.

## బీఆర్ఎస్ ప్రభుత్వ కృషి ఫలితమే
# తెలంగాణకు బీవైడీ..

మొదటి పేజి తరువాయి



'బీఆర్ఎస్ ప్రభుత్వ కృషితోనే తెలంగాణకు బీవైడీ సంస్థ వచ్చింది. నాడు బీఆర్ఎస్ చేసిన కృషి.. నేడు ఫలితించింది. దిగ్గజ కంపెనీ భారీ పెట్టుబడితో యువతకు ఉపాధి అవకాశాలు వస్తాయి. ఫార్ములా-ఈ రేసు నిర్వహణతో ప్రపంచం దృష్టిని తెలంగాణ ఆకర్షించింది. ప్రభుత్వాలు మంచి విధానాలు ప్రవేశపెడితే నీచమైన రాజకీయాలను అధిగమించి మంచి ఫలితాలు వస్తాయి. తాము ప్రవేశపెట్టిన తెలంగాణ మొబిలిటీ వ్యాలీ, ఈవీ విధానం వల్లే ఈ రోజు బీవైడీ తెలంగాణకు వచ్చింది. తెలంగాణ మొబిలిటీ వ్యాలీ, ఈవీ పాలసీ భాగంగానే ఫార్ములా-ఈ రేస్‌ను నిర్వహించాం. తమ విధానాల వల్లే తెలంగాణకు ఇంత భారీ పెట్టుబడి వచ్చింది. ఈ పెట్టుబడి కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి అభినందనలు.' అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

## మహిళలు తలుచుకుంటే
# ఏదైనా చేయగలరు

మొదటి పేజి తరువాయి



ఈ కేంద్రంలో కెఫటేరియా, పార్కు ఉన్నాయని, అవి కూడా మహిళల నేతృత్వంలోనే కొనసాగు తాయని అన్నారు. ఈ కేంద్రాన్ని మహిళలు నడుపడం అద్భుతంగా ఉంటుందని చెప్పారు. పురుషులు తరచూ మహిళల శక్తిని తక్కువ అంచనా వేస్తుంటారని, కానీ మనం తలుచుకుంటే ఏదైనా చేయగలమని గ్రామానికి చెందిన మహిళలను ఉద్దేశించి ప్రియాంకాగాంధీ వ్యాఖ్యానించారు. ఇంటిని, కుటుంబాన్ని మనం అద్భుతంగా నడుపుతున్నామని, మనం ఏ పనిచేసినా, అది కార్యాలయంలో అయినా, వ్యాపారంలో అయినా అంకితభావంతో చేస్తామని చెప్పారు. తన్విహాల్ పంచాయతీ ఏరియా మంచి పర్యాటక ప్రాంతమని, ఈ ఏరియాలో సహజ అందాలు అద్భుతంగా ఉన్నాయని, ఇలాంటి ఏరియాలో మహిళకు సంబంధించిన అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయడం తనకు సంతోషంగా ఉందని చెప్పారు.

# వచ్చే ఖరీఫ్ నాటికి మరింత సమర్ధవంతంగా ధాన్యం కొనుగోళ్లు

విజయవాడ: విజయవాడలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ లిమిటెడ్ 227వ బోర్డు సమావేశం మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సంస్థ అభివృద్ధికి, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించే దిశగా పలు నిర్ణయాలు తీసుకున్నారు. గత ఖరీఫ్ సీజన్‌లో రైతుల నుంచి సేకరించిన ధాన్యం వివరాలను మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఈ ఖరీఫ్ సీజన్‌లో 5,61,216 మంది రైతుల నుంచి 35,48,724 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని, దీనికి గాను రూ.8,138 కోట్ల నగదును రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. రాబోయే ఖరీఫ్ సీజన్ నాటికి ధాన్యం కొనుగోలును మరింత సమర్థవంతంగా నిర్వహించడానికి ఆర్ఎస్కేలకు శిక్షణ ఇవ్వాలని నిర్ణయించారు. ఏప్రిల్ నెల నుంచి రబీ కొనుగోళ్లకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన వెల్లడించారు. పేద ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న దీపం-2 పథకం గురించి మంత్రి ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ పథకం ద్వారా ప్రతి పేద కుటుంబానికి సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేస్తామని తెలిపారు. మొదటి ఉచిత సిలిండర్ పొందేందుకు 2025 మార్చి 31 వరకు గడువు ఉందని, ఇప్పటివరకు 98 లక్షల మంది లబ్ధిదారులు ఈ పథకం ద్వారా లబ్ధి పొందారని ఆయన పేర్కొన్నారు. ఈ సిలిండర్లను నాలుగు నెలలకు ఒకసారి బుక్ చేసుకోవచ్చని, పట్టణ ప్రాంతాల్లో 24 గంటల్లో, గ్రామీణ ప్రాంతాల్లో 48 గంటల్లో గ్యాస్ డెలివరీ చేయబడుతుందని తెలిపారు. డెలివరీ అయిన 48 గంటల్లోపు చెల్లించిన మొత్తం లబ్ధిదారుల ఖాతాలో తిరిగి జమ చేయబడుతుంది. ఈ పథకానికి సంబంధించిన సమస్యలు లేదా సమాచారం కోసం టోల్ ఫ్రీ నంబర్ 1967కు కాల్ చేయాలని సూచించారు. వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ, భద్రతను మెరుగుపరిచేందుకు ప్రైవేటు గోడౌన్ల వద్ద ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కెమెరాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. దీని ద్వారా గోడౌన్లలోని సరుకు నిల్వలను టెక్నాలజీ ద్వారా పర్యవేక్షించవచ్చు. అంతేకాకుండా, ప్రతి గోడౌన్ పైభాగంలో సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసి గ్రీన్ ఎనర్జీ వినియోగాన్ని ప్రోత్సహించాలని నిర్ణయించారు. విద్యార్థుల మధ్యాహ్న భోజన పథకం కోసం హాస్టల్స్‌కు 1.14 లక్షల మెట్రిక్ టన్నుల సన్న బియ్యం అందిస్తున్నట్లు మంత్రి నాదెండ్ల తెలిపారు. తృణధాన్యాల వినియోగం పెంచేందుకు ప్రజలకు అవగాహన కల్పించాలని, త్వరలో చౌక ధరల దుకాణాల ద్వారా రాగులు, కొర్రలు, సజ్జలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. దీనికి సంబంధించిన విధివిధానాలను త్వరలో ప్రకటిస్తామని, తృణధాన్యాల ఉత్పత్తిని పెంచేందుకు రైతులకు అవగాహన కల్పిస్తామని మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్, ఎండీ మంజీర్ జిలాని, కమిషనర్ సౌరబ్ గౌర్, సివిల్ సప్లై కార్పొరేషన్ సభ్యులు బోడపాటి శ్రీధర్, కడాలి ఈశ్వరి, పద్మజ, ఆనంద్, కోటి, పట్టాభి, తోట పార్థసారథి, మహేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం సంచలనం.. ఇక మీ మెసెజ్‌లు అన్నీ చదివేస్తారు

న్యూఢిల్లీ: మరికొద్ది రోజుల్లో కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభం కానుంది. అలాంటి వేళ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో కీలక వ్యాఖ్యలు చేశారు. మీ అకౌంట్ ఖాతాలకు వాట్సప్, ఈ మెయిల్‌తోపాటు టెలిగ్రాఫ్‌ను యాక్సెస్ చేసుకోవచ్చని తెలిపారు. అయితే వాటిని ఆదాయపు పన్ను శాఖ అధికారులు ఓ కంట కనిపెడతారని చెప్పారు. ఆదాయపు పన్ను బిల్లు -2025ను అనుసరించి ఈ తరహా చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. లోక్‌సభలో ఆమె మాట్లాడుతూ.. ఈ కొత్త బిల్లు వల్ల కొత్త సాంకేతికతతో పన్ను అమలుకు సంబంధించని వివరాలను ఆమె వివరించారు. క్రిప్టోకరెన్సీ వంటి వర్చువల్ ఆస్తులు విస్మరించబడకుండా చూసుకోవడానికి ఇది సహాయపడుతుందన్నారు. డిజిటల్ ఖాతాల నుండి వచ్చే ఆధారాలను అధికారులు కోర్టులో పన్ను ఎగవేతను నిరూపించడంతోపాటు పన్ను ఎగవేత ఖచ్చితమైన మొత్తాన్ని లెక్కించడానికి ఈ ఆధారాలను అందిస్తాయన్నారు.

ఆదాయపు పన్ను చట్టం 1961 స్థానంలో ఆదాయపు పన్ను బిల్లు -2025ను కేంద్రం తీసుకు వచ్చిందని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. ప్రభుత్వం లెక్కల్లో చూపని నగదు, చట్టవిరుద్ధ కార్యకలాపాలను గుర్తించడానికి ఈ బిల్లు అనుమతి ఇస్తుందన్నారు. అక్రమ కార్యకలాపాల కోసం వినియోగిస్తున్న లెక్కల్లో చూపని నగదును గుర్తించేందుకు ఈ బిల్లు ఉపయోగపడుతుందని ఆమె వివరించారు. మొబైల్ ఫోన్లలో ఎన్‌క్రిప్ట్ చేసిన సందేశాలు రూ. 250 కోట్ల లెక్కల్లో లేని నగదును బయటపెట్టాయని గణాంకాలతో సహా ఆమె వివరించారు. అలాగే వాట్సాప్ సందేశాలతో క్రిప్టో ఆస్తులకు సంబంధించిన ఆధారాలు గుర్తించినట్లు తెలిపారు. వాట్సాప్ కమ్యూనికేషన్‌లో రూ. 200 కోట్లు లెక్కల్లో లేని నగదును వెలికి తీయడానికి సహాయ పడిందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. ఇక గూగుల్ మ్యాప్స్.. నగదును దాచడానికి తరచు సందర్శించే ప్రదేశాలను గుర్తించడంలో సహాయపడిందని ఆమె వివరించారు. బినామీల ఆస్తి యాజమాన్యాన్ని నిర్ణయించడానికి ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలను సైతం విశ్లేషించామన్నారు. కొత్త బిల్లుతో వాట్సాప్, టెలిగ్రామ్, ఈ మెయిల్ వంటి డిజిటల్ కమ్యూనికేషన్ ప్లాట్‌ఫారమ్‌లను యాక్సెస్ చేసే హక్కును ఆదాయపు పన్ను శాఖ అధికారులకు కల్పిస్తుందని ఆర్థిక మంత్రి వివరించారు. ఇవి కాకుండా అదనంగా, ఆర్థిక లావాదేవీలను దాచడానికి ఉపయోగించే వ్యాపార సాఫ్ట్‌వేర్‌తోపాటు సర్వర్‌లను కూడా ప్రభుత్వం యాక్సెస్ చేస్తుందని స్పష్టం చేశారు. వెల్లడించని ఆదాయం తాలుక వ్యవహారాలను ఈ బిల్లు వెలుగులోకి తీసుకు వస్తుందని ఆమె స్పష్టం చేశారు. ఆదాయపు పన్ను శాఖ సోదాలు, నగదు స్వాధీన సమయంలో.. వర్చువల్ డిజిటల్ స్థలాలను యాక్సెస్ చేయడానికి ఆ శాఖ అధికారులకు అనుమతి ఇస్తుందన్నారు. ఇది ఈ మెయిల్ సర్వర్‌లు, సోషల్ మీడియా ఖాతాలు, ఆన్‌లైన్‌లో పెట్టుబడితోపాటు వాణిజ్య ప్లాట్‌ఫారమ్‌లు, ఆస్తి యాజమానుల వివరాలను నిల్వ చేసే వెబ్‌సైట్‌లను కవర్ చేస్తుందని సోదాహరణగా ఆమె వివరించారు. కొత్త ఆదాయపు పన్ను బిల్లు 2025, ఫిబ్రవరి 13వ తేదీన లోక్ సభలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే.

# 11రోజుల్లో 12 బిల్లులు..మూడు తీర్మానాలు..

మొదటి పేజి తరువాయి



3 లక్షల 5 వేల కోట్ల రూపాయిల పైగా అంచనా వ్యయంతో వచ్చే ఆర్థిక సంవత్సరం 2025-26 కు బడ్జెట్ ను ఆమోదించింది. ఇందుకు అవసరమయిన ద్రవ్య వినియోగ బిల్లు 2025 ను అధికార ప్రతిపక్షాల సభ్యులు తీవ్ర వాదోపవాదల మధ్య మూజు వాణీ ఓటుతో ఆమోదించింది.

సభలో ఈ బిల్లులకు ఆమోదం

సమావేశాల్లో కొన్ని కీలక బిల్లులు ప్రవేశపెట్టి ఆమోదించారు. తెలంగాణ వెనుక బడిన తరగతుల, గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థల రిజర్వేషన్ల్ బిల్లు 2025, స్థానిక సంస్థలు, ఉద్యోగ విద్యారంగాల్లో వెనుకబడిన తరగతులకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ మరో బిల్లునూ ఆమోదించింది. ఇంకా తెలంగాణా షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డ్ తెగల రిజర్వేషన్ల హేతుబద్దీకరణ బిల్లు 2025 ద్వారా ఎస్సి లో 59 కులాల వర్గీకరణ కు ఆమోదం తెల్పింది.

మానవ అవయవాలు కణజాల చట్టానికి ఆమోదం

కేంద్ర చట్టాలకు అనుగుణంగా, మానవ అవయవాలు-కణజాల చట్టం 2025 కూ ఆమోదం తెలిపి, అవయవ మార్పిడి చట్టాలను కేంద్ర చట్టాలకు అనుగుణంగా మార్పులు చేసేందుకు మార్గం సుగమం చేసింది. కొన్ని గ్రామాలను మునిసిపాలిటీలలో విలీనం చేసి పాలన సౌలభ్యాన్ని మెరుగు పరచటానికి పురపాలక, పంచాయితీ రాజ్ చట్టాలలో మార్పులు ప్రతిపాదించిన బిల్లులను కూడా ఆమోదించింది.

డీలిమిటేషన్ పై తీర్మానం

బిఆర్ఎస్ సభ్యులు జగదీశ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు గాను సమావేశాలనుంచి సస్పెండ్ అయ్యారు. ఇక డీలిమిటేషన్ విధి విధానాలను దక్షిణాది రాష్ట్రాలకు నష్టం కలుగని విధంగా మార్చాలనీ కేంద్రాన్ని కోరుతూ శాసన సభలో డీలిమిటేషన్ కు వ్యతిరేకంగా తీర్మానం చేసింది. బంజారా, లంబాడ ప్రజలు మాట్లాడే గోర్ బోలి భాషను రాజ్యాంగం 8 వ షెడ్యూలులో చేర్చాలని ప్రతిపాదిస్తూ మరో తీర్మానం చేశారు.

## ఇది పూజారి ఇచ్చిన రింగ్ కాదమ్మా!: సీఎం చంద్రబాబు



మద్రాస్ : ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు మద్రాస్ ఐఐటీలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐఐటీ విద్యార్థిని సృజన... సీఎం చంద్రబాబును ఓ ప్రశ్న అడిగింది. తాను తెలంగాణలోని కరీంనగర్ కు చెందిన అమ్మాయినని పరిచయం చేసుకున్న సృజన... ప్రతి ఇంట్లో టెక్నాలజీ డెవలప్ అవ్వాలి, ప్రతి ఒక్కరూ ఏఐ, ఎంఎల్ (మెషీన్ లెర్నింగ్) నేర్చుకోవాలి అన్నారు కదా... ఏఐ, తదితర టెక్నాలజీలను మరింత అభివృద్ధి పరిచేందుకు విద్యావ్యవస్థను ఎలా ముందుకు తీసుకెళ్లాలనుకుంటున్నారు? అటువంటి విద్యా వ్యవస్థల్లో ఐఐటీలను ఎలా భాగస్వాములను చేస్తారు? అని ప్రశ్నించింది. అందుకు చంద్రబాబు బదులిచ్చారు. నువ్వు ఎప్పుడు పుట్టావమ్మా అని అ అమ్మాయిని అడిగారు. ఆ అమ్మాయి 1997లో సర్ అని వెల్లడించింది. అయితే నువ్వు పుట్టడానికి రెండేళ్ల ముందే సీఎంను అయ్యాను.... నీది ఏ జిల్లా అని అడిగారు. కరీంనగర్ అని ఆ విద్యార్థిని వెల్లడించింది. అక్కడ్నించి చంద్రబాబు తన ప్రసంగం కొనసాగించారు. "నువ్వు హైదరాబాద్ ను చూసి ఉంటావు... ఎంత డెవలప్ అయిందో తెలుసు కదా. ఎవరికైనా సరే ఆలోచనలు అనేవి ఉండాలి... వాటిని ఆచరణలో పెట్టాలి. భవిష్యత్ అంతా క్వాంటమ్ కంప్యూటింగ్ రంగానిదే. ఐటీ గురించి పెద్దగా ఎవరికీ తెలియని రోజుల్లో నేను ఐటీ గురించి మాట్లాడాను. ఇప్పుడు క్వాంటమ్ కంప్యూటింగ్ అంటే చాలామందికి తెలియదు. ప్రస్తుతం భారతదేశంలో 68 శాతం మంది ఏఐని ఉపయోగిస్తున్నారు. అంతెందుకు... హైదరాబాద్ ను ఎవరు డెవలప్ చేశారు? అని గూగుల్ అంకుల్ ని అడగండి... ఏఐ సాయంతో సమాధానం వస్తుంది. చాలామంది తెలిసో, తెలియకో ఏఐని వినియోగిస్తుంటారు. రియల్ డేటా ఉండాలే కానీ ఏదైనా సాధ్యమే. ఇప్పుడన్నీ సెన్సార్ల సాయంతో అనేక పనులు చక్కబెడుతున్నాం. శరీరంలో గ్లూకోజ్ శాతం ఎంత ఉందో కూడా సెన్సార్లు చెప్పేస్తాయి. దాన్నిబట్టి మనం ఆహారం తీసుకుంటే సరిపోతుంది. నా చేతి వేలికి ఉన్న రింగ్ చూడండి... ఇది ఏ పూజారి ఇచ్చిన ఉంగరమో కాదు... ఏ మూఢ నమ్మకాలతో ధరించిన వస్తువో కాదు. ఇదొక మానిటరింగ్ డివైస్. ఉదయం లేవగానే నా శరీరం సంసిద్ధతను ఈ రింగ్ చెప్పేస్తుంది. స్లీప్ స్కోర్, హార్ట్ బీట్... ఇలా అనేక అంశాలను ఈ రింగ్ వెల్లడిస్తుంది. దాన్ని బట్టి నేను నడుచుకుంటాను" అని వివరించారు.

# ఏప్రిల్ 3 న థాయ్‌లాండ్.. శ్రీలంకలో మోదీ పర్యటన..

మొదటి పేజి తరువాయి

కూటమి కీలక భేటీ

బిమ్ స్టెక్ కూటమిలో భారతదేశం, శ్రీలంక, థాయ్‌లాండ్, బంగ్లాదేశ్, మయన్మార్, నేపాల్, భూటాన్ దేశాలు సభ్యులు. 2018లో ఖాట్మండులో 4వ బిమ్ స్టెక్ సదస్సు జరిగింది. 5వ బిమ్ స్టెక్ సమావేశం 2022 మార్చి 22న శ్రీలంకలో వర్చువల్‌గా జరిగింది. ఈసారి 6వ బిమ్ స్టెక్ సమావేశం ముఖాముఖిగా జరుగుతోంది, దీంతో ప్రాంతీయ సహకారం మరింత బలోపేతం కానుంది. భద్రత, వాణిజ్యం, పెట్టుబడులు, ఆహారం, నైపుణ్యాభివృద్ధి వంటి అంశాలపై దేశాధినేతలు చర్చించనున్నారు.

### థాయ్‌లాండ్ పర్యటన

బిమ్ స్టెక్ ఏప్రిల్ 3, 4 తేదీల్లో బ్యాంకాక్‌లో జరగనున్న 6వ బిమ్ స్టెక్ సదస్సులో మోదీ పాల్గొంటారు. 'మహాసాగర్ పాలసీ' కింద ప్రాంతీయ సహకారం పెంపొందించడం ప్రధాన లక్ష్యం. మోదీ థాయ్‌లాండ్ ప్రధానమంత్రి పేటోంగ్టార్న్‌తో సమావేశమై ద్వైపాక్షిక సహకారం, వాణిజ్య అంశాలపై చర్చిస్తారు. భారత ఫస్ట్ నైబర్‌హుడ్ పాలసీ, యాక్ట్ ఈస్ట్ పాలసీ, ఇండో-పసిఫిక్ వ్యూహం ఫలించే విధంగా ఈ పర్యటన ఉండనుంది.



### శ్రీలంక పర్యటన

ప్రధాని మోదీ శ్రీలంక అధ్యక్షుడు అనురకుమార దిశనాయకేను కలవనున్నారు. ఇరు దేశాల మధ్య అభివృద్ధి ప్రాజెక్టులపై చర్చలు జరగనున్నాయి. వివిధ ఒప్పందాలకు ఇద్దరు దేశాధినేతలు సంతకాలు చేయనున్నారు. భారతదేశం శ్రీలంకలో పలు మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు సహకారం అందిస్తోంది, తద్వారా ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలపడే అవకాశముంది.

### ప్రాముఖ్యత...

బిమ్ స్టెక్ సమావేశం ద్వారా భారత్ తన వాణిజ్య వ్యూహాత్మక ప్రాధాన్యతను మరింత ముందుకు తీసుకెళ్లనుంది. ఇండో-పసిఫిక్ వ్యూహంలో భాగంగా, బిమ్ స్టెక్ సభ్య దేశాలతో భారతదేశం సంబంధాలను బలోపేతం చేసుకునే అవకాశం ఉంది. శ్రీలంకలో పర్యటన ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలపరిచే దిశగా ఉండనుంది. ఏప్రిల్ 3-6 మధ్య ప్రధాని మోదీ థాయ్‌లాండ్, శ్రీలంక పర్యటన, 6వ బిమ్ స్టెక్సదస్సులో పాల్గొనడం, ప్రాంతీయ సహకారం పెంపొందించడంపై దృష్టి థాయ్‌లాండ్ ప్రధానమంత్రి, శ్రీలంక అధ్యక్షుడితో ద్వైపాక్షిక చర్చలు, భద్రత, వాణిజ్యం, అభివృద్ధి ప్రాజెక్టులపై ఒప్పందాలు. ఈ పర్యటన ద్వారా భారతదేశం, బిమ్ స్టెక్ ప్రాంతంలో తన నాయకత్వ స్థానాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది.

## 'ప్రజాస్వామ్య స్ఫూర్తిని నిలబెట్టిన
# మిమ్మల్ని చూసి గర్వపడుతున్నా'

మొదటి పేజి తరువాయి



స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో కూటమి పార్టీలకు ఎలాంటి బలం లేకపోయినా.. చంద్రబాబు గారు అధికార అహంకారాన్ని చూపి, పోలీసు యంత్రాంగాన్ని దుర్వినియోగం చేసినా..కేసులు పెట్టినా, ఆస్తులు ధ్వంసం చేస్తామని, బంధువుల ఉద్యోగాలు తీసేస్తామని..జీవనోపాధి దెబ్బతీస్తామని భయపెట్టినా, ఎన్ని ప్రలోభాలు పెట్టినా వాటన్నింటినీ బేఖాతరు చేస్తూ మన పార్టీ ఎంపీటీసీలు, జడ్పీటీసీలు ధైర్యంగా నిలబడి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించుకున్నారు.

### స్థానిక సంస్థల ఉపఎన్నికలపై వైఎస్ జగన్ ట్వీట్

విలువలకు, విశ్వసనీయతకు పట్టం కడుతూ ప్రజాస్వామ్య స్ఫూర్తిని నిలబెట్టిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, నాయకులను చూసి గర్వపడుతున్నాను. క్లిష్ట సమయంలో వీరు చూపించిన ధైర్యం పార్టీకి మరింత ఉత్తేజాన్ని ఇచ్చింది. ఈ ఎన్నికలను సమన్వయ పరుస్తూ గెలుపునకు బాటలు వేసిన వివిధ నియోజకవర్గాల ఇన్‌ఛార్జిలు, జిల్లా అధ్యక్షులు, రీజినల్ కో-ఆర్డినేటర్లు మరియు పార్టీ కేంద్ర కార్యాలయ సిబ్బంది అందర్నీ అభినందిస్తున్నాను. పార్టీకి అప్పుడూ, ఇప్పుడూ, ఎల్లప్పుడూ వెన్నుముకలా నిలుస్తున్న కార్యకర్తలకు నా హ్యాట్సాఫ్' అని వైఎస్ జగన్ ట్వీట్ చేశారు.

## బ్రిటీష్ వాళ్లు ఒక్క ఇంగ్లీష్ ని మాత్రమే వదిలేసి... అంతా తీసుకుపోయారు



దేశ విద్యారంగంలో గొప్ప ముందడుగు అని చెప్పారు. 1991లో తీసుకొచ్చిన సంస్కరణలతో భారత్ అభివృద్ధి బాట పట్టిందని చంద్రబాబు అన్నారు. అదే సమయంలో చైనా ఆర్థిక సంస్కరణలు చేపట్టిందని... ఆ తర్వాత ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని చెప్పారు. బ్రిటీష్ వాళ్లు ఒక్క ఇంగ్లీష్ ను మాత్రమే మనకు వదిలేసి... మన దేశం నుంచి అంతా తీసుకుపోయారని అన్నారు. 1990లలో కమ్యూనికేషన్ రంగంలో బీఎస్ఎన్ఎల్, వీఎస్ఎన్ఎల్ మాత్రమే ఉండేవని... ఆర్థిక సంస్కరణల తర్వాత ప్రైవేట్ సంస్థల ఎంట్రీ ఇవ్వడం ఒక గేమ్ ఛేంజర్ అని చెప్పారు. మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ ను కలుస్తానని చెప్పినప్పుడు రాజకీయ నాయకులతో తనకు సంబంధం లేదని ఆయన చెప్పారని... ఆ తర్వాత ఆయనను ఒప్పించి అపాయింట్ మెంట్ తీసుకున్నానని, 45 నిమిషాలు మాట్లాడానని తెలిపారు. హైదరాబాద్ లో మైక్రోసాఫ్ట్ కంపెనీ పెట్టాలని కోరానని చెప్పారు. ఇప్పుడు అదే మైక్రోసాఫ్ట్ కు తెలుగు వ్యక్తి సత్య నాదెళ్ల సీఈవోగా ఉన్నారని కొనియాడారు. మన దేశానికి ఉన్న గొప్ప వరం జనాభా అని చంద్రబాబు చెప్పారు. చాలా దేశాలు జనాభా తగ్గుదల సమస్యను ఎదుర్కొంటున్నాయని... మన దేశానికి మరో 40 ఏళ్ల వరకు ఆ సమస్య లేదని అన్నారు. అందరం కలిసి కృషి చేస్తే త్వరలోనే భారత్ అగ్రస్థానానికి చేరుకుంటుందని చెప్పారు.

# హయత్ నగర్ కోర్టు బార్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్గా గోపీ-శంకర్



(నేటి శుభోదయ): హయత్ నగర్ కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికల్లో ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా గోపి శంకర్ ఘన విజయం సాధించారు. బారీ మెజారిటీతో గెలుపొందిన ఆయనకు న్యాయవాదులు, మద్దతుదారులు శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా గోపి శంకర్ మాట్లాడుతూ, తనను విశ్వసించి గెలిపించిన న్యాయవాదులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. న్యాయవాదుల హక్కులు, సంక్షేమాన్ని కాపాడేందుకు తాను ఎప్పుడూ ముందుండి పనిచేస్తానని అన్నారు. కోర్టు పరిసరాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, న్యాయవాదులకు అనుకూలమైన వాతావరణం కల్పించడం కోసం కృషి చేస్తానని చెప్పారు. న్యాయ సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు తన పూర్తి సహకారం అందిస్తానని, న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ వహిస్తానని గోపి శంకర్ తెలిపారు. ఈ విజయాన్ని తనపై న్యాయవాదులు ఉంచిన నమ్మకానికి ప్రతీకగా అభివర్ణిస్తూ, అందరి సహాయ సహకారాలతో తమ అసోసియేషన్‌ను మరింత అభివృద్ధి చేసేందుకు పాటుపడతానని పేర్కొన్నారు.

# కారంపూడి ఉపఎంపీపి ఎన్నిక వాయిదా

**మీడియాకు తెలిపిన ఎన్నికల అధికారి**

**పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం లోని కారం పూడి కేంద్రంలో**

**కారంపూడి ఉపఎంపీపి ఎన్నికల రెండవ రోజు కూడా వాయిదా పడింది.**

**ఉపఎంపీపి ఎన్నికకు సంబంధించి 14 మంది ఎంపీటీసీలకు గాను పేటసన్నేగండ్ల ఎంపీటీసీ గాడిపత్రి. రమాదేవి ఒక్కరే హాజరుకావడంతో కొరమ్ లేక ఎన్నికలు వాయిదా వేసినట్లు ఎన్నికల అధికారి లింగమూర్తి, ఎంపీడిఓ శ్రీనివాసరెడ్డి తెలిపారు.**



(నేటి శుభోదయ): 28 మార్చి పల్నాడు జిల్లా కారంపూడి : ప్రత్యేక సమావేశం 11 గంటలకు ప్రారంభం అవగా 12గంటల వరకు వేచి చుసినప్పటికి సభ్యులు హాజరుకాకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. దీనికి సంబంధించి నివేదికకు పల్నాడు జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు, రాష్ట్ర ఎన్నికల కమిషన్ కు నివేదిక సమర్పిస్తామని తదుపరి ఎన్నికల తేదీని ఎన్నికల కమిషన్ ప్రకటిస్తుందని ఎన్నికల అధికారి మీడియాకు తెలిపారు.

# అట్రాసిటీ కేసులో మాజీ మంత్రి విడదల రజిని



**బెయిల్ పిటిషన్ తిరస్కరించిన హైకోర్టు**

**అరెస్టుకు రంగం సిద్ధం**

(నేటి శుభోదయ): 28 మార్చి పలనాడు జిల్లా చిలకలూరిపేట : చిలకలూరిపేట ఐటీడీపి అధ్యక్షుడు పిల్లి కోటి ని ఐదు రోజులు లాకప్ లో పడేసి తీవ్రంగా కొట్టించిన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులో మాజీ మంత్రి విడదల రజిని ముందస్తు బెయిల్ పిటిషన్ ను తిరస్కరించిన గౌరవ హైకోర్టు... అరెస్ట్ కు రంగం సిద్ధం

# జమాత్-ఉల్-విదాతో రంజాన్ కు వీడ్కోలు





ఆమనగల్లు(నేటి శుభోదయ): పట్టణంలోని మసీదులో ముస్లిం మత పెద్దలు,ముస్లింలంతా కలిసి రంజాన్ చివరి శుక్రవారం కావటంతో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.రంజాన్ నెల చివరి శుక్రవారాన్ని అల్విదా జుమ్మా లేదా జమాత్-ఉల్-విదా అంటారు. ఈ రోజున ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేసి,రంజాన్ కు వీడ్కోలు పలుకుతారు.ఈ రోజున కృతజ్ఞత, ప్రతిబింబం, ఐక్యతను ప్రోత్సహిస్తారు.ఈ సందర్భంగా పవిత్ర రంజాన్ మాసం చివరి శుక్రవారాన్ని సూచిస్తుంది.ఈరోజున రంజాన్ దీవెనల కోసం అల్లాకు కృతజ్ఞతలు తెలిపి,క్షమాపణ కోరుతారు.ఈద్-ఉల్-ఫితర్ కు ముందు అత్యంత పవిత్రమైన రోజులలో ఒకటని భావిస్తారు.

# రాగి అంబలి కేంద్రం సందర్శన

## అంబలి కేంద్రాన్ని సందర్శించిన డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా,తాజా,మాజీ సర్పంచ్ లు




కడ్తాల్ (నేటి శుభోదయ): లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు వారి ఆధ్వర్యంలో కడ్తాల్ బస్టాండ్ ఆవరణలో పిడిజి కోఆర్డినేటర్ జి.చెన్న కిషన్ రెడ్డి పర్యవేక్షణ ఏర్పాటు చేసిన రాగి జావా అంబలి కేంద్రాన్ని శుక్రవారం డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తాతో కలిసి మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి, రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షుడు జోగు వీరయ్య,మాజీ సర్పంచ్ లు యాదయ్య,జంగయ్య, లోకేష్,హరిచంద్,తులసి రామ్ నాయక్,మాజీ ఉపసర్పంచ్ రామకృష్ణ,వినోద్ లతో సందర్శించారు. 150 రోజుల పాటు గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రాగి పిండిని అందజేయడం జరుగుతుందని తెలిపారు.అంబలి కేంద్రం ఏర్పాటు చేసి శుక్రవారంతో 50 రోజులు పూర్తవుతున్న సందర్భంగా బాటసారులకు రాగిజావ అంబలిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాటసారులు,ప్రయాణికులకు రాగిజావను పంపిణీ చేశారు.గుప్త మాట్లాడుతూ కడ్తాల్ లో ఏర్పాటు చేసే అంబలి కేంద్రానికి గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ తరపున 150 రోజులపాటు రాగులు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు.వేసవిలో ప్రయాణికుల, బాటసారుల సౌకర్యార్థం ఏర్పాటుచేసిన రాగి జావా కేంద్రం వారు చేస్తున్న సేవలకు నిదర్శనమని అన్నారు.అంబలి కేంద్రానికి సహకరిస్తున్న దాతలు అందరికీ ఆయన అభినందించారు.ప్రతీ రోజు 400 మందికి పైగా బాటసారులకు రాగి జావా అందించడం చాలా గొప్ప విషయమని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు సురేష్,అంజి, శ్రీకాంత్,రాజు,తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత ఆర్మీ రిక్రూట్మెంట్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

**2 నెలలపాటు అభ్యర్థులకు వసతితో పాటు ఉచిత శిక్షణ**

**అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.**

**( చేరాలరవీందర్, మంథని ఆర్ సీ)**



మంథని /రామగిరి, మార్చి - 28 ( నేటిశుభోదయ): ఆర్మీ రిక్రూట్మెంట్ టెస్టులో ఉత్తీర్ణత సాధించేందుకు గాను పెద్దపెల్లి జిల్లా అందిస్తున్న ఉచిత శిక్షణను అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ పెద్దపల్లి జిల్లా మంథని నియోజకవర్గం రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని రాణి రుద్రమదేవి స్టేడియంలో ఆర్మీ రిక్రూట్మెంట్ రాత పరీక్షకు ఆసక్తి గల అభ్యర్థులకు ఉచిత శిక్షణ అందించేందుకు చేపట్టిన అభ్యర్థుల ఎంపిక కార్యక్రమాన్ని పరిశీలించారు.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ...**

అగ్ని వీర్ ద్వారా ఇండియన్ ఆర్మీ లోకి రిక్రూట్మెంట్ కొరకై 2025- 26 సంవత్సరముకు సంబంధించిన నోటిఫికేషన్ విడుదలైన సందర్భంగా పెద్దపల్లి జిల్లాలో అర్హత, ఆసక్తి గల అభ్యర్థులకు రాత పరీక్ష,శరీర దారుఢ్యం కు సంబంధించిన శిక్షణను పూర్తి వసతితో అందించేందుకు నిర్ణయించామని తెలిపారు. జిల్లాలోని అన్ని గ్రామాల నుంచి ఆసక్తి గల 359 అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించామని , నేడు 240 మంది అభ్యర్థులు రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని రాణి రుద్రమదేవి స్టేడియం నకు చేరుకున్నారని, వీరికి రిటైర్డ్ ఆర్మీ జవాన్ల పర్యవేక్షణలో రన్నింగ్ ఇతర ఫిజికల్ , మెడికల్ టెస్ట్ లు నిర్వహించామని అన్నారు. టెస్ట్ లలో అర్హత సాధించిన అభ్యర్థులకు పూర్తి స్థాయిలో రెండు మాసాల పాటు వ్రాత పరీక్ష, శరీరం దారుఢ్యం సంబంధించిన శిక్షణను వసతి తో కూడా కలిపి ఎన్.టి.పి.సి సహకారంతో పూర్తి స్థాయిలో ఉచితంగా అందిస్తున్నారని, ఉచిత శిక్షణను అభ్యర్థులు పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, జిల్లా యువజన%డ% క్రీడా అధికారి సురేష్ ,రామగుండం ఏసిపి మడత రమేష్ , మిలిటరీ జవాన్ మహిపాల్ రెడ్డి , ఇతర సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.



# సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బోనకల్ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద నిరసన

**6 గ్యారంటీల విషయంలో ప్రజలను మోసం చేసిన రేవంత్ సర్కార్**

**రుణమాఫీ కొద్ది మందికి మాఫీ చేసి మమ అనిపించిన తెలంగాణ ప్రభుత్వం**

**ప్రభుత్వం ఏర్పడి రెండవ సంవత్సరం గడుస్తున్న ఇంతవరకు కాలనీ ఇల్లు, రేషన్ కార్డులు ఇవ్వకపోవడం విడ్డూరం**

**చింతలచెరువు కోటేశ్వరరావు**

**సిపిఎం పార్టీ నాయకులు**



రాథోడ్ (నేటి శుభోదయ)బోనకల్, మార్చి 28 :- రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల ముందు ఎన్నికల మేనిఫెస్టోలో



పొందుపరిచిన ఆరు గ్యారెంటీలను అమలు చేయనందుకు సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శుక్రవారం బోనకల్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఆఫీస్ ముందు రెండు గంటల పాటు నిరసన తెలియజేశారు. ఈ నిరసన దీక్ష కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం ఖమ్మం జిల్లా మాజీ కార్యదర్శి వర్గ సభ్యులు చింతలచెరువు కోటేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాగానే100 రోజులలో ప్రజలకు హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని చెప్పి ఇప్పటికి 15 నెలలు అవుతున్న ఇంతవరకు పూర్తిస్థాయిలో అమలు చేయలేదని, కొన్ని పథకాలు రైతు రుణమాఫీ, రైతు భరోసా కొద్దిమంది రైతులకే ఇచ్చారని ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డ్స్ ఇంతవరకు ఎవరికీ ఇవ్వలేదని ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. మండల కార్యదర్శి కిలారు సురేష్ మాట్లాడుతూ ఎన్నికల ముందు సాధ్యం కానీ వాగ్దానాలను చేసి అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయాలంటే మా వద్ద డబ్బులు లేవని ప్రభుత్వం మొసలి కన్నీరు కారుస్తుందని ఇది రాష్ట్ర ప్రభుత్వం సరైన విధానం కాదని ఆరుగారంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. దీక్ష అనంతరం ఆరు గ్యారెంటీల సంబంధించిన వినతి పత్రాన్ని బోనకల్ గ్రామపంచాయతీ కార్యదర్శి కోలా రాజేశ్వర్ కి లబ్ధిదారులతో కలిసి అందజేశారు. ఈ నిరసన దీక్షలో పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు బంధం శ్రీనివాస్, తెల్లాకుల శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు గుగులోతు నరేష్, బోనకల్ మండల మహిళా సంఘం సభ్యురాలు తెల్లాకుల రజిని, సిఐటియు మండల కన్వీనర్ బోయినపల్లి వీరబాబు, బోనకల్ పార్టీ శాఖ కార్యదర్శి ఉప్పర శ్రీను, శాఖ సభ్యులు బిల్లా విశ్వనాథం, గద్దె రామారావు, చెన్నా లక్ష్మాద్రి, ఎస్కే సిలార్, రావినూతల శాఖ సభ్యులు జోనే బోయిన గురవయ్య, రామాపురం సీనియర్ నాయకులు కొండ నాగేశ్వరరావు, రాయన్నపేట నాయకులు వీరంకి ధనమూర్తి, ముష్టికుంట శాఖా సభ్యులు కొమ్మినేని పురుషోత్తం, ఏసుపోగు బాబు, బంక శ్రీను, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# గోరు బోలి (లంబాడా) భాషకు గౌరవం

**తెలంగాణ అసెంబ్లీ చరిత్రాత్మక నిర్ణయం**



ఆమనగల్లు(నేటి శుభోదయ): తెలంగాణ ప్రభుత్వం గోరు బోలి (లంబాడా) భాషను భారత రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో చేర్చేందుకు ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్రానికి పంపిన సందర్భంగా,ఆదివాసీ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కృష్ణ నాయక్ ఆధ్వర్యంలో ఆమనగల్ పట్టణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఇది లంబాడా భాషాభిమానులకు గొప్ప గర్వకారణం.ఈ చారిత్రక నిర్ణయాన్ని స్వాగతిస్తూ,భాషా హక్కుల సాధన కోసం తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ముందడుగు ప్రశంసనీయం.లంబాడీల భాష సంస్కృతి సాంప్రదాయాలను కాపాడాలని లంబాడి హక్కుల పోరాట సమితి జాతీయ కమిటీ మరియు రాష్ట్ర కమిటీ ఎన్నో రోజులుగా పోరాటం చేస్తూనే ఉన్నది. లంబాడీల భాష గోర్ బోలిని భారత రాజ్యాంగంలోని 8 వ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేస్తూ ఈ ఉద్యమాన్ని నడిపిస్తూ ఉన్నది గోర్ బోలి భాషను 8వ షెడ్యూల్ చేర్చడం వల్ల బంజారా భాష గోర్ బోలి, వారి పండుగలు,సంస్కృతి,ఆటలు పాటలు,తీజ్ లాంటి వేడుకలు లంబాడీల చరిత్రలు లిఖించబడుతాయి.వీడియో రూపంలో,ఆడియో రూపంలో వారి చరిత్రను సంస్కృతిని రక్షించుకోవడంతోపాటు కనుమరుగు కాకుండా కాపాడే అవసరం ఉంటుంది.కావున భారత రాజ్యాంగంలో 8వ షెడ్యూల్లో లంబాడీ భాషా చేర్చాలంటే 15 రాష్ట్రాలు అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేస్తే కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో వన్ బై థర్డ్ మెజార్టీతో పార్లమెంట్లో అమోదం చేస్తే రాబోయే రోజుల్లో లంబాడీల చరిత్ర పాఠ్యపుస్తకాలు, వెలువడుతాయి. లంబాడీల తాండలలో ప్రత్యేకంగా బంజారా భాష పాఠశాలను బోధిస్తారు.యూనివర్సిటీలలో ఒక డిపార్ట్మెంట్ ఏర్పాటు చేసి ఈ డిపార్ట్మెంట్లో పీహెచ్ డి చేసుకోవడానికి వీలుంటుంది.ప్రతీ కళాశాలలో సంస్కృతం ఒక సబ్జెక్టు ఉన్నట్టుగా బంజారా భాష కూడా ఒక సబ్జెక్టుగా ఏర్పాటు అవుతుంది.భారతదేశంలోనే హిందీ తర్వాత అంత పెద్ద ఎత్తున మాట్లాడే బంజారా భాష గోర్ బోలి భాష ఉంది.రాష్ట్ర ప్రభుత్వం భారత రాజ్యాంగంలో 8వ షెడ్యూల్లో బంజారా భాష గోర్ బోలిని చేర్చడం కోసం అసెంబ్లీలో తీర్మానం చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జగన్,పట్టణ అధ్యక్షుడు వస్పుల మానయ్య, ఆదివాసీ కాంగ్రెస్ జిల్లా నాయకులు రాగ్య నాయక్,శ్రీను నాయక్, అలీం,నాసర్,మహేశ్,మండల నాయకులు భాస్కర్ నాయక్,రాజేందర్ నాయక్,మల్లేష్ నాయక్,గోపాల్ నాయక్,సురేష్ నాయక్,ఎంగిలి ప్రసాద్,రవి నాయక్,హరియా నాయక్,శంకర్ నాయక్,బాల్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరు నుంచి తిరుపతికి గ్రీన్ ఛానల్ ద్వారా గుండె తరలింపు

**రమేష్ హాస్పటల్లో చికిత్స పొందుతూ బ్రెయిన్ డెడ్ అయిన చెరుకూరి సుష్మ**

**చెరుకూరి సుష్మ అవయవాలను దానం చేసేందుకు ముందుకు వచ్చిన కుటుంబ సభ్యులు**





(నేటి శుభోదయ): 28 మార్చి గుంటూరు జిల్లా: గుంటూరు నుంచి గుండెను తిరుపతి తరలించేందుకు మంత్రి నారా లోకేష్ కు విజ్ఞప్తి చేసిన రమేష్ హాస్పటల్ వెంటనే స్పందించి గుండెను తరలించేందుకు ప్రత్యేక విమానం ఏర్పాటు చేసిన నారా లోకేష్ గుంటూరు నుంచి గ్రీన్ ఛానల్ ద్వారా గన్నవరం విమానాశ్రయానికి గుండె తరలింపు గన్నవరం విమానాశ్రయం నుంచి రేణిగుంటకు, అక్కడ నుంచి



తిరుపతి హాస్పటల్ కు గ్రీన్ ఛానల్ ద్వారా గుండె తరలించేలా ఏర్పాట్లు గుంటూరు విజయవాడ మధ్య ఎలాంటి ఇబ్బంది లేకుండా గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేసిన పోలీసులు చెరుకూరి శ్రీనివాస్ కామెంట్స్ మా భార్య చెరుకూరి సుష్మ ఆకస్మాత్తుగా అనారోగ్యం బారిన పడ్డారు కళ్ళు తిరిగి పడిపోవడంతో ఒక కాలు, చెయ్యి పనిచేయకుండా పోయాయి వెంటనే రమేష్ హాస్పిటల్స్ కు తీసుకురావడంతో వైద్యులు చికిత్స అందించారు రమేష్ హాస్పటల్ వైద్యులు అత్యుత్తమ వైద్యం అందించినప్పటికీ మా భార్య కోమాలోకి వెళ్లారు బ్రెయిన్ డెడ్ అయినట్లు వైద్యులు కుటుంబ సభ్యులకు తెలిపారు



నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక



## జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపిన డాక్టర్ షేక్ గౌస్



నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) (కనిగిరి/ సి ఎస్ పురం)కనిగిరి నియోజకవర్గం సిఎస్ పురం మండలం డీజీ పేట గ్రామానికి చెందిన మానవ హక్కుల సంస్థ రాష్ట్ర అధ్యక్షులు, డాక్టర్ షేక్ గౌస్ బాషా జన్మదిన వేడుకలు తన స్వగ్రామం డీజీ పేటలో మిత్రులు, బంధువులు, అభిమానుల మధ్య ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గౌస్ భాషా మాట్లాడుతూ తన పుట్టినరోజు సందర్భంగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి సోషల్ మీడియా ద్వారా, పత్రికల ద్వారా, ఫోన్ ద్వారా తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు అన్నారు.

## సోమిరెడ్డి తో భూపాల్ రెడ్డి భేటీ



నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) (వరికుంటపాడు/ ఉదయగిరి): రాష్ట్ర మాజీ మంత్రి, టిడిపి సీనియర్ నాయకులు, సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని విజయవాడలో మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేసి ఘనంగా సన్మానించిన వరికుంటపాడు మండలం విరువూరు గ్రామపంచాయతీ తూర్పు పాలెం గ్రామం నకు చెందిన టిడిపి యువ నాయకులు భూపాల్ రెడ్డి. ఈ సందర్భంగా వారిరువురు కొంత సమయం రాజకీయాలపై చర్చించినట్లు సమాచారం

## చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం



కడ్తాల్(నేటి శుభోదయ): కడ్తాల్ పట్టణ కేంద్రంలో స్థానిక అంబేద్కర్ విగ్రహ ఆవరణలో బస్ స్టాప్ వద్ద బిఆర్ఎస్ యువ నాయకుడు కొప్పు కృష్ణ ఆధ్వర్యంలో కీర్తిశేషులు కొప్పు లక్ష్మమ్మ జ్ఞాపకార్థంగా చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం కొప్పు కృష్ణ తల్లిదండ్రులైన లింగయ్య- వసంత చేతుల మీదుగా చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా కొప్పు కృష్ణ మాట్లాడుతూ వేసవిలో ప్రజల,ప్రయాణికుల,దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని,ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.సమాజానికి ఏదో చేయాలనే సంకల్పంతో కీర్తిశేషులు కొప్పు లక్ష్మమ్మ జ్ఞాపకార్థంగా చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఎల్.హెచ్.పి.ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్ నాయక్,పిఎసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా,మాజీ సర్పంచ్ ఎల్.ఎన్ రెడ్డి,మాజీ ఎంపిటిసి గూడూరు శ్రీనివాస్ రెడ్డి,మండల అధ్యక్షుడుకంబాల పరమేష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ, జోగు వీరయ్య,ఎర్రోళ్ల రాఘవేందర్,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బిచ్యా నాయక్,గ్రామ అధ్యక్షులు రామకృష్ణ,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడుపోతుగంటి అశోక్,మాజీ ఎంపిటిసిలు, సర్పంచులు, నాయకులు కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## బద్దెల మాలకొండారెడ్డి దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొన్న ఇంచార్జి దద్దాల



నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) ( పామూరు/ పీసీపల్లి): లక్ష్మక్కపల్లి పంచాయతీ (మాజీ రేషన్ షాప్ డీలర్ ) వైసీపీ సీనియర్ నాయకుడు బద్దెల మాలకొండారెడ్డి దశ దిన కర్మకు కనిగిరి వైసీపీ పార్టీ ఇంచార్జ్ దద్దాల నారాయణ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా బద్దెల మాలకొండా రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ మాలకొండా రెడ్డి మరణం వైకాపా పార్టీకి తీరనిలోటని అన్నారు. సీనియర్ నాయకులు మంచితనానికి మారుపేరు మాలకొండా రెడ్డి అన్నారు. ఇప్పటికే పలు దపాలు మాలకొండా రెడ్డి ని కలిశానని ఆయన చూపిన ప్రేమానురాగాలు, ఎన్నికల సమయంలో ఇచ్చిన సలహాలు సూచనలు ఎప్పటికీ మర్చిపోలేనివన్నారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పామూరు మండల పార్టీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి, సీనియర్ నాయకులు కల్లూరి రామిరెడ్డి, గట్లా విజయభాస్కర్ రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి, సర్పంచ్ సైకం స్వర్ణ ఏడుకొండలు రెడ్డి,బద్దెల రత్నారెడ్డి, బద్దెల లక్ష్మీరెడ్డి ,నరసింహం,బద్దెల గోపాల్ రెడ్డి,మల్లికార్జున,మచ్చా మాధవ,సర్పంచ్ చింతగుంపల్లి సర్పంచ్ బాలిరెడ్డి,ఈర్ల శ్రీను తదితరులు పాల్గొని నివాళులర్పించారు..

## ఈద్గా లో పరిశుభ్రత పనులను పర్యవేక్షించిన టిడిపి ముస్లిం శ్రేణులు



నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి/పామూరు): కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని ఈద్గాలో శుక్రవారం పరిశుభ్రత పనులను పామూరు టిడిపి ముస్లిం నాయకులు పర్యవేక్షించారు. పవిత్రమైన రంజాన్ నవాజ్ ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో, నిష్టతో జరుపుకునేందుకు ఈద్గా ను పరిశుభ్రం చేసి, నమాజ్ కు విచ్చేసే ముస్లిం సోదరుల సౌకర్యార్థం శుభ్రత తో కూడిన మ్యాట్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని షేక్ గౌస్ బాషా, సింగనపల్లి హాజీ మస్తాన్, షేక్ ఖాజా రహమతుల్లా, మొబీనా మౌలాలి, అష్రఫ్ చిన హాజీ మలన్, ఫత్తు మస్తాన్, హాజీ గౌస్, జిలాని భాష, ఆర్ ఆర్ రఫీ, రహిమాన్, సుబహాని, అస్లీమ్ తదితర టిడిపి ముస్లిం శ్రేణులు పేర్కొన్నారు.

## వెంకట నరసయ్య అకాల మరణం పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన్న జనసేన సమన్వయకర్త కొంజేటి నాగ శ్రీను రాయల్



(నేటి శుభోదయ): 28 మార్చి వినుకొండ: నియోజకవర్గం ఏనుగుపాలెం గ్రామానికి చెందిన గంగాదేవి వెంకట నరసయ్య అకాల మరణం చెందారు వారి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన వినుకొండ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త కొంజేటి నాగ శ్రీను రాయల్ మరియు తెలుగుదేశం పార్టీ వినుకొండ మండల అధ్యక్షులు మాదినేనీ ఆంజనేయులు మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# సర్పంచుల పోస్టు కార్డు ఉద్యమం

### పెండిగు బిల్లులు చెల్లించాలని ముఖ్యమంత్రికి మాజీ సర్పంచులు పోస్టు కార్డు ద్వారా వినతి రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు గూడూరు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి

కడ్తాల్(నేటిశుభోదయ):తెలంగాణవ్యాప్తంగా గ్రామపంచాయతీల లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి, దేశంలోనే తెలంగాణ పల్లెలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దితే ప్రభుత్వం సర్పంచుల పెండింగ్ బిల్లులు విడుదల చేయకుండా 16 నెలలుగా సర్పంచులను తీవ్ర మనోవేదనకు గురిచేస్తోందని సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు





గూడూరు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి అన్నారు.శుక్రవారం రాష్ట్ర స్థాయి పోస్టు కార్డు ఉద్యమాన్ని రంగారెడ్డి జిల్లా,కడ్తాల్ మండల కేంద్రంలో పోస్టాఫీసు దగ్గర సర్పంచులతో కలిసి ముఖ్యమంత్రికి పెండిగు బిల్లులు చెల్లించాలని పోస్టు కార్డులు పంపారు.అనేక నిరసనలు, ఉద్యమాలు చేసినా ప్రస్తుత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించి, సర్పంచులను పట్టించుకోక ఆర్థికంగా కుదేలు చేసిందని ద్వజమెత్తారు.ఈ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ సర్పంచుల పెండింగు బిల్లులు చెల్లించాలని సర్పంచుల పోస్టుకార్డు ఉద్యమంనకు రాష్ట్ర కార్యవర్గం శ్రీకారం చుట్టిందని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నట్లు పేర్కొన్నారు.శాంతి యుతంగా చేస్తున్న నిరసన కార్యక్రమాలను పోలీసుల వారిచే అణిచివేయడం తగదని అన్నారు.అక్రమ అరెస్టులకు నిరసనగా పోస్టు కార్డు ద్వారా సర్పంచుల యొక్క గోస ముఖ్యమంత్రికి తెలియజేయడమే లక్ష్యంగా సర్పంచులందరూ పాల్గొన్నట్లు తెలిపారు.అందాల పోటీల కోసం వందల కోట్లు ఖర్చు చేస్తున్న ఈ ప్రభుత్వం సర్పంచుల పెండింగు బిల్లులు ఎందుకు విడుదల చేయడం లేదనిఅడిగారు.హంగులు,ఆర్భాటాలకు,ప్రకటనలద్వారా ప్రజాధనాన్ని వృధా చేస్తున్నారని,ఆదర్శవంతంగా గ్రామాలను తీర్చిదిద్దిన సర్పంచులనుఅరెస్టు చేస్తున్నారని ప్రభుత్వంపై ధ్వజమెత్తారు.ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి వీడి తెలంగాణ సర్పంచుల పెండింగు బిల్లులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో ఉద్యమాన్ని ఉదృతం చేసి రాష్ట్ర వ్యాప్త ఆందోళనకు పిలుపునిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ వెంకటేష్ గుప్తా,మాజీ సర్పంచులు తులసిరామ్ నాయక్,నక్కపోతు యాదయ్య, భాగ్యమ్మ జంగయ్య,లోక్యా నాయక్,సులోచనా సాయిలు,హరిచంద్ నాయక్ మాజీ ఎంపీటీసీలు మంజులా చంద్రమౌళి,రైతు కోఆర్డినేటర్ జోగు వీరయ్య,మంగలపల్లి నర్సింహ్మా,ఉపసర్పంచులు రామకృష్ణ, వినోద్,మార్కెట్ డైరెక్టర్ లాయక్ అలీ,గోపాల్ గౌడ్,గురిగళ్ల రామచంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ తోఫా అందించిన శ్రీసిద్ధార్థ పాఠశాల యాజమాన్యం

### చైర్ పర్సన్ మేడా మోహనరావు, డైరెక్టర్స్ హర్షా దీప్తి దంపతులు

విస్సన్నపేట :నేటిశుభోదయ(ప్రతినిధి కమలాకర్): విస్సన్నపేట మండలంలోని శ్రీ సిద్ధార్థ పాఠశాలను స్థాపించి అంచలంచలుగా అభివృద్ధి చేసి చుట్టుప్రక్కల గ్రామాల విద్యార్థిని విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు ఉత్తమ విద్యను అందిస్తూ బడుగు బలహీన వర్గాల విద్యార్థినీ విద్యార్థులకు నామమాత్రపు ఫీజులతో చదువులకు నిలయంగా విరాజిల్లుతున్న ఏకైక విద్యా సంస్థ అయిన శ్రీ సిద్దార్థ విద్యా సంస్థ ఇక్కడ చదువుకొన్న విద్యార్థులు మంచి భవిష్యత్తును సంపాదించుకొని ఉన్నత చదువులు చదివి కండాంతరాలో ఉద్యోగాలు చేస్తూ తల్లి దండ్రులకు మంచి విద్యను అందించిన పాఠశాల యజమానికి అలాగే గ్రామాలకు మండలాలకు కీర్తిని తెచ్చిపెట్టారు అనటంలో ఏమాత్రం సందేహం లేదనే చెప్పాలి,పాఠశాల స్థాపించే సమయంలో ప్రైవేటు విద్యా అనేది అందని ద్రాక్ష అని భావించే సమయంలో అది నిజం కాదు అని కొన్ని వేల మంది విద్యార్థులకు అతి తక్కువ ఫీజులతో విద్యను అందించిన మహాను బావుడు ఉన్నాడు అంటే అది ఒక్క మేడా మోహనరావు కే దక్కుతుందని ఇక్కడ చదివించిన విద్యార్థుల తల్లి దండ్రులు చెప్పుకోవటం పరిపాటే ప్రతి ఒక్కరికి చదువు అందాలి చదువుకోవటం ఏ ఒక్కరి భారం కాకూడదు



అనే ఆశయంతో ఫిజీ కట్టలేని విద్యార్థులకు ఎసులుబాటు కలిగిస్తూ ఎంత కష్టమైన ఇష్టంగా చదువులు అందిస్తున్న యాజమాన్యం వ్యవస్థాపకులు మేడామోహనరావు కి ప్రతి ఒక్క తల్లి దండ్రులు రుణపడి ఉన్నాము అని చెబుతుంటారు అదే కోవలో వారి తనయులు హర్ష మేడా కూడా తండ్రి అడుగుజాడలలో మృదువుగా విద్యార్థులపట్ల కలసి మెలసి ఉండటంతో పాటు వారి సతీమణి అయిన శ్రీమతి దీప్తి కూడా సహకరిస్తూ ఉత్తమ ఆశయాలతో విద్యా సంస్థ నడిపిస్తూ ఈ రోజు రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం విద్యార్థిని విద్యార్థులకు రంజాన్ తోఫా ను అందించిన శ్రీ సిద్ధార్థ విద్యా సంస్థల యాజమాన్యం చైర్ పర్సన్ మేడా మోహనరావు,మరియు డైరెక్టర్స్ మేడా హర్ష,దీప్తి దంపతులు ఈ రోజు పాఠశాలలో ముస్లిం సాంప్రదాయ దుస్తులలో ఉన్న చిన్నారులకు మిఠాయిలు పంచి అన్ని మతాల సారాంశం ఒక్కటే మంచిని కాంక్షిస్తూ మతాలను గౌరవించటం ఒక చక్కని పరిణామం అని మానవ సేవే మాధవ సేవ అంటూ విద్యార్థి దశలో చక్కని ఆలోచనలు కలిగి సాంప్రదాయాలకు,సంస్కృతులకు అద్దం పట్టే రీతిలో ముస్లిం వస్త్రాదారణలో టోపీ ధరించి సర్వమతాల సారాంశం ఒక్కటే అని నిరూపించారు,విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ జీవన ప్రమాణాలను మెరుగు పరుచుకుంటూ ఉన్నత స్థాయికి చేరుకోవటాని విజ్ఞానం ఒకటే మార్గం అని ఆ మార్గాన్ని సాధించాలి అంటే చదువు ఒక్కటే మార్గం అని,ఉన్నత ఆశయాలతో మంచి ప్రణాళికలు వేసుకొని మంచి భవిష్యత్తుకు ఉత్తమ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ ఆశీర్వదించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణ కుమార్,పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి వారు ఉచిత వైద్య శిబిరం

### సేవ చేయాలనే ఆలోచన చాలా గొప్పది... వైద్యసాయం అందించడం అభినందనీయం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ( చేరాలరవీందర్, మంథని ఆర్ సీ):

మంథని/ రామగుండం,మార్చి 28 ( నేటిశుభోదయ ) : పేద బడుగు బలహీనవర్గాల ప్రజలకు సేవ చేయాలనే ఆలోచన రావడం చాలా గొప్ప విషయమని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. పెద్దపల్లి జిల్లా రామగుండం మున్సిపల్ 8 వ కాలనీ హనుమాన్ నగర్ లోని జనతా గ్యారేజీ కార్యాలయంలో 40వ డివిజన్ మాజీ కార్పోరేటర్ కొంద్ర మాధవి స్టాలిన్ గౌడ్ ఆధ్వర్యంలో కరీంనగర్ మెడికవర్ ఆస్పత్రి వైద్యబృందంచే గుండెపోటుకు సంబంధించిన వ్యాధులపై ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిభిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో గుండె పోటు అనే వ్యాధి సర్వ సాధారణమైందని, ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. అయితే గుండెపోటుపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని, ఈ క్రమంలో వైద్యసాయం అందించేలా ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. పేద ప్రజలకు గుండెపోటుపై అవగాహన కల్పించడంతోపాటు వారికి ఉచిత పరీక్షలు చేయించాలనే ఆలోచన గొప్పదన్నారు. గుండెపోటుకు సంబంధించిన వ్యాధులపై ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని, ఉచిత వైద్య శిభిరంలో వైద్య పరీక్షలు నిర్వహించుకుని ఆరోగ్యవంతమైన జీవతం గడుపాలని ఆయన ఆకాంక్షించారు. వైద్య శిభిరంలో పాల్గొని పేదలకు వైద్య సేవలు





అందిస్తున్న వైద్య బృందానికి ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఉచిత వైద్య శిభిరంలో వైద్య పరీక్షలు చేయించుకున్నారు.



### మార్కెట్ యార్డ్ చైర్మన్ గా జవ్వాది...

అమరావతి ప్రతినిధి (నేటి శు భోదయ): మంగళగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ గా పెదవడ్లపూడికి చెందిన జవ్వాది కిరణ్ చంద్ నియమితులయ్యారు. ప్రభుత్వం శు క్రవారం రాష్ట్రంలో 47 మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవులను భర్తీ చేస్తూ అభ్యర్థులను ప్రకటించింది. మంగళగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవిని పెదవడ్లపూడికి చెందిన కిరణ్ చంద్ స్థానిక మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవిని దక్కించుకున్నారు. కిరణ్ చంద్ గతంలో రూరల్ తెలుగు యువత కార్యదర్శిగా, రెండుసార్లు రూరల్ యువత అధ్యక్షులుగా పనిచేశారు. ప్రస్తుతం రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహన కార్యదర్శిగా, టీడీపీ శాశ్వత సభ్యులుగా కొనసాగుతున్నారు. కిరణ్ చంద్ విద్యార్థి దశ నుంచే తెలుగుదేశం పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేవారు. గత ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికలలో మంత్రివర్యులు నారా లోకేష్, కేంద్ర మంత్రివర్యులు పెమ్మసాని చంద్రశేఖర్ ల విజయానికి తనదైన శైలిలో కృషి చేశారు. నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికి, యువతను చైతన్యం చేస్తూ, నియోజకవర్గంలో నారా లోకేష్ యువగళం పాదయాత్ర విజయవంతం కావడానికి కూడా ఎంతో కృషి చేశారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి, పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ పలువురు నాయకుల ప్రశంసలు పొందుతున్నారు. జవ్వాది చైర్మన్ గా నియమితులవ్వడం పట్ల టీడీపీ శాశ్వత సభ్యులు అన్నే చంద్రశేఖర్, డాక్టర్ తాడిబొయిన మహేష్ యాదవ్, దేశం నాయకులు కొత్తపల్లి శ్రీనివాసరావు, మాదల రమేష్, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## సిమెంట్ ఫ్యాక్టరీల ప్రభావితం గ్రామాల్లో అధికార బృందం పర్యటన



(నేటి శుభోదయ): 28 మార్చి పలనాడు జిల్లా దాచేపల్లి : దాచేపల్లి మండలంలోని సిమెంట్ ఫ్యాక్టరీల ప్రభావితం గ్రామాలైన పెదగార్లపాడు తక్కెళ్ళపాడు గ్రామాల్లో అధికారుల బృందం పర్యటించి ప్రజల సమస్యలను అడుగుతున్న ఈ సందర్భంగా గురజాల ఆర్డీవో మురళి మాట్లాడుతూ ఈ సిమెంట్ ఫ్యాక్టరీల వల్ల పంట నష్టం త్రాగునీటి కలుషితం బ్లాస్టింగ్ వల్ల ఇల్లు గృహాలు నెరెలిచ్చడం మనో విషయాలపై ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు పరిశీలిస్తున్నామని ఆయన అన్నారు

## విస్సన్నపేట మండల ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ



విస్సన్నపేట : నేటిశుభోదయ(ప్రతినిధి కమలాకర్): విస్సన్నపేట మండల ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక చేసి ప్రమాణస్వీకారం చేయటం జరిగింది మండల అధ్యక్షుడిగా కంభంపాటి బద్రీనాథ్,ఉపాధ్యక్షుడిగా సంతూర్ బాలు కార్యదర్శి గా కుక్కడపు రాము, ట్రెజరర్ గా నాగుబండి సత్యనారాయణ ను, పిఆర్ఓ గా అత్తులూరి సురేష్ లచే ప్రమాణ స్వీకారం చేయించిన ఎన్టీఆర్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బొగ్గవరపు రాజారావు ఈ కార్యక్రమంలో కుక్కడపునాగేశ్వరరావు(వైభవ్),గోళ్ళ గురునాధరావు,గంధం శైలజ,కుక్కడపు సతీష్ కుమార్ తదితర ఆర్య వైశ్య ప్రముఖులు పాల్గొన్నారు

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక
హైదరాబాద్
శనివారం - 29 - మార్చి - 2025

## టిడిపి ఆవిర్భావ దినోత్సవం ను వేడుకలా నిర్వహించాలి

### చంద్ర మధుసూదన్ రావు (టిడిపి కన్వీనర్ వరికుంటపాడు)



నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) ( వరికుంటపాడు/ ఉదయగిరి) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్ర తిరగరాసి సంక్షేమాన్ని అభివృద్ధిని సమపాళ్లలో రాష్ట్ర ప్రజలకు అందించిన నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ 1982 మార్చి 29న ప్రారంభించాడు. పార్టీ స్థాపించి నేటికి 43 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా పండుగలను తలపించేలా నిర్వహించాలని టిడిపి శ్రేణులు ఏర్పాట్లు చేస్తున్నవి. ఆ క్రమంలో వరికుంటపాడు మండల టిడిపి కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు మండల టిడిపి శ్రేణులను సమాయత్తం చేస్తూ నేడు జరిగే పార్టీ ఆవిర్భావ దినోత్సవాలను పండుగలను తలపించే విధంగా చేయాలని సూచించారు. ముఖ్యంగా నేడు ఉదయం 11 గంటలకు ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ వరికుంటపాడు మండల టిడిపి కార్యాలయంలో జరుగు పార్టీ ఆవిర్భావ వేడుకల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి బిజెపి జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని చంద్ర కోరారు

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగుడాల యాదయ్య గార్లను మరియు జిల్లా అగ్ర నాయకత్వాన్ని అక్రమంగా అరెస్టు చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నాం...

### మృతి సంఘాల జిల్లా కన్వీనర్ గోరెంకల నర్సింహ్మా ...

ఇబ్రహీంపట్నం మార్చ్ 28 (నేటి శుభోదయ): రామోజీ ఫిల్మ్ సిటీ లో సిపిఎం నాయకత్వాన్ని అక్రమ అరెస్టులను ఖండిస్తూ చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ రంగారెడ్డి జిల్లా కన్వీనర్ గోరెంకల నర్సింహ్మా మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం పోల్కంపల్లి, నాయనంపల్లి, రాయపోలు, గ్రామాల పేదలకు 2007 సంవత్సరం నాటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి గారు వ్యాయంలో ఇళ్ల పట్టాలు ఇచ్చి అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తామని సర్టిఫికెట్లు కూడా ఇచ్చారు. అప్పటినుండి ఇప్పటివరకు 18 సంవత్సరాలు గడుస్తున్న నేటికీ ఆ పేదలకు ఇంటి స్థలం,రాలేదు ఇల్లు రాలేదు ఒక పక్కన తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత రామోజీ ఫిలిం సిటీ లో 1000 నాగాన్లతో దున్నుతానని గత ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ప్రగల్భాలు పలికారు 10 సంవత్సరాలు గడిచిన ఇప్పటికి దున్నడం పక్కకు పోయి పేదలకు ఇచ్చిన సర్టిఫికెట్లను కూడా పరిశీలించకుండా నిర్లక్ష్యం



చేశారు. కాంగ్రెస్ అయినా టిఆర్ఎస్ అయినా ఏ ప్రభుత్వం పేదలకు పట్టాలు ఇండ్లు ఇవ్వడం లేదని మనకిచ్చిన జాగల్ని మనమే వెళ్లి గుడిసెలు వేసుకుందామని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో 26వ తేదీన సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ గారు జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల యాదయ్య గారు జిల్లా నాయకత్వాన పేదలతో కలిసి రామోజీ ఫిలిం సిటీ వెళుతుండగా అక్రమంగా పెట్టినటువంటి గేట్లు పోలీసు బందోబస్తు అడ్డుకునే ప్రయత్నం చేశారు దీంతో పేద ప్రజలు మా భూముల్లోకి మేము వెళుతున్నాం జెండాలు పాతకుంటాం గుడిసెలు వేసుకుంటాం అని వారి భూముల్లోకి వారు వెళుతుంటే పేదలకు అండగా ఉండాల్సిన పోలీస్ వ్యవస్థ అక్రమంగా పేదల జాగల్ని ఆక్రమించిన రామోజీ రావు కుటుంబానికి అండగా ఉండడం సిగ్గుచేటైన విషయం అన్నారు.ఇవే కాకుండా ఇంకా 300 ఎకరాల భూమి పేదల దగ్గర అతి తక్కువ ధరకు లాక్కొని ప్రభుత్వ భూమిని ఆక్రమించారని విమర్శించారు. పేదల కోసం అనునిత్యం పనిచేస్తున్న సిపిఎం పార్టీ నాయకులను అరెస్టు చేయడం పోలీస్ స్టేషన్లో పెట్టడం హేయమైన చర్యగా భావిస్తున్నామని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఇట్లు గోరెంకల నర్సింహ్మా జిల్లా కన్వీనర్ చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ రంగారెడ్డి జిల్లా

## మార్కెట్ యార్డ్ చైర్మన్ గా జవ్వాది...



అమరావతి ప్రతినిధి **(నేటి శుభోదయ):** మంగళగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ గా పెదవడ్లపూడికి చెందిన జవ్వాది కిరణ్ చంద్ నియమితులయ్యారు. ప్రభుత్వం శుక్రవారం రాష్ట్రంలో 47 మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవులను భర్తీ చేస్తూ అభ్యర్థులను ప్రకటించింది. మంగళగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవిని పెదవడ్లపూడికి చెందిన కిరణ్ చంద్ స్థానిక మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవిని దక్కించుకున్నారు. కిరణ్ చంద్ గతంలో రూరల్ తెలుగు యువత కార్యదర్శిగా, రెండుసార్లు రూరల్ యువత అధ్యక్షులుగా పనిచేశారు. ప్రస్తుతం రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహన కార్యదర్శిగా, టీడీపీ శాశ్వత సభ్యులుగా కొనసాగుతున్నారు. కిరణ్ చంద్ విద్యార్థి దశ నుంచే తెలుగుదేశం పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేవారు. గత ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికలలో మంత్రివర్యులు నారా లోకేష్, కేంద్ర మంత్రివర్యులు పెమ్మసాని చంద్రశేఖర్ ల విజయానికి తనదైన శైలిలో కృషి చేశారు. నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికి, యువతను చైతన్యం చేస్తూ, నియోజకవర్గంలో నారా లోకేష్ యువగళం పాదయాత్ర విజయవంతం కావడానికి కూడా ఎంతో కృషి చేశారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి, పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ పలువురు నాయకుల ప్రశంసలు పొందుతున్నారు. జవ్వాది చైర్మన్ గా నియమితులవ్వడం పట్ల టీడీపీ శాశ్వత సభ్యులు అన్నే చంద్రశేఖర్, డాక్టర్ తాడిబొయిన మహేష్ యాదవ్, దేశం నాయకులు కొత్తపల్లి శ్రీనివాసరావు, మాదల రమేష్, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## భౌతిక రసాయన శాస్త్రం పరీక్షకు 99.9% మంది విద్యార్థులు హాజరు....

### జిల్లా విద్యాశాఖ అధికారి డి మాధవి



పెద్దపల్లి స్టాఫ్ రిపోర్టర్, మార్చి- 28 ( నేటిశు భోదయ తెలుగు దినపత్రిక): పెద్దపల్లి జిల్లాలో శు క్రవారం జరిగిన భౌతిక రసాయన శాస్త్రం పరీక్షకు 99.9% మంది విద్యార్థులు హాజరయ్యారని జిల్లా విద్యాశాఖ అధికారి డి మాధవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.భౌతిక రసాయన శాస్త్రం పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని, ఎక్కడ ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు బుక్ కాలేదని అన్నారు. 3 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 11 సెంటర్లను, జిల్లా లెవెల్ అబ్జర్వర్ 1 పరీక్ష కేంద్రాలు, అసిస్టెంట్ కమిషనర్ పరీక్షల విభాగం 1 సెంటర్లను, జిల్లా విద్యాశాఖ అధికారి 2 పరీక్షా కేంద్రాలను సందర్శించారని తెలిపారు. భౌతిక రసాయన శాస్త్రం పరీక్షకు 7393 మంది విద్యార్థులు హాజరు కావల్సి ఉండగా 7385 మంది విద్యార్థులు హాజరయ్యారని, మొత్తం 99.9% హాజరు శాతం ఉందని, పరీక్షలు సజావుగా జరిగాయని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని జిల్లా విద్యాశాఖ అధికారి ప్రకటనలో పేర్కొన్నారు.

## పీ.సీ.పియన్.డీ.టి అడ్వైజరి కమిటీ సమావేశం

### జిల్లా వైద్య అధికారిణి డాక్టర్ అన్నప్రసన్న కుమారి

### ( చేరాలరవీందర్, మంథని ఆర్ సీ)




మంథని/ పెద్దపల్లి, మార్చి -28 (నేటిశుభోదయ): పెద్దపల్లి జిల్లా వైద్య,ఆరోగ్య శాఖాధికారి కార్యాలయం లో పి.సి.పియన్.డి.టి. అడ్వైజరి కమిటి సమావేశంను డా. జి. అన్నా ప్రసన్న కుమారి, జిల్లా వైద్య,ఆరోగ్య శాఖాధికారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య అధికారిణి మాట్లాడుతూ... కమీషనర్, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని స్కానింగ్ కేంద్రాలను స్పెషల్ డ్రైవ్ టీమ్ సభ్యులు తనిఖీ నిర్వహించారు అని అన్నారు. జిల్లాలో (31) స్కానింగ్ కేంద్రాలకు గాను 30 స్కానింగ్ కేంద్రాలను తనిఖీ నిర్వహించారు. ఇందులో ఒక స్కాన్ సెంటరు సీజ్ చేయడం జరిగినది అని అన్నారు. 15 కేంద్రాలకు నోటీస్ లు జారీ చేశాము అని అన్నారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి మరియు టీమ్ సభ్యులు గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ వ్యతిరేక చట్టం ను పకడ్బందిగా అమలు చేయుచున్నందుకు అడ్వైజరి కమిటీ సభ్యులు అభినందించారు.సహకారాన్ని అందిస్తాము అని అన్నారు.ఈ సమావేశంలో డా.శ్రీధర్, డి.సి.హెచ్.ఎస్., డా. వి. వాణిశ్రీ, ప్రోగ్రామ్ ఆఫీసర్ (యం.హెచ్.ఎన్),డా. శ్రీదేవి,గైనకాలజిస్ట్, డా. రవీందర్ (పిడియాట్రిషియన్), శ్రీ కె. రాజగోపాల్, రెడ్ క్రాస్ సోసైటి, అద్యక్షులు, జిల్లా సమాఖ్య సభ్యులు సరస్వతి, తదితరులు పాల్గొన్నారు.

## కులమత లకు అతీతంగా జరుపుకునే గొప్ప పండుగ రంజాన్ మాసం

### ఇబ్రహీంపట్నం నియోజకవర్గం - కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాధగోని జంగయ్య గౌడ్



ఇబ్రహీంపట్నం మార్చ్ 28 ( నేటి శుభోదయ): మంచాల మండలం రంజాన్ మాసం సందర్భంగా భువనగిరి పార్లమెంట్ నియోజక వర్గంలోని మర్రి గూడ మండలం.ఖుదా బక్ష్ పల్లి గ్రామంలోని స్థానిక మాజిద్ రిపోర్టర్ మహమ్మద్ వహీద్ ఏర్పాటు చేసిన రంజాన్ మాసం ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథి గా పాల్గొన్న ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాధగోని జంగయ్యగౌడ్. ఈ సందర్భంగా మాట్లాడుతూ.ముస్లిం సోదరులు ఒక నెల రోజులు పవిత్రమైన మనస్సుతో రంజాన్ మాసంలో ఉప వాసం.ఉంటూ.కుల మతా లకు అతీతంగా హిందూ ముస్లిం బాయి బాయి అంటూ అందరి తో కలసి మెలసి ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేసుకునే గొప్ప పండుగ రంజాన్ అన్నారు అనంతరం ముస్లిం పెద్దలు మాధగోని జంగయ్య గౌడ్ ను. రిపోర్టర్ మహమ్మద్ వహీద్ ను శాలు వాతో.ఘనంగా.సన్మానించారు వెంటనే మహమ్మద్ వహీద్ ముస్లిం కుల పెద్దలను శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో మంచాల మండలం వైయస్అర్ యువసేన నాయకుడులొంగరి యాదగిరి ముస్లిం సోదరులకరీం.బషారత్. మహమ్మద్. జిలని.జాపర్.జావిద్.యూసుఫ్.నిరంజన్.మాజిద్.సాజిద్.మిద్దె.లింగం.మైలరప్పు. గిరి తదితరులు పాల్గొన్నారు

## తాగునీటి సమస్యను పరిష్కరించండి..

### బిజెపి మండల అధ్యక్షులు తాండ్ర రవీందర్..



ఇబ్రహీంపట్నం మార్చ్ 28 (నేటి శుభోదయ): యాచారం మండలంలో ఉన్న 24 గ్రామ పంచాయతిల లో వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని బోరు మోటార్లు బోరు బావులు బాగుచేయించి గ్రామాలలో సరఫరా అవుతున్న మిషన్ భగీరథ మంచి నీటిని అంతరాయం లేకుండా సరఫరా చేసే విదంగా పంచాయతీ కార్యదర్శులను, మిషన్ భగీరథ సిబ్బంది ని ఆదేశించాలని కోరుతూ యాచారం యాచారం మండలం బిజెపి అధ్యక్షులు తాండ్ర రవీందర్ ఆధ్వర్యంలో ఎంపిడీఓ యం నరేందర్ రెడ్డీ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఇట్టి కార్యక్రమం లోగోగికర్ రమేష్, గోరిగే బీరప్ప, నడుకుడి కృష్ణ,పల్లపు నరేష్, నారిమల్ల రమేష్, సాటు మల్లేష్, పత్తి రాజు, పెద్దులు, కొండాపురం నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## పెండింగ్ లో ఉన్న డిఏలు పిఆర్సి ని వెంటనే ప్రకటించాలి

### పి ఆర్ టి యు దమ్మపేట మండల శాఖ,



దమ్మపేట ప్రతి నిది **(నేటి శుభోదయ):** పి,ఆర్, టి,యు దమ్మపేట మండల శాఖ ఆధ్వర్యంలో దమ్మపేట మండలం శుక్రవారం రోజు ఉదయం 12 గంటలకు స్థానిక డిప్యూటీ తాసిల్దార్ వాణి కి, మెమోరాండం ఇవ్వటం జరిగింది ఈ సందర్భంగా పి ఆర్ టి యు సభ్యులు మాట్లాడుతూ దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న డి ఏలు పి. ఆర్ .సి .ని వెంటనే ప్రకటించాలని జిపిఎఫ్ పార్ట్ ఫైనల్ మరియు లోన్లు దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్నందున వెంటనే రిలీజ్ చేయాలని ఇటీవల పాల్వంచ ఉపాధ్యాయులు పోదిలీ సత్యనారాయణ శ్రీమతి అకాల మరణానికి కారణం సంవత్సరం క్రితం అప్లై చేసిన జిపిఎఫ్ లోను మరియు ఎస్ ఎల్ శాంక్షన్ కాక మెరుగైన వైద్యం కోసం డబ్బులు అందక ఆమె మరణించడం జరిగింది ఇలాంటి సంఘటనలు పునారవతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం దేనిని డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి ఎస్ ఎస్వీ ప్రసాద్, ఏ . వెంకటేశ్వరరావు , జిల్లా కార్యదర్శి బండి శ్రీనివాసరెడ్డి, పిడి శ్రీనివాసరెడ్డి, బజ్జూరివెంకటేశ్వరరావు, స్టేట్ అసోసియేట్ ప్రెసిడెంట్ బాబురావు, రమణ, రమణాచారి, కృష్ణ మోహన్ నాగా చారి, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు

## పామూరు మండలంలో ఉపాధి పనులు ప్రారంభించాలి

### జాలా అంజయ్య (వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు)




నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి/పామూరు) : ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సమావేశం పప్పు ఎంకోబరావు మీటింగ్ హాల్ నందు నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు జాల అంజయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి నిధులు కోత విధించి ఉపాధి పనులను ఎత్తి వేయాలని పారిశ్రామిక వేత్తల నుండి ఒత్తిడి వస్తుందని అందుకే దేశంలో జాబ్ కార్డులను ఆధార లింక్ తో తొలగించడం రైతుకు అనుసంధానం చేయడం నిధుల్లో కోత చట్టాన్ని హరించడం జరుగుతుందని పెండింగ్ వేతనాలు ఇవ్వాలని ఉపాధి కూలీలకు సంవత్సరానికి 200 రోజులు రోజు వేతనం 600 రూపాయలు ఇవ్వాలని బడ్జెట్లో రెండు లక్షల కోట్ల రూపాయలు కేటాయించాలని అవినీతిని అరికట్టాలని ఉపాధి హామీ కూలీలకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించి పది లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని పని ప్రదేశంలో మంచినీళ్లు ,టెంట్లు, మెడికల్ కిట్లు, పనిముట్లు అందుబాటులో ఉంచాలని మండలంలో ఉన్న అన్ని గ్రామాల ఉపాధి కూలీలకు పనులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి వైవి నారాయణ పి రామయ్య సిహెచ్ వెంకటేశ్వర్లు వై.జయ రావు ,కే మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు..

## విస్సన్నపేట మండల అధికారులకు ఘన సన్మానం



విస్సన్నపేట:నేటిశుభోదయ(ప్రతినిధి కమలాకర్): విస్సన్నపేట మండల అధికారులకు ఘన సన్మానం నిర్వహించిన వాసవి క్లబ్ సభ్యులు వాసవి వనిత క్లబ్ మరియు మండల మరియు పట్టణ ఆర్యవైశ్య సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉగాది సంబరాల్లో భాగంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి సిహెచ్ సి వైద్యురాలు పావని లక్ష్మి,అగ్రికల్చర్ ఆఫీసర్ జి రాజ్యలక్ష్మి లను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ రీజియన్ చైర్ పర్సన్ పల్లెపోతు చక్రవర్తి,గంధం శైలజ,కుక్కడపు వెంకట నాగేశ్వరరావు (వైభవ్),కుక్కడపు సతీష్ కుమార్ తదితర ఆర్య వైశ్య సంఘం ప్రముఖులు,తదితర సభ్యులు పాల్గొన్నారు.



## ఏప్రిల్ 7న జర్నలిస్టుల క్రికెట్ పోటీలు..

### క్రీడల ద్వారా జర్నలిస్టుల ఐకమత్యానికి ప్రోత్సాహం..

### క్రీడా స్ఫూర్తితో ఆడండి..

### రాజేంద్రనగర్ జర్నలిస్ట్ అసోసియేషన్ క్రికెట్ పోటీల లోగో ఆవిష్కరణ..

### క్రీడలతో స్నేహ సంబంధాలు పెంపొందుతాయి..

### ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్




రాజేంద్రనగర్,మార్చి 28 **(నేటి శుభోదయ):** విధి నిర్వహణలో ఎప్పుడూ బిజీగా ఉండే జర్నలిస్టులు సరదాగా ఆటగాళ్ల అవతారమెత్తాడం అభినందించదగ్గ విషయమని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు.శుక్రవారం రాజేంద్రనగర్ సర్కిల్ జర్నలిస్టు అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 7 న శివరాంపల్లిలోని విజయ ఆనంద్ క్రీడా మైదానంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలకు సంబంధించిన లోగోను ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ...సమాజ సేవలో నిరంతరం తీవ్ర ఒత్తిడికి లోనయ్యే జర్నలిస్టులు క్రీడా పోటీలు నిర్వహించుకోవడం అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.క్రీడలతో మానసిక ఉల్లాసంతోపాటు స్నేహ సంబంధాలు పెంపొందుతాయన్నారు.పని ఒత్తిడి నుంచి కాస్త ఉపశమనం పొందేందుకు క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు.జర్నలిస్టులు ప్రశాంతమైన వాతావరణంలో ఎలాంటి వివాదాలకు తావు లేకుండా పోటీల్లో పాల్గొనాలని సూచించారు. జర్నలిస్టులు సమాజానికి రెండు కళ్లులాంటివారన్నారు.వారు బాగుంటే సమాజం మరింతగా బాగుటుందని ఆయన ఆకాంక్షించారు.ప్రస్తుత పరిస్థితుల్లో వ్యాయామం లేక చాలామంది పనుల్లో బిజీ అవుతున్నారని, శారీరక శ్రమ కోసం తప్పనిసరిగా ఆటలు ఆడాలని చెప్పారు. జర్నలిస్టులకు ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు.నిత్యం జర్నలిస్టులు తమ ఉద్యోగ బాధ్యతల్లో నిమగ్నమై ఉన్న వారికి ఈ క్రీడా పోటీలు ఉత్సాహాన్ని,ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు. క్రికెట్ పోటీలు పూర్తి స్థాయిలో విజయవంతం కావాలని కోరారు.క్రికెట్ పోటీలో పాల్గొనే జర్నలిస్టులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ తరహా క్రికెట్ పోటీల వల్ల జర్నలిస్టులు అందరూ ఒకే వేదికపై కలుసుకోవడానికి అవకాశం కలుగుతుందని,ఐక్యతకు దోహదం చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో బచ్చు అంజయ్య గుప్తా,అప్పారెడ్డిగూడెం భీమయ్య, మేకల దామోదర్ రెడ్డి,ఎ.పి.చారి,బాలసుబ్రహ్మణ్యం,మెక్కొండ ప్రేమ్ రాజ్,వర్కాల చందు, బుడిగెళ్ల బాబురావు, కొరని మహేష్,శివ చరణ్ గౌడ్,గద్దె యాదగిరి,శ్రీకాంత్,అనిల్,సందీప్ కపూర్,ప్రశాంత్ రెడ్డి,పవన్ భారతి, గౌస్,గోంగూర శ్రీనివాస్,పెండెం రవీందర్,వినోద్,కోటసాయి,సాయి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.





## శిథిలావస్థలో ఉన్న అంగన్వాడి పాఠశాలకు మాజీ కౌన్సిలర్ బొడ్డు లావణ్య శ్రీనివాస్ రెడ్డి మరమ్మత్తులు

### మాజీ కౌన్సిలర్ కు కృతజ్ఞతలు తెలిపిన స్కూల్ సిబ్బంది, వార్డు ప్రజలు




శంకర్పల్లి: మార్చ్ 28: (నేటి శుభోదయ): శంకర్పల్లి మున్సిపల్ పరిధిలోని సింగాపూర్ వార్డులో గల అంగన్వాడి పాఠశాల శిథిలావస్థకు చేరింది. విషయం తెలుసుకున్న స్థానిక పదవ వార్డు మాజీ కౌన్సిలర్ బొడ్డు లావణ్య శ్రీనివాస్ రెడ్డి పాఠశాలకు సొంత నిధులు రూ. లక్షతో మరమ్మతులు చేపట్టారు. శుక్రవారం పాఠశాలను మాజీ కౌన్సిలర్ లావణ్య శ్రీనివాస్ రెడ్డి పున: ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ లావణ్య మాట్లాడుతూ వార్డులో ఏ సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని, సమస్యలన్నింటినీ పరిష్కరిస్తానని వార్డు ప్రజలకు హామీ ఇచ్చారు. పాఠశాల సిబ్బంది, వార్డు ప్రజలు మాజీ కౌన్సిలర్ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు బొడ్డు పాపిరెడ్డి, సిహెచ్ కృష్ణ, సిహెచ్ వెంకట్ రెడ్డి, చంగల్ రాజిరెడ్డి, ఆర్ శేఖర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, ఎం శంకరయ్య, పి సురేష్, శేరి గూడెం ప్రతాప్, రుద్రారం శ్రీధర్, పి సతీష్ యాదవ్, అంగన్వాడి టీచర్ రుకియా, స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



కేశంపేట(నేటి శుభోదయ): కేశంపేట మండలం కొండారెడ్డి పల్లి గ్రామానికి చెందిన ఉడిత్యాల లక్ష్మమ్మకు ఏర్పుల శంకరమ్మకు పోలేపోగు అంజమ్మకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పల్లె ఆనంద్కుమార్,త్రిపిశెట్టిదర్శన్, వట్టెల లింగం ,మల్లేష్ గౌడ్ , కొల్లూరి శేఖర్, పాల్గొన్నారు

### కల్యాణ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు

# పంపిణీ చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

### నా ఆలోచన ఎల్లప్పుడూ నియోజకవర్గ అభివృద్ధిపైనే ఉంటుందని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



కేశంపేట(నేటి శుభోదయ): షాద్ నగర్ ఫరూఖ్ నగర్ ఎంపీడీఓ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి కల్యాణ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి గౌరవ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగాఎంపీడీఓ కార్యాలయంలో కేశంపెట్ తో సహా 5 మండలకు సంబంధించిన 218 మంది కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు 2కోట్ల 18 లక్షల5288 రూపాయల చెక్కులను ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 65 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 24 లక్షల 5 వేలరూపాయల చెక్కులను మొత్తం 2 కోట్ల 42లక్షల 30,288 రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో కేశంపేట మండల మాజీ జడ్పీటీసీ శ్రీమతి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు

# సీఎం సహాయ నిధి.. పేదలకు పెన్నిధి



**(నేటి శుభోదయ):** 28 మార్చి పల్నాడు జిల్లా వెల్దుర్తి : సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిదని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మ రెడ్డి అన్నారు. వెల్దుర్తి ఎమ్మెల్యే కార్యాలయం లో నియోజకవర్గ పరిధిలోని సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు గురువారం ఎమ్మెల్యే చెక్కులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో కారంపూడి పట్టణానికి చెందిన బిక్కం మంగమ్మ కు 30000వేలు రూపాయలు చెక్కు ను అందజేశారు. ఈ కార్యక్రమంలో కటికలు బాలకృష్ణ , తండా మస్తాన్ జానీ, ఎస్పిఆర్ కృష్ణ,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు

### రాజీవ్ యువ వికాసం పథకం సద్వినియోగ పరచుకోండి..

### ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఉపేందర్ రావు.




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మార్చ్ 28, (నేటి శుభోదయ): జిల్లా షెడ్యూల్డు కులముల సేవా సహకార అభివృద్ధి సంఘం లిమిటెడ్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని షెడ్యూల్డు కులాలకు చెందిన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు తద్వారా ఆర్థిక పురోగతి పెంపొందిచాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన రాజీవ్ యువ వికాసం పథకం ప్రకటించింది.వయస్సు 21-55 సం,,లు కల అభ్యర్థులు ఉపాధి హామీ పథకాలకు 21-60 సం,,లు కల అభ్యర్థులు భూసంబంధ, ఉద్యానవన, వ్యవసాయ పరికరాల పథకాలకు దరఖాస్తు చేసుకొనగలరు. అభ్యర్థి సంవత్సర ఆదాయం ( గ్రామీణ ప్రాంతాల వారికి రూ. 1,50,000/- లు పట్టణ/ మున్సిపాలిటీ (ప్రాంతాల వారికి రూ.2,00,000/- లు మించి ఉండరాదు. మీ-సేవ నుండి పొందిన కులం ఒక సంవత్సరం లోపు ఆదాయ ధృవపత్రం, ఆధార్ కార్డ్ ఫుడ్ సెక్యూరిటీ కార్డ్ కలిగిన దారిద్ర రేఖకు దిగువన కల అభ్యర్థులు దరఖాస్తు చేసుకొనగలరు. కావున అర్హత ఆసక్తి కల అభ్యర్థులు టీజీవో బి ఎం ఎస్ ఆన్లైన్ పోర్టల్ https://tgobmms. cgg.gov.in ద్వారా దరఖాస్తు నమోదు చేసుకొని దరఖాస్తు ఫారమ్‌ను డౌన్‌లోడ్ చేసుకుని, హార్డ్ కాపీని అవసరమైన పత్రాలను జత పరిచి మండల ప్రజాపాలన సేవా కేంద్రం (గ్రామీణ ప్రాంతాలలో ఎంపీడీవో కార్యాలయం) లేదా మున్సిపల్ కమిషనర్ / జోనల్ కమిషనర్ కార్యాలయం (పట్టణ ప్రాంతాలు)లో సమర్పించాలి. ఈ నమోదు ప్రక్రియ ది.05 ఏప్రిల్ 2025 వరకు అందుబాటులో ఉంటుంది. మరిన్ని వివరాల కొరకు జిల్లాలోని ఎస్.సి కార్పోరేషన్ కార్యాలయం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, రూమ్ నం. ఎస్1, రెండవ అంతస్తు, సమీకృత జిల్లా ఆఫీసుల కార్యాలయము ఐ డి ఓ సి , నవభారత్, పాల్వంచ మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నందు ఇతర వివరములకు 9849905990 నందు సంప్రదించగలరని రాగి ఉపేందర్ రావు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్.సి. కార్పోరేషన్ భద్రాద్రి కొత్తగూడెం వారు ఒక ప్రకటనలో తెలియజేసినారు.

# మున్సిపల్ రిక్షా కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

### కార్మికుల కు బ్యాంక్ ద్వారా జీతాలు ఇవ్వాలి.

### ఏఐటియుసీ నగర వర్కింగ్ అధ్యక్షులు ఎం ఎ గౌస్

### ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్( చేరాలరవీందర్, మంథని ఆర్ సీ)



మంథని/ రామగుండం, మార్చి-28 ( నేటి శుభోదయ): రిక్షా కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి. ఏఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఎ.గౌస్ డిమాండ్ చేసారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లో గత 23 సంవత్సరాలుగా పని చేస్తున్న రిక్షా కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, వారందరికీ ఏజెన్సీ ద్వారా కాకుండా బ్యాంకు ద్వారా జీతాలు చెల్లించాలని కోరుతూ నగర పాలక సంస్థ ఇంచార్జీ కమీషనర్ జే.అరుణ శ్రీ కు ఏఐటియుసి నగర సమితి పక్షాన వినతి పత్రం ఇవ్వడం జరిగిందని ఏఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం ఎ గౌస్ పేర్కొన్నారు. శుక్రవారం వినతి పత్రం ఇచ్చిన అనంతరం ఆయన ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ తో కలిసి మాట్లాడుతూ కార్పొరేషన్ లో పని చేస్తున్న రిక్షా కార్మికులను చెత్త కార్మికులుగా పిలవడం బాధాకరమని వారిని చులకనగా చూడటం సరైంది కాదని, వారికి ప్రత్యేక గుర్తింపు ఇచ్చే విధంగా కార్పొరేషన్ యంత్రాంగం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా రిక్షా కార్మికులు బ్రతుకు తెరువు కోసం, కుటుంబ పోషణ కోసం కార్పొరేషన్ లో గత 23 సంవత్సరాలుగా వివిధ డివిజన్ లలో ఉన్న గృహాలకు వెళ్లి చెత్త ను సేకరిస్తూ నగరాన్ని శుభ్రంగా ఉంచుతున్నారని అటువంటి వారికి చాలిచాలని జీతాలు చెల్లిస్తూ రాష్ట్ర ప్రభుత్వం రిక్షా కార్మికులను శ్రమ దోపిడి కి గురి చేయడం సరైంది కాదని ఆయన అన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు ఉన్నా కార్పొరేషన్ యంత్రాంగం అమలు చేయడం లేదని ఆయన ఆరోపించారు. అదేవిధంగా వారికి ఉద్యోగ భద్రత తో పాటు డ్రెస్ కోడ్ అమలు చేయాలని, వారికి పని ముట్లు ఉచితంగా ఇవ్వాలని, రైన్ కోట్లు, చెప్పులు, బెల్లం అందజేయాలనీ, అదే విధంగా కనీస వేతనాలు అమలు చేయాలని, బ్యాంకు ద్వారా జీతాలు చెల్లించాలని, వారికి ఇన్సూరెన్స్ వర్తించే విధంగా చర్యలు తీసుకోవాలని తదితర సంక్షేమ పథకాలను వారికి వర్తించే విధంగా కార్పొరేషన్ యంత్రాంగం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రిక్షా కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మతసామరస్యాన్ని చాటుతూ లౌకిక విలువలను కాపాడుకుందాం

### ప్రజల మధ్య ఐక్యత భావం పెంచుతున్న 'ఇఫ్తార్'.

### సమాజంలో శాంతిని నెలకొల్పుతున్న పవిత్ర రంజాన్ మాసం.

### రంజాన్ మాస స్ఫూర్తితో రాగద్వేషాలు దూరం చేసుకోవాలి.

### కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు.

### కొత్తగూడెం క్లబ్బులో వెల్లివిరిసిన ఆధ్యాత్మికత.

### ఉల్లాసంగా ఇఫ్తార్ విందు..పాల్గొన్న జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్.





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మార్చ్ 28, (నేటి శుభోదయ): మతసామరస్యాన్ని చాటుతూ లౌకిక విలువలను కాపాడుకోవడం మనందరి బాధ్యతని, అందుకు పండుగలు దోహదపడతాయని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించు కొని శుక్రవారం పట్టణంలోని కొత్తగూడెం క్లబ్బులో కొత్తగూడెం పట్టణం, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి, సుజాతనగర్ మండేలా స్థాయి ఇఫ్తార్ విందు కార్యక్రమానికి అయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ప్రత్యేక నమాజు అనంతరం ఉపవాస దీక్ష విరమించిన ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో కూనంనేని మాట్లాడుతూ రంజాన్ మాసంలో నిర్వహిస్తున్న ఇఫ్తార్ విందు కార్యక్రమాలు ప్రజల మధ్య ఐక్యతాభావం పెంచుతున్నాయని అన్నారు. ప్రజల ఆచార వ్యవహారాలను గౌరవిస్తూ ప్రభుత్వం పండుగల సమయాల్లో అధికారిక కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. పవిత్ర రంజాన్ మాసం సమాజంలో శాంతిని నెలకొల్పుతుందని, ప్రజల, కులాలు, మతాల మధ్య గద్వేషాలను దూరం చేస్తుందన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు చేపట్టిన కఠినమైన ఉపవాస దీక్షలు వారి కుటుంబాలతో పాటు సమాజంలో శాంతిని, ప్రేమను నెలకొల్పడానికి, సోదర భావం, దాతృత్వాన్ని పెంచడానికి దోహదపడుతుందని, ప్రజాస్వామ్య దేశంలో కులమతాలకతీతంగా మతసామరస్యాన్ని చాటి చెబుతోందన్నారు. నియోజకవర్గ అభివృద్ధికోసం, ప్రజలకు కావాల్సిన మౌలిక వసతులకు తాను చేస్తున్న కృషికి ప్రజలు, అధికారులు సహకరించి మరింతగా ప్రోత్సహించాల ని సూచించారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, మైనార్టీ నాయకులు నయీమ్ ఖురేషి, ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కొత్తగూడెం డిఎస్పీ అబ్దుల్ రహమాన్, మత గురువులు మహమ్మద్ మునావర్ హుస్సేన్, అబ్దుల్ అజిజ్ మంజార్, మత పెద్దలు జహంగీర్ షరీఫ్, రబ్ సాబ్, అబీద్ హుస్సేన్, జావీద్ సాటే, బాసిత్ భాయ్, ఖాద్రి, యాకుబ్, సిపిఐ నాయకులు దుర్గరాశి వెంకన్న, వాసిరెడ్డి మురళి, తూము చౌదరి, నాగా సీతారాములు, పల్లపోతు సాయి, మాజీ కౌన్సిలర్స్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# భద్రాచలం ఘటనపై ప్రజాప్రతినిధులు స్పందించకపోవడం దుర్మార్గం....!

### చట్టాలను ఉల్లంఘిస్తున్న అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలి.....!

### మృతుల కుటుంబాలకు కోటి పరిహారం కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి...

### శ్రీపతి వెనకాల ఉన్న శక్తులు ఎవరో బయటపెట్టాలి....!

### భవనం కూలిన ఘటనపై సమగ్ర విచారణ జరపాలి

### శిథిలాలను పూర్తిగా తొలగించే వరకు రెస్క్యూ ఆపరేషన్ కొనసాగించాలి

### పాత్రికేయుల సమావేశంలో సిపిఐఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు.....




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి / భద్రాచలం, మార్చ్ 28, (నేటి శుభోదయ): భద్రాచలంలో భవనం కూలి ఇద్దరు కూలీలు మృత్యువాత పడిన ఘటనపై రాష్ట్ర మంత్రులు గాని ఎంపీ ఎమ్మెల్యేలు గానీ స్పందించకపోవడం ఆ కుటుంబాలకు ప్రభుత్వం తరపున భరోసా కల్పించకపోవడం దుర్మార్గమైన చర్య అని కూలీల ప్రాణాలు అంటే పాలకులకు లెక్క లేదా అని సిపిఐఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు ప్రశ్నించారు....... శుక్రవారం స్థానిక చంద్రరావు భవనంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ఐదవ షెడ్యూల్ ను విస్మరిస్తూ చట్టాలను ఉల్లంఘిస్తున్న అవినీతి అధికారులపై వెంటనే చర్యలు చేపట్టాలని ఇద్దరు కూలీల మృత్యువుకు కారణమైన గ్రామ పంచాయతీ ఈవో శ్రీనివాసరావు పై వెంటనే సస్పెన్షన్ వేటు వేయాలని మచ్చ డిమాండ్ చేశారు.

**చట్టాలను కాపాడవలసిన బాధ్యత అధికారులపై ఉంది....**

అభివృద్ధి పేరుతో గిరిజన చట్టాలను తుంగలో తొక్కుతూ బహుళ అంతస్తుల భవనాలు నిర్మిస్తుంటే అధికారులు ఏం చేస్తున్నారని మచ్చ ప్రశ్నించారు. గిరిజన చట్టాలు కొందరు దళారులు అధికారులకు కల్పతేరువుగా మారాయని గత రెండు సంవత్సరాలుగా పట్టణంలో పుట్టగొడుగుల నిర్మిస్తున్న బహుళ అంతస్తులే వాటికి ప్రత్యక్ష నిదర్శనం అని మచ్చ స్పష్టం చేశారు. ఇకనైనా జిల్లా స్థాయి అధికారులు కల్పించుకొని భద్రాచలం చట్టాలను కాపాడాలని మచ్చ కోరారు

**శ్రీపతి వెనకాల ఉన్న శక్తులు ఎవరో బహిర్గతం చేయాలి....**

షెడ్యూల్ ప్రాంతంలో ఆరు అంతస్తులకు అనుమతి లేనప్పటికీ నాసిరకంగా నిర్మించిన భవనాన్ని కూల్చివేయాలని పిఓ ఆదేశించిన లెక్కచేయని శ్రీపతి వెనకాల ఉన్న శక్తుల పేర్లు బహిర్గతం చేయాలని అదే విధంగా శ్రీపతికి ఎన్ని కోట్ల రూపాయలు ఏ విధంగా వచ్చాయో విచారణ చేపట్టాలని మచ్చ కోరారు. శ్రీపతి భవన నిర్మాణం వెనుక క్యాబినెట్ స్థాయి మంత్రుల కుటుంబ సభ్యుల పాత్ర పై దిగుతేల్చాలని మచ్చ డిమాండ్ చేశారు

**మృతుల కుటుంబాలకు న్యాయం చేయాలి....**

భవనం కూలిన ఘట్టలో మృతి చెందిన కామేశ్వరరావు ఉపేందర్ కుటుంబాలకు ఒక్కొక్కరికి కోటి రూపాయలు చొప్పున వెంటనే నష్టపరిహారం అందించాలని కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇప్పించాలని సిపిఎం పార్టీ నుండి డిమాండ్ చేస్తున్నామని మచ్చ స్పష్టం చేశారు. అదేవిధంగా భవనం కూలిన ఘటనపై సమగ్ర విచారణ చేపట్టి ఆ భవన నిర్మాణానికి సహకరించిన ప్రభుత్వ పెద్దలపై బహిరంగంగా చర్యలకు ఆదేశించాలని భవిష్యత్తులో భద్రాచలంలో ఇటువంటి సంఘటన కాకుండా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని మచ్చ కోరారు.

**శిథిలాల తొలగింపు ప్రక్రియ పూర్తయ్యేంతవరకు రెస్క్యూ ఆపరేషన్ కొనసాగించాలి..**

ఉపేంద్ర మృతదేహం దొరికిన వెంటనే శిధిలాల తొలగింపు చర్యలు ఆపివేయటం సరైనది కాదని శిథిలాల తొలగింపు ప్రక్రియ పూర్తి అయ్యేంతవరకు రెస్క్యూఆపరేషన్ కొనసాగించాలని శిథిలాల కింద మరెవరైనా ఉండొచ్చేమోనన్న స్థానికుల అనుమానాలను నివృత్తం చేయాల్సిన బాధ్యత స్థానిక అధికారులపై ఉందని మచ్చ గుర్తు చేశారు.

**బాధితులకు అండగా సిపిఐఎం పోరాటాన్ని కొనసాగిస్తుంది..**

బాధిత కుటుంబాలకు సిపిఐఎం ఎప్పుడు అండగా ఉంటుందని మృతుల కుటుంబాలకి పూర్తిస్థాయిలో న్యాయం జరిగేంత వరకు సిపిఐఎం పోరాటం కొనసాగిస్తుందని మచ్చ స్పష్టం చేశారు. ఈ పాత్రికేయుల సమావేశంలో సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రం శెట్టి వెంకట రామారావు పారెల్లి సంతోష్ కుమార్ డి సీతాలక్ష్మి పాల్గొన్నారు

# ప్రజ ప్రగతి కోసం తెలుగుదేశం!

### 43 ఏళ్ల ప్రస్థానం సమాజమే దేవాలయం పెద ప్రజలే దేవుళ్ళు

### తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్



మంగళగిరి మార్చి 28 **(నేటి శుభోదయ):** తెలుగు వారి ఆత్మగౌరాన్ని ఢిల్లీ వీధుల్లో తాకట్టుపెట్టిన కాంగ్రెస్ పార్టి నుంచి తెలుగు ప్రజల రక్షించి, ఆత్మాభిమానాన్ని కాపాడే లక్ష్యంతో నందమూరి తారక రామారావు 1982 మార్చి 29వ తేదీన తెలుగుదేశం పార్టీని స్థాపించారని, తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిన 9 నెలల లోనే అధికారం సాధించి ఆంధ్రప్రదేశ్ లో నూతన శకానికి నాంది పలికారని, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ తెలిపారు. పేదవాడికి పట్టెడన్నం, గూడు జనతా వస్త్రాలను



అందించాలన్న లక్ష్యం, ఆచరణలోకి తెచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధినేత స్వర్గీయ నందమూరి తారక రామారావు కే దక్కుతుందన్నారు. కోట్లాది రూపాయలు వెచ్చించి ఏళ్ల తరబడి నిర్మించే ప్రాజెక్టుల ఫలాలు ఏనాటికో గాని అందుబాటులోకి రావని, ఆకలితో అలమల మాడే పేదలకు కడుపులకు పట్టెడన్నం పెట్టాలనే లక్ష్యంతో రెండు రూపాయలకే కిలో బియ్యం, తక్కువ ధరకే జనతా వస్త్రాలు, నిరుపేదలకు తలదాచుకోవడానికి గూడు కల్పించిన ఘనత తెలుగుదేశం కే దక్కుతుందన్నారు. స్వర్గయ నందమూరి తారకరామారావు ప్రవేశపెట్టిన రెండు రూపాయల కిలో బియ్యం పథకాన్ని నేడు అన్ని రాష్ట్రాలు కూడా అమలు చేస్తున్నారని " సమాజమే దేవాలయం, పేద ప్రజలే దేవుళ్ళు" అన్న స్వర్గీయ నందమూరి తారకరామారావు ఆశయ సాధనకు అనుగుణంగానే తెలుగుదేశం ప్రస్థానం కొనసాగుతుందని చెప్పారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావించిన తర్వాత 44 ఏళ్లలో 17 సంవత్సరాలు తెలుగుదేశం పార్టీ అధికారంలో తెచ్చి, పరిపాలనలో ఎన్నో సంస్కరణలకు ఆస్కారం కల్పించిన ఘనత తెలుగు ప్రజలకే దక్కుతుందని తెలిపారు. 1978 - 82 మధ్యకాలంలో ఆంధ్రప్రదేశ్ లో నెలకొని ఉన్న సంక్షోభ పరిస్థితులను చక్కదిద్ది, రాజకీయ విలువల పునరుద్ధరణ లక్ష్యముతోనే 1982లో తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిందని 1982 మార్చి 29వ తేదీన స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని తెలిపారు. తెలుగు భాష వికాసం తెలుగువారి సంస్కృతిక వైభవానికి కృషి లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ కృషి ప్రారంభమైందని, తెలుగువారి ఆత్మగౌరాన్ని గుర్తు చేస్తూ ఎన్టీ రామారావు 15 వేల కిలోమీటర్లు రథయాత్ర సాగించి తెలుగు ప్రజల్లో చైతన్య స్ఫూర్తిని నింపారని గుర్తు చేశారు. తెలుగువారి ఆత్మగౌరాన్ని గుర్తుచేస్తూ ఎన్టీ రామారావు ప్రజాస్వామ్యం అంటే ప్రజలేనని ప్రగాఢంగా విశ్వసించి ప్రజాస్వామ్య పరిరక్షణకు పునాదులు వేశారని 1984 ఆగస్టులో ఎన్టీఆర్ అమెరికాలో గుండె ఆపరేషన్ కోసం వెళ్ళినప్పుడు కేంద్రంలోని కాంగ్రెస్ అక్రమ మార్గంలో గవర్నర్ ప్రాపకంతో ఎన్టీఆర్ ను పదవి నుంచి దించడానికి రంగం సిద్ధం చేసుకుందని అన్నారు. గుండె ఆపరేషన్ చేయించుకున్న నందమూరి తారకరామారావు విశ్రాంతి తీసుకోవలసిన పరిస్థితిలో కూడా తన ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా ప్రజాస్వామ్య పరిరక్షణకు నెలరోజుల పాటు ఉద్యమం నిర్వహించారని గుర్తు చేశారు. చిట్టచివరకు కేంద్రంలో ఇందిరా గాంధీ ప్రభుత్వం 30 రోజుల తర్వాత తెలుగుదేశం పార్టీ తిరిగి అధికారంలో చేపట్టిందని, 43 ఏళ్ల తెలుగుదేశం పార్టీ ప్రస్థానంలో, పార్టీని కాపాడి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, యువనేత మంత్రి నారా లోకేష్ సారాధ్యంలో నేడు తెలుగుదేశం పార్టీ సభ్యత్వాన్ని కోటి పది లక్షల మంది తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు తీసుకున్నారంటే అది తెలుగుదేశం పార్టీ సాధించిన విజయం అని కొనియాడారు. తెలుగుదేశం పార్టీని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ లు విజయవంతంగా ముందుకు తీసుకు వెళు తున్నారని అదేవిధంగా ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అందించడంలో తెలుగుదేశం పార్టీ ముందంజలో ఉంటుందని పాతర్ల రమేష్ అన్నారు.



## రాజేంద్రనగర్ సర్కిల్ జై భీమ్ జై రామ్ జయంతి ఉత్సవ కమిటీ-2025

### "బాబు జాగ్జీవన్ రామ్ మరియు డా"బి.ఆర్.అంబేద్కర్ గార్ల జయంతి ఉత్సవాల వాల్ పోస్టర్ ని ఆవిష్కరినుంచిన స్పీకర్ గడ్డం ప్రసాద్.



రాజేంద్రనగర్ ప్రతినిధి.మార్చ్ 28(నేటి శుభోదయ)తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చేతుల మీదుగా డా"బాబు జాగ్జీవన్ రామ్ మరియు డా"బి.ఆర్.అంబేద్కర్ గార్ల జయంతి ఉత్సవాల వాల్ పోస్టర్ ని ఆవిష్కరించారు.ఉత్సవాల కమిటీ అధ్యక్షుడు ఎడ్లకాడి సూర్యం,ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్, కోశాధికారి మంగాలారం శ్రీనివాస్, ఈ మహనీయుల జయంతి కారిక్రమానికి ప్రభుత్వం తరపున ముఖ్య అతిధిగా హాజరు అవ్వాలని కమిటీ కోరగా స్పీకర్ స్పందిస్తూ నేను బాధ్యతగా రాజేంద్రనగర్ కి వచ్చి పాల్గొంటాను అని ఆయన తెలియజేయడం జరిగింది. వాల్ పోస్టర్ ను ప్రారంభించండములో పాల్గొన్న జయంతి ఉత్సవాల వ్యవస్థపాక అధ్యక్షులు పోయిల జీవన్ దాస్,వర్రి లలిత్ తులసిరామ్,మాజీ అధ్యక్షులు గోల్కొండ రాజ్ కుమార్,పంభాల రాజు,రగడం పల్లి శ్రావణ్,జాన్ పాల్,గడ్డం సామెల్,ఆదిరాల రవి,జోగి శ్రీనివాస్,ఎడ్లకాడి చంద్ర శేఖర్, అసునూరి బాబురావు,బర్ల సుమన్,వెంకటరమణ,కవ్వగూడెం జనార్దన్,గౌతమ్,గుంటి రమేష్,నర్సింగ్ రావు,పలుగుచెరువు మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## మణికొండ భారత రాష్ట్ర సమితి యువ నాయకుడు
## శివ కుమార్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు



గండిపేట ప్రతినిధి.మార్చ్28(నేటి శుభోదయ): మణికొండ మున్సిపాలిటీ ప్రాంతానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు శివ కుమార్ ముదిరాజ్లిజన్మదిన వేడుకలు ఆ పార్టీ నేతల మధ్య ఘనంగా నిర్వహించారు.



పుట్టిన రోజు శుక్రవారం సందర్భంగా మధ్యన్నహం అన్న ప్రసాద వితరణ, మంచినీటి సీసాల వితరణ చేయడంలో సహకారాన్ని అందించిన సంఘం శ్రీకాంత్, మల్లపురం శ్రీనివాస్, ఉసేన్, తిరుపతి, ప్రసాద్, చింటూ తది తరులు కలరని అనంతరం సాయంత్రం బి.ఆర్.ఎస్ పార్టీ తరపున అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ ఇంటిలో శివ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది, ఇట్టి కార్యక్రమంలో సీతారాం ధూళిపాళ, కుంబగళ్ళ ధనరాజ్, గుట్టమీది నరేందర్, అందె లక్ష్మణ్ రావు, సంఘం శ్రీకాంత్, యాలల కిరణ్, షేక్ ఆరిఫ్ మహమ్మద్, రేఖ, సుమనళిని, చిలుకూరు బాలాజీ, తిరుపతి, ఉసేన్, గోపి సాగర్, చింటూ, శేఖర్, ప్రసాద్ తది తరులు సంతోషకర కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది.

## క్షయ వ్యాధి (టీబీ)ప్రారంభ దశలో గుర్తిస్తే
## నిర్ములియించుకోవచ్చు ఎమ్మెల్యే ప్రకాష్



రాజేంద్రనగర్ ప్రతినిధి.మార్చ్28(నేటి శుభోదయ): క్షేయ వ్యాధి (టీబి )వ్యాధిని తొలి దశలో గుర్తించ గలిగితే ఆ వ్యాధిని నిర్ములించవచ్చని రాజేంద్రనగర్ శాసనసభ సభ్యులు ప్రకాష్ గౌడ్ అన్నారు. వరల్డ్ టిబి డే ను పురస్కరించుకుని, రాజేంద్రనగర్ నియోజకవర్గంలో అవగాహన కార్యక్రమంలో భాగంగా. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర శాసనసభ సభ్యులు ప్రకాశ్ గౌడ్ టీబీ నిర్మూలనపై అవగాహన పెంచే ఐఈసీ ప్రచార సామగ్రిని అయన కార్యాలయంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ మాట్లాడుతూ, "క్షయ వ్యాధి పూర్తిగా నయం చేయగలిగే వ్యాధి. కానీ, సరైన అవగాహన లేకపోవడం, నిర్లక్ష్యం కారణంగా ఇది ఇంకా సమస్యగా మారింది అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 'టీబీ ముక్త్ భరత్ లక్ష్యాన్ని ముందుంచుకుని, ఉచిత పరీక్షలు, మందులు, పోషకాహార మద్దతు అందిస్తున్నాయి. ప్రజలందరూ దీనిపై అప్రమత్తంగా ఉండి, లక్షణాలు కనిపించిన వెంటనే పరీక్షలు చేయించుకోవాలి" అని ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా హెల్త్ సూపర్వైజర్ రహీం మాట్లాడుతూ, టీబీ నిర్మూలనలో ప్రత్యేక హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసి, ప్రజలకు ఉచితంగా మైక్రోస్కోపీ పరీక్షలు, ఎక్స్-రే స్కానింగ్, రక్తపరీక్షలు అందిస్తున్నాం అని పేర్కొన్నారు. టీబీ రోగులకు సరైన వైద్య సేవలు, పోషకాహారం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం నిక్షేపం కింద ఆర్థిక సహాయాన్ని అందిస్తోంది" అని తెలిపారు. టీబీ అలర్ట్ ఇండియా ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ కిరణ్ మాట్లాడుతూ, "ఈ కార్యక్రమాల ద్వారా ప్రజల్లో టీబీ పట్ల భయం పోగొట్టడమే కాకుండా, వైద్య పరీక్షలు చేయించుకోవడానికి ప్రోత్సహిస్తున్నాం. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించి, టీబీ లక్షణాలు కనిపించిన వెంటనే ప్రభుత్వ హాస్పిటల్స్‌లో ఉచితంగా అందుబాటులో ఉన్న వైద్య సేవలు వినియోగించుకోవాలి" అని సూచించారు.ఈ కార్యక్రమంలో టీయూ టిబి సూపర్వైజర్ నరేష్ కుమార్, హెల్త్ సూపర్వైజర్ రహీం, హెల్త్ ప్రొఫెషనల్ మధుబాబు, టిబి అలర్ట్ ఇండియా ప్రోగ్రాం కోఆర్డినేటర్ కిరణ్, ఆశా కార్యకర్త పద్మలత పాల్గొన్నారు.

## ఆవుల భాస్కర్ రెడ్డిని సన్మానించిన మూలే గోపాల్ రెడ్డి



నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) (కనిగిరి/పామూరు): వైఎస్ఆర్సిపి రాష్ట్ర వాలంటరీ వింగ్ జనరల్ సెక్రెటరీగా నియమితులైన సందర్భంగా ఆవుల భాస్కర్ రెడ్డి ని వారి ఆఫీస్ నందు కలిసి అభినందనలు తెలియజేసి ఘనంగా శాలువా తో సత్కరించి స్వీట్స్ తినిపించి భవిష్యత్తులో మరెన్నో పదవులు అలంకరించాలని పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కష్టపడాలని పార్టీలో అందర్నీ కలుపుకొని పోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు వైసిపి కనిగిరి సీనియర్ నాయకులు మూలే గోపాల్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మూలే గోపాల్ రెడ్డి నియోజకవర్గ వైద్య విభాగం అధ్యక్షులు ఆవుల కృష్ణారెడ్డి రమణారెడ్డి దాదిరెడ్డి మాలకొండ రెడ్డి ఇండ్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# మత సామరస్యానికి ప్రతీక రంజాన్ మాసం

### ప్రతి పండుగను అధికారికంగా జరిపిన కేసీఆర్
### ఒక్క క్షణం ఆలోచన మారిపోతే అనేక అనర్థాలు
### ఉపవాస దీక్షలతోనైనా ప్రభుత్వంలో మార్పు రావాలే
### ఇఫ్తార్ విందులో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

( చేరాలరవీందర్, మంథని ఆర్ సీ)





మంథని/ రామగిరి, మార్చి -28 ( నేటి శుభోదయ): మత సామరస్యానికి ప్రతీకగా రంజాన్ మాసం నిలుస్తుందని, రంజాన్ పండుగ వస్తే వరుసలతో పిలుచుకునే సంస్కృతి ఉందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకుని మంథని నియోజకవర్గం రామగిరి మండలం సెంటనరీ కాలనీలోని మజీద్ ఏ కౌసర్‌లో బీఆర్ఎస్ నాయకులు ఎండీ జాఫర్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లింలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా ఇక్కడ జీవిస్తామని గొప్పగా ఆలోచన చేసిన కేసీఆర్ హిందు, ముస్లిం, క్రిస్టియన్ పండుగలను అధికారికంగా నిర్వహించి గొప్ప సందేశం ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. ప్రతి పండుగకు కానుకలు అందజేసి పండుగలను ఘనంగా నిర్వహించారన్నారు. అయితే ఒక్క క్షణం మన ఆలోచన మారిపోవడం వల్ల అనేక అనర్థాలు చూస్తున్నామని, రంజాన్ పండుగ వచ్చిందనే తోఫాలు అందించే సంస్కృతి గురించే మాట్లాడుకుంటున్నారని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రం గొప్పగా ఉండాలంటే పండుగలను గొప్పగా జరుపుకోవాలంటేప్రభుత్వ సహకారం అవసరమని ఈ ప్రభుత్వం గుర్తించాలన్నారు. రంజాన్ మాసం సందర్భంగా ముస్లింలు చేసే కఠోర ఉపవాస దీక్షలతోనైనా ప్రభుత్వంలో మార్పు రావాలని, వచ్చే రంజాన్ మాసంలోనైనా ప్రభుత్వ కానుక అందించాలన్నారు. ఆనాడు తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే మతకలహాలు వస్తాయని, హైదరబాద్ అల్లకల్లోలం అవుతుందని, నక్సలిజం పెరుగుతుందని తెలంగాణాను అడ్డుకున్నారని, కానీ అడ్డుకునోళ్లే నివ్వెరపోయేలా పదేళ్లపాటు కేసీఆర్ గొప్పగా పాలన అందించారని ఆయన అన్నారు. కేసీఆర్ ఆలోచన, ఆయన పాలన ఏ విధంగా ఉండేదో ప్రతి ఒక్కరికి ఈనాడు అర్థం అయిందన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా ఇఫ్తార్ విందులో పాల్గొనడం సంతోషంగా ఉందని, ముస్లిం సోదరీసోదరులకు రంజాన్ శుభాకాంక్షలను ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## పదవి విరమణ మహొత్సవ కార్యక్రమం




మంథని,మార్చి -28 ( నేటిశుభోదయ) : మండల ప్రజా పరిషద్ అభివృద్ధి అధికారి పీ.శశికల అధ్యక్షతన, ఖానాపూర్ గ్రామపంచాయతీ కార్యదర్శి కొండపర్తి ఆనందాచారి పదవి విరమణ కార్యక్రమంను శుక్రవారం మంథని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల పంచాయతీ అధికారి టి.శేశయ్య సూరి, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి ఖనాపూర్, మండల ప్రజా పరిషత్ కార్యాలయ మంథని సిబ్బంది, , మంథని మండలం పంచాయతీ కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఉపాది హామీ మంథని మండల కార్యాలయ సిబ్బంది,గ్రామ పంఛయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆమనగల్లు బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా యాదిలాల్



ఆమనగల్లు(నేటి శుభోదయ): ఆమనగల్లు బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షునిగా సీనియర్ న్యాయవాది అండేకార్ యాదిలాల్ ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు.సీనియర్ న్యాయవాది,మాజీ అధ్యక్షుడు లక్ష్మణ శర్మ పర్యవేక్షణలో ఆమనగల్లు కోర్టు ఆవరణలో శుక్రవారం న్యాయవాదులు సమావేశమై బార్ అసోసియేషన్ నూతన కమిటీ ని ఎన్నుకున్నారు.అధ్యక్షునిగా ఆమనగల్లు మండలం కోనాపూర్ గ్రామానికి చెందిన అండేకార్ యాదిలాల్, ఉపాధ్యక్షులుగా ఏ.రామకృష్ణ,ప్రధాన కార్యదర్శిగా దుడ్డు ఆంజనేయులు యాదవ్,సంయుక్త కార్యదర్శి ఎం.విజయ్ కుమార్, కోశాధికారిగా కొప్పు కృష్ణ,లైబ్రేరియన్ గా వస్పుల మల్లేశ్ లు ఎన్నికయ్యారు.నూతన బార్ అసోసియేషన్ కమిటీకి ఎన్నిక పత్రాన్ని అందజేసి బార్ అసోసియేషన్ సభ్యులు సత్కరించి అభినందించారు.న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని యాదిలాల్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆమనగల్లు బార్ అసోసియేషన్ సభ్యులు లక్ష్మణశర్మ,జగన్,మల్లే ష్ గౌడ్,సుధాకర్ రెడ్డి,వెంకట్ గౌడ్,మల్లేశ్,శ్రీను,మురళీ, తదితరులు పాల్గొన్నారు. మాడవీధుల విస్తరణ కింద భూములు కోల్పోయిన కుటుంబాలకు చెక్కులు పంపిణీ. ఆర్డీవో దామోదర్ రావు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం, మార్చ్ 28, (నేటి శుభోదయ): భద్రాచలంలోని శ్రీసీతారామ చంద్రస్వామి దేవస్థానం మాడవీధుల విస్తరణ కింద భూములు కోల్పోయిన కుటుంబాలకు గురువారం ఆర్డీవో కార్యాలయంలో చెక్కులను ఆర్డీవో దామోదర్ రావు అందజేశారు. 40 కుటుంబాల కు 34 కోట్ల 45 లక్షల 86 వేల 439 రూపాయలు చెక్కులను అందజేయనున్న అధికారులు. 17 కుటుంబాలు 10కోట్ల 82లక్షల రూపాయల చెక్కులు అందుకున్నారు.మిగతా వారికి రేపటిలోగా అందించడం జరుగుతుందని ఆర్డిఓ తెలిపారు.

## అక్రమంగా తరలిస్తున్న ప్రజా పంపిణీ బియ్యం పట్టివేత

### మంథని ఎస్ ఐ డేగల. రమేష్



మంథని, మార్చి -28 ( నేటిశుభోదయ): అక్రమంగా ప్రజా పంపిణీ బియ్యాన్ని రవాణా చేస్తున్నారని అందిన సమాచారం మేరకు మంథని పోలీస్, సివిల్ సప్లయర్ ఇన్స్పెక్టర్ మంథని, బట్టుపల్లి గ్రామ శివారు వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా వస్తున్నటువంటి టాటా ట్రాలీ నంబర్ టిఎస్ 11 యూసి 0965 వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా అందులో ప్రజా పంపిణీ బియ్యం 23 ప్లాస్టిక్ సంచులలో 12 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం ఎటువంటి అనుమతులు లేకుండా రవాణా చేస్తున్నారు. ఇట్టి బియ్యం గురించి డ్రైవర్ను అడగగా పేరు గొం తి నరసయ్య తండ్రి లచ్చయ్య గ్రామం అడవి సోమనపల్లి అని తెలిపి తన ఓనరైన వేముల మహేష్ గ్రామం అడవి సోమనపల్లి అని మహారాష్ట్రలోని సిరివంచకు తరలిస్తున్నట్లు తెలియజేసినాడు. ఇట్టి రేషన్ బియ్యం ను అక్రమంగా తరలిస్తున్నటువంటి వారిపై కేసు నమోదు చేయడం జరిగిందని మంథని ఎస్ ఐ డేగల.రమేష్ ఒక ప్రకటన లో తెలిపారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న చల్లా రామచంద్ర రెడ్డి



**పులిచెర్ల, మార్చి 28,(నేటి శుభోదయ):- రొంపిచర్ల,బొమ్మయ్య గారి పల్లె పంచాయతీ లో గల ఫజులు పేటలో ముస్లిం మైనార్టీ సోదరుల ఆహ్వానం మేరకు ఇఫ్తార్ విందులో పుంగనూరు టిడిపి ఇన్చార్జ్ చల్లా రామచంద్రా రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా చల్లా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్ మాసంలో ముస్లిం మైనార్టీ సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొనడం చాలా ఆనందదాయకమని అన్నారు ప్రజలందరి పైన ఆ అల్లా దయ ఉండాలని అన్నారు.**

## ఈ-కేవైసీ చేయకపోవడం వల్ల ప్రభుత్వ పథకాలకు
## విద్యార్థులను దూరం అయ్యే అవకాశం

### రేషన్ కార్డుల ఈ కేవైసీ నమోదు గడువు పెంచాలి : చంద్రశేఖర్ యాదవ్



అనంతపురం మార్చి 28 మండల రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( నేటి శుభోదయ తెలుగు దినపత్రిక ): అనంతపురం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ కి వైయస్సార్ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో రేషన్ కార్డులకి సంబంధించి ఈ కేవైసీ గడువును పెంచాలని రాష్ట్రంలో అనేకమంది విద్యార్థులు తమ స్వస్థలాల్లో కాకుండా మెరుగైన విద్య కోసం వివిధ ప్రాంతాలలో,వసతి గృహాలలో మెరుగైన విద్యని అభ్యసిస్తున్నారని వరుస పరీక్షలు మరియు విద్యా సంవత్సరం ముగియడంతో పాటు ఐదు సంవత్సరాలు దాటిన పిల్లల ఆధార అప్డేట్ విషయమైతేనేమి ఇలా అనేక కారణాలవల్ల విద్యార్థులు ఈ కేవైసీ నమోదులో పాల్గొనలేకపోయారని గడువు ఇంకా రెండు రోజులు ఉండడంతో వారు ఈ కేవైసీ లో పాల్గొనే అవకాశాన్ని కోల్పోతున్నారని తద్వారా రేషన్ కార్డు ఈ కేవైసీ లేని కారణంగా భవిష్యత్తులో ప్రభుత్వ పథకాలు ముఖ్యంగా ఫీజు రియంబర్స్మెంట్,తల్లికి వందనం,స్కాలర్షిప్ల లాంటి వాటికి దూరమవుతారని విద్యార్థులు నష్టపోయి విద్య అవలంబించడానికి దూరమవుతారని ఈ కేవైసీ నమోదులో విద్యార్థులు సరిగా పాల్గొనలేదని వసతి గృహాలలో ఉంటున్నటువంటి విద్యార్థులకు సచివాలయ సిబ్బందిని గాని రేషన్ డీలర్లతో గాని ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి వారి వసతి గృహాలకు ఈ కేవైసీ చేయించుకునే విధంగా విద్యార్థుల పక్షపాతిగా మీరు సూచనలు చేయాలని వైఎస్ఆర్ విద్యార్థి విభాగం తరపున కలెక్టర్ కి విన్నవించారు. కార్యక్రమంలో వైఎస్ఆర్ విద్యార్థి విభాగం నగర అధ్యక్షుడు కైలాష్,వెంకట్,నిశాంత్ రెడ్డి,వంశీ నాయుడు, నారాయణరెడ్డి,సాకే మురళి, మహేష్ రెడ్డి,సూర్య,శేఖర్,ధర్మ తదితరులు పాల్గొన్నారు

## మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డికి సుప్రీంకోర్టులో ఊరట

నిజామాబాదు జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్:**(నేటి శుభోదయ):** భూ వివాద కేసులో మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవన్ రెడ్డికి సుప్రీంకోర్టులో తాత్కాలిక ఊరట లభించింది. ఆయనను అరెస్ట్ చేయవద్దని శుక్రవారం సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది.

**కేసు వివరాలు:**

రంగారెడ్డి జిల్లా మోకిలా గ్రామంలోని 114 ఎకరాల భూమి కబ్జా ఆరోపణల నేపథ్యంలో భూయజమాని సామ దామోదర్ రెడ్డి ఫిర్యాదు మేరకు మోకిలా, చేవెళ్ల పోలీస్ స్టేషన్లలో జీవన్ రెడ్డిపై కేసులు నమోదయ్యాయి. కేసులో నమోదు కావడంతో జీవన్ రెడ్డి అరెస్ట్ ఖాయమంటూ ప్రత్యర్థులు ప్రచారం ప్రారంభించారు, అయితే ఆయన ముందస్తు బెయిల్ కోసం సుప్రీంకోర్టును ఆశ్రయించి తాత్కాలిక విజయం సాధించినట్లు అయిందని కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేశారు.

**సుప్రీంకోర్టు తీర్పు:**

కోర్టు ఆయనను అరెస్ట్ చేయకుండా తాత్కాలిక రక్షణ కల్పించింది. అయితే, విచారణకు సహకరించాలని సూచించింది. కోర్టు ఆదేశాల మేరకు శుక్రవారం ఆయన మోకిలా పోలీస్ స్టేషన్‌కు హాజరయ్యారు. ఈ కేసులో సీనియర్ న్యాయవాదులు ముఖుల్ రోహిత్గి, నిరంజన్ రెడ్డి జీవన్ రెడ్డి తరఫున వాదనలు వినిపించారు. తదుపరి విచారణ వరకు ఆయనను అరెస్ట్ చేయవద్దని కోర్టు స్పష్టం చేసింది. ఈ తీర్పుతో జీవన్ రెడ్డికి తాత్కాలిక ఊరట లభించినట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి.



## మారుమూల ప్రాంతాలకు బస్సు సౌకర్యం కల్పించిన
### స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం, మార్చ్ 28, (నేటి శుభోదయ): భద్రాచలంలో ఆర్టీసీ బస్టాండ్ నందు ఉగాది పండుగ సందర్భంగా గిరిజన మారుమూల ప్రాంతాలు తునికి చెరువు, చెరుపల్లి, ఆర్లగూడెం, మారాయి గూడెం మీదగా లక్ష్మీనగరం వెళ్లేందుకు బస్సు సౌకర్యాన్ని ఏర్పాటుచేసి "బస్సు"ను రిబ్బన్ కట్ చేసి జెండా ఊపి ప్రారంభించిన స్థానిక ఎమ్మెల్యే - ప్రజా సేవకులు డాక్టర్ తెల్లం వెంకట్రావు. అనంతరం టికెట్ తీసుకొని బస్సులోని ప్రయాణం చేసారు. గిరిజన మారుమూల ప్రాంత ప్రజలకు ప్రతిరోజు బస్సు సౌకర్యం అందుబాటులో ఉన్నందున, వినియోగించు కోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు...



## విద్యార్థుల ఉపకరణాల పంపిణీ



పులిచెర్ల, మార్చి 28,(నేటి శుభోదయ): - చిత్తూరులో జరిగిన విద్యార్థుల ఉపకరణాల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. దివ్యాంగ విద్యార్థులకు" అలీమ్ కో "వారు దివ్యాంగ పిల్లలకు సహాయ ఉపకరణాలను జిల్లా విద్యాశాఖ అధికారిని వరలక్ష్మి ఎస్ ఎస్ ఏ అసిస్టెంట్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ వెంకటరమణ ద్వారా పంపిణీ చేశారు. రొంపిచర్ల భవిత పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులకు వీటిని పంపిణీ చేసినట్లు భవిత పాఠశాల టీచర్ అమ్ములు తెలిపారు. ఇద్దరు విద్యార్థులకు వినికిడి యంత్రాలు, ఒక బ్యాటరీ సైకిల్, ఒక రోలిటర్ ను అధికారులు దివ్యాంగ విద్యార్థుల తల్లిదండ్రులకు పంపిణీ చేసినట్లు అమ్ములు చెప్పారు.

## క్రిమిసంహారక మందు సేవించి యువకుడు మృతి



ముత్తారం మండల ప్రతినిధి:నేటి శుభోదయ:మార్చి-28: ముత్తారం మండల కేంద్రానికి చెందిన తెలంగాణ తేజ రిపోర్టర్ రొయ్యల రాజకుమార్ వయస్సు 26 సంవత్సరాలు17-03-2025 సోమవారం మద్యం మత్తులో గడ్డి మందు సేవించగా ముత్తారం ప్రాథమిక హాస్పటల్ కు వెళ్లి ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ ఆరోగ్య హాస్పటల్లో చేర్పించి, అక్కడి నుండి వరంగల్లోని ఎంజీఎం హాస్పటల్లో చేర్పించారు.చికిత్స పొందుతూ 27/03/2025 గురువారం రాజ్ కుమార్ మృతి చెందాడు.తల్లి రొయ్యల కొమరమ్మ తెలిపిన వివరాల ప్రకారం అప్పుల బాధతో తన కొడుకు గడ్డి మందు సేవించాడని తన ఆత్మహత్యకు ఎవరు బాధ్యులు కాదని, మాకు ఎవరి మీద అనుమానం లేదని ముత్తారం పోలీస్ స్టేషన్లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు మేరకు ఎస్ఐ గోపతి నరేష్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లుగా తెలిపారు.

## మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా మాలతి



పులిచెర్ల, మార్చి 28,(నేటి శుభోదయ):- కలికిరి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా మాలతిని నియమించారు. మాలతి ఆది నుంచి ప్రజాసేవలో ఉంటూ ప్రజల సంక్షేమానికి ముందుంటున్నారు నల్లారి కుటుంబానికి అత్యంత విదేయరాలుగా. ఉన్న మాలతి గతంలో కలికిరి జడ్పిటిసి గా విధులు నిర్వహించి మండల అభివృద్ధిలో తనదైన శైలిలో అభివృద్ధి పనులను చేశారు. మండలంలో ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి సూచనతో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారు. మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా నియమితులైన మాలతీ మాట్లాడుతూ రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని మార్కెట్ కమిటీని బలోపేతం చేస్తామని రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా మార్కెట్ కమిటీ కృషి చేస్తుందని అన్నారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## సీపీ సాయి చైతన్య ను కలసిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి




నిజామాబాదు జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్:**(నేటి శుభోదయ):** జిల్లాలో శాంతి భద్రతలు, గంజాయి అక్రమ రవాణా, బీజేపీ కార్యకర్తలపై దాడులు, క్రికెట్ బెట్టింగ్ నియంత్రణపై కఠిన చర్యలు తీసుకోవాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి గురువారం నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్యను కలసి విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా దినేష్ కులాచారి మాట్లాడుతూ, ఇటీవల జిల్లాలో అవాంఛిత ఘటనలు పెరుగుతుండటంతో ప్రజల్లో భద్రతా భయం పెరుగుతోందని తెలిపారు. గంజాయి రవాణా నియంత్రణ, రాజకీయ ప్రేరిత దాడులు, ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్‌పై ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని కోరారు. సీపీ సాయి చైతన్య ఈ అంశాలను పరిశీలించి, తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## గోర్ బోలి భాషకు గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు...

బంజారా నాయకులు



**(నేటి శుభోదయ):** నిజామాబాదు జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్: గోర్ బోలి భాషను రాజ్యాంగం 8వ షెడ్యూల్‌లో చేర్చాలని తెలంగాణ అసెంబ్లీ తీర్మానించన నేపథ్యంలో బంజారా సంఘాలు కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో సమావేశం నిర్వహించి, రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఐడీసీఎంఎస్ చైర్మన్ తారాచంద్ నాయక్, జిల్లా ఆదివాసి కాంగ్రెస్ చైర్మన్ ఖేతావత్ యాదగిరి నాయక్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజన భాష, సంస్కృతికి గౌరవం తీసుకువచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి. ఉంటామని పేర్కొన్నారు. బీజేపీ ఎంపీలు కూడా పార్లమెంట్‌లో ఈ తీర్మానాన్ని మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బంజారా నాయకులు, కాంగ్రెస్ ప్రతినిధులు పాల్గొన్నారు.



## సంక్షేమ పథకాల సెలయేరుగా స్వరాష్ట్రం

చేవెళ్ల ఎమ్మెల్యే "కాలే యాదయ్య"



చేవెళ్ల నియోజకవర్గం మార్చ్ 28**(నేటి శుభోదయ):** మొయినాబాద్ మున్సిపాలిటీ ఎంపిడిఓ కార్యాలయంలో మొయినాబాద్ మండలానికి చెందిన లబ్ధిదారులకు మంజూరైన రూ-.64,07,424/- (రూపాయలు అరవైనాలుగులక్షల ఏడువేలనాలుగువందలఇరవైనాలుగు) విలువ గల 64 కళ్యాణ లక్ష్మి / షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. అనంతరం మొయినాబాద్ మండలానికి చెందిన లబ్ధిదారులకు మంజూరైన రూ-.14,27,500/- (రూపాయలు పద్నాలుగు లక్షల ఇరవైఏడువేల ఐదువందలు) విలువ గల 31 చీఫ్ మినిస్టర్ రిలీఫ్ ఫండ్ ( సీఎంఆర్ఎఫ్ )చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,అధికారులు, మాజీప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డొంకేశ్వర్ వారసంత వేలంపాట



నిజామాబాదు జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్:**(నేటి శుభోదయ):** డొంకేశ్వర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం వారసంత వేలంపాట నిర్వహించారు. వేలం 89,500 నుండి ప్రారంభమైన వేలంపాటలో కినీ శంకర్, బత్తిని నారా గౌడ్, సాదుల స్వామి,ఏపి నారా గౌడ్ మరియు చేపూర్ జయ సింహ లు వేలంపాటలో పాల్గొనగా రూపాయలు 1,11,000కు ,ఏపి నారా గౌడ్ కైవసం చేసుకున్నారు. మండల పంచాయతీ అధికారి లక్ష్మీ ప్రసాద్, గ్రామ సెక్రటరీ శేఖర్ గౌడ్ పర్యవేక్షణలో జరిగిన ఈ వేలంపాటకు గ్రామస్థులు భారీగా హాజరై విజయవంతం చేశారు.

## నేడు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మంథని నియోజకవర్గంలో పర్యటనలు

( చేరాలరవీందర్ నేత, మంథని ఆర్ సీ)



మంథని, మార్చి -28 ( నేటిశుభోదయ): మంథని నియోజకవర్గం లో మంత్రి పర్యటనలు... నేడు ఉదయం 10 గంటలకు కమాన్ పూర్ మండలంలో నూతనంగా తహాసీల్దార్ కార్యాలయం నిర్మించడానికి 50 లక్షలు డి ఎం ఎఫ్ టీ నిధులతో మంత్రి చేతులమీదుగా శంకుస్థాపన చేయనున్నారు. ఎమ్మార్వో కార్యాలయం వద్ద మీటింగ్ లో పాల్గొంటారు. నేడు ఉదయం 12 గంటలకు రామగిరి మండలంలో నూతనంగా తహాసీల్దార్ కార్యాలయం నిర్మించడానికి 65 లక్షల నిధులతో,రామగిరి కస్తూర్బా పాఠశాల అప్రోచ్ రోడ్డు మరియు కాంపౌండ్ వాల్ కోసం 67 లక్షలతో మంత్రి శంకుస్థాపన చేయనున్నారు. మధ్యాహ్నం 1 గంటలకు మంథని లోని ఆర్డీవో కార్యాలయం వద్ద డిఎంఎఫ్టి నిధుల నుండి 4.5 కోట్లతో నూతనంగా అన్ని ప్రభుత్వ కార్యాలయం ఒకే ఆవరణలో నిర్మించడానికి ఐటి పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు శంకుస్థాపన చేయనున్నారు. జెడ్ పి హెచ్ ఎస్ గర్ల్స్ పాఠశాలలో రేనోవేషన్ కోసం 30 లక్షల నిధులు సంబంధించి పనులు, ముత్తారం కస్తూర్బ పాఠశాల పనుల కోసం 35లక్షలతో,ముత్తారం మోడల్ స్కూల్ పనుల కోసం 80 లక్షలతో శంకుస్థాపన చేయనున్నారు.నేడు సాయంత్రం 6 గంటలకు మహాదేవ్ పూర్ మండలంలోని జామ మజీద్ వద్ద ముస్లిం సోదరులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొంటారు.

## ఏప్రిల్ 09 నుండి సప్త జ్యోతిర్లింగ దర్శన యాత్ర రైలు ప్రారంభం



**(నేటి శుభోదయ):** నిజామాబాదు జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్: సికింద్రాబాద్ నుంచి ఐఆర్‌సిటిసి భారత్ గౌరవ్ ప్రత్యేక టూరిస్ట్ రైలు ద్వారా ఏప్రిల్ 09న సప్త జ్యోతిర్లింగ దర్శన యాత్ర ప్రారంభం కానుందని దక్షిణ మధ్య రైల్వే అధికారులు ప్రకటించారు. ఈ రైలు సికింద్రాబాద్, నిజామాబాద్ మీదుగా ఉజ్జయిని చేరుకుంటుంది.

దర్శించగల జ్యోతిర్లింగాలు: మహాకాళేశ్వర్ (ఉజ్జయిని),నాగేశ్వర్ (ద్వారకా),సోమనాథ్, భీమశంకర్ ,త్రయంబకేశ్వర్,గృశ్నేశ్వర్,

**యాత్ర సౌకర్యాలు:**

యాత్రికుల కోసం భోజనం, హెూటల్ గదులు, రవాణా, ట్రావెల్ ఇన్సూరెన్స్ వంటి అన్ని అవసరమైన సదుపాయాలు కల్పించనున్నట్లు అధికారులు తెలిపారు. టికెట్ ప్రారంభ ధర ?20,980గా నిర్ణయించారు.

**వివరాలకు:**

9701360701, 9281030711, 9281030712 www.irctctourism.com

నిజామాబాద్ రైల్వే స్టేషన్‌లో ఏప్రిల్ 09 ఉదయం 7:00 గంటలకు ఈ ప్రత్యేక రైలు ఆగుతుందని అధికారులు వెల్లడించారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఐఆర్‌సిటిసి సికింద్రాబాద్ అధికారులు సూచించారు.

## లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



పులిచెర్ల, మార్చి 28,(నేటి శుభోదయ):- పులిచెర్ల మండలం దేవళంపేట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం లో పాలుఘన మాసం చివరి శుక్రవారం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో ఉదయం హెూమాలు జరిపారు. స్వామివారికి అభిషేకం నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించి అర్చనలు జరిపి నైవేద్యం సమర్పించి మంగళ హారతి గావించారు. ఉభయదారులుగా తుడుంవారిపల్లి కి చెందిన మాతయ్య కుటుంబసభ్యులు పూజా కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్న ప్రసాద వితరణ జరిపారు. ఆలయ ప్రధాన అర్చకులు అనంత కుమారాచర్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## బిసిటియు డైరీ ని ఆవిష్కరించిన.... కమీషనర్ సాయి చైతన్య




నిజామాబాదు జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్:**(నేటి శుభోదయ):** జిల్లా కేంద్రంలోని పోలీసు కమిషనరేట్ లో పోలీసు కమిషనర్ సాయి చైతన్య బిసి ఉపాధ్యాయ సంఘం డైరీ ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బిసి ఉపాధ్యాయ సంఘం చేస్తున్న సామాజిక కార్యక్రమాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో బిసి ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శి రాఘవాపురం గోపాలకృష్ణ, అసోసియేటడ్ అధ్యక్షులు ఎ మోహన్, వర్కింగ్ ప్రెసిడెంట్ కొట్టాల రామకృష్ణ, బిసిటియు మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి, మాక్లూర్ మండల బిసిటియు అధ్యక్షులు గంగోనె సంజీవ్, సలహాదారులు రమణ స్వామి, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల పెంపకం పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలి

బాలవికాస్ తల్లిదండ్రుల సమావేశం



నిజామాబాదు జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్/ధర్పల్లి: **(నేటి శుభోదయ):** తల్లిదండ్రులు పిల్లల పెంపకం పట్ల శ్రద్ధ వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని బాలవికాస్ జిల్లా ఇన్చార్జి డాక్టర్ మంజుల పేర్కొన్నారు. ధర్పల్లి మండల కేంద్రంలో మహిళా విభాగం వారి పాత్ర అంశంపై బాలవికాస్ విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బాలవికాస్ జిల్లా ఇన్చార్జి డాక్టర్ మంజుల, సేవాదళ్ ఇన్చార్జి పుష్పాలత, బాల వికాస్ జిల్లా జాయింట్ కో ఆర్డినేటర్ శోభ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వారు చేస్తున్న పనులపై దృష్టి పెట్టాలని అన్నారు. చిన్నతనంలో ఎలాగా వారిని మలిస్తే అలాగే తయారవుతారని, దైవభక్తి, దేశభక్తి, పెద్దలను గౌరవించడం, సమాజంలో ఎలా మెదలాలో అర్థమయ్యేలా బోధించినప్పుడు మంచి పౌరులుగా తయారవుతారని అన్నారు. ఏ విత్తనం వేస్తే అదే ఫలాలు వచ్చినట్లు మంచి నేర్పితే మంచి ఫలితాలు, చెడు నేర్చుకుంటే చెడు ఫలితాలు వస్తాయన్నారు. మంచి అలవాట్లను అలవర్చుకునేలా చూడాలన్నారు. వారికి నచ్చిన రంగం వైపు శిక్షణ అందించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కో ఆర్డినేటర్ వినిత, జాయింట్ కో ఆర్డినేటర్ జ్యోతి, సమితి మహిళా కన్వీనర్ కృష్ణవేణి, మంతెన లక్ష్మీ, పిండి మమత, సత్యసాయి ప్రతినిధులు చిలుక శంకర్, మచ్చ బుచ్చన్నలు పాల్గొన్నారు.



## విరుపాక్షమ్మకు ప్రత్యేక పూజలు



పులిచెర్ల, మార్చి 28,(నేటి శుభోదయ):- మండలంలోని దిగువ మూర్తివారిపల్లెలో వెలసిన శ్రీశ్రీ విరుపాక్షమ్మ దేవాలయంలో నాగదేవతలకు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రధాన అర్చకలు ఫణి ప్రకాష్ శర్మ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉభయదారులుగా గురుస్వామి, అరుణా మరియు మల్లికార్జున కుటుంబసభ్యులు వ్యవహారించారు.

## క్రమశిక్షణ తో కూడిన విద్యకు నిలయాలుగా మారిన శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలు

యారవ శ్రీనివాసులు (ఏఎంసీ చైర్మన్ కనిగిరి)






నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) (కనిగిరి /పామూరు): కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని ప్రముఖ విద్యాసంస్థ శ్రీ సరస్వతీ శిశు మందిర్ తొమ్మిదవ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన కనిగిరి ఏసీ చైర్మన్ యారవ శ్రీనివాసులు మాట్లాడుతూ ఉన్నతమైన లక్ష్యాలకు, క్రమశిక్షణతో కూడిన విద్యకు, హిందూ సాంప్రదాయాలకు పుట్టినిల్లుగా శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలు నిలుస్తున్నాయని ఆయన అన్నారు. పామూరు సరస్వతి శిశు మందిర్ పాఠశాల నుంచి ఎంతోమంది విద్యార్థిని విద్యార్థులు ఉన్నతమైన స్థానాల్లో ఉన్నత స్థాయిలో ఉండడమే ప్రత్యక్ష ఉదాహరణని ఆయన అన్నారు. ఇలాంటి గొప్ప విద్యా సంస్థలను ఆదరించి, అంతరించి పోతున్న హిందూ సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అక్షరా విద్యా సంస్థల కరస్పాండెంట్ కదిరి బాబు రంగారావు, డాక్టర్ కొట్టే వెంకటేశ్వర్లు, దర్శి సత్యనారాయణ, విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## పంచాయితీ కార్యదర్శుల కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక




పులిచెర్ల, మార్చి 28,(నేటి శుభోదయ):-మండలంలోని నూతనంగా గ్రామపంచాయతీ కార్యదర్శుల సంఘాన్ని శుక్రవారం ఎంపీడీవో అధ్యక్షతనత ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. పంచాయతీ స్థాయిలో కార్యదర్శులకు ఎదురయ్యే సమస్యల పైన శక్తివంచనం లేకుండా పోరాడి సమస్యను పరిష్కరించడానికి కమిటీ ఏర్పాటు చేయడం జరిగినదని ఎంపీడీవో అన్నారు.కమిటీ నిర్ణయించిన మేరకు అధ్యక్షులుగా జి నాగరాజు,ఎం నాగరాజు, ఉపాధ్యక్షులుగా, ఏ రమణయ్య, ప్రధాన కార్యదర్శి గా సి రమేష్ బాబు, సంయుక్త కార్యదర్శి గా డి ప్రవీణ్ కుమార్, కోశాధికారిగా ఏ కళ్యాణి మరియు కమిటీ సభ్యులుగా శ్రీ బాబు, రామకృష్ణయ్య, నాగరాజు, సురేష్, దేవేష్, రవిచంద్ర, ఎం.సుధాకర్, ఆర్ సుధాకర్, బాలాజీ, గణేష్, వెంకటరమణ, మురళి రేణుక, సూర్య, సంతోషన్, శివశంకర్ రెడ్డి, మైసర్, బాలకృష్ణ తదితరులు కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది.

## పేకాట అరికట్టే ప్రయత్నంలో సఫలం అవుతున్న టాస్క్ ఫోర్స్



నిజామాబాదు జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్:**(నేటి శుభోదయ):** నూతన కమిషనర్ సాయి చైతన్య ఐపీఎస్ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి జిల్లా లో జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు టాస్క్ ఫోర్స్‌ను క్రియాశీలంగా మార్చారు. ప్రతిరోజూ ఏదో ఒక చోట టాస్క్ ఫోర్స్ సిబ్బంది మెరుపు దాడులు నిర్వహిస్తూ గంజాయి, డ్రగ్స్, పేకాట వంటి అక్రమ కార్యకలాపాల్లో పాల్గొనేవారిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుంటూ కఠిన చర్యలు తీసుకుంటున్నారు. తాజాగా శుక్రవారం మాక్లూర్ మండలం అమ్రాద్ గ్రామంలో టాస్క్ ఫోర్స్ విభాగం దాడి నిర్వహించింది. టాస్క్ ఫోర్స్ ఇన్‌చార్జ్ అదనపు డీసీపీ శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో మాక్లూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ఈ పేకాట స్థావరంపై దాడి నిర్వహించారు. ఈ దాడిలో 8 మంది అనుమానితులను అదుపులోకి తీసుకుని, 6 ద్విచక్ర వాహనాలు, 8 సెల్ ఫోన్లు, రూ. 7,740 నగదు స్వాధీనం చేసుకున్నారు. మాక్లూర్ ఎస్‌హెచ్ఓ ఈ దాడిలో పాల్గొన్నారు.

## ముస్లింలకు అత్యంత పవిత్రమైన మాసం రంజాన్

మత సామరస్యానికి ప్రతీక రంజాన్

రంజాన్ శుభాకాంక్షలు

ఐటి మంత్రి సోదరుడు శ్రీను బాబు





మంథని/ రామగిరి, మార్చి -28 ( నేటిశుభోదయ): మంథని నియోజకవర్గం రామగిరి మండలంలోని సెంటనరీ కాలనీ జామా మజీద్ లో మంథని నియోజవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు బర్ల శ్రీనివాస్ మాజీ ఎంపీటీసీ ముస్త్యల శ్రీనివాస్,యూత్ కాంగ్రెస్ నాయకులు మోత్కూరి అవినాష్ గౌడ్ అద్వర్యములో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు లో పాల్గొనీ ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన దుద్దిళ్ల శ్రీను బాబు.

## ‘ప్లీజ్ సార్.. నాకూ అవకాశం ఇవ్వండి’




న్యూఢిల్లీ, : అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ముగియడంతో.. తెలంగాణ రాజకీయం హైదరాబాద్ నుంచి హస్తినకు మారింది. త్వరలో కేబినెట్ విస్తరణ ఉండనున్న నేపథ్యంలో మంత్రి పదవుల కోసం ఆశావహులు ఢిల్లీకి క్యూ కడుతున్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి, పీసీసీ చీఫ్‌తో అధిష్టానం చర్చలు పూర్తి చేసినప్పటికీ ‘చివరి అవకాశం’గా భావిస్తున్న కొందరు తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. అసెంబ్లీ సమావేశాలు ముగియడంతో.. మంత్రివర్గ విస్తరణపై రాష్ట్ర రాజకీయాల్లో వాడివేడిగా చర్చ నడుస్తోంది. తెలంగాణ కేబినెట్‌లో చోటు కోసం పెద్ద ఎత్తున లాబీయింగ్ నడుస్తోంది. ఎలాగైనా మంత్రిపదవిని ఖాయం చేసుకోవాలనే పట్టుదలతో కాంగ్రెస్ సీనియర్ ఎమ్మెల్యేలు ఉన్నారు. పార్టీ పెద్దల ఇల్లు, కార్యాలయాల చుట్టూ కొందరు ఎమ్మెల్యేలు పదే పదే చక్కర్లు కొడుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఎమ్మెల్యేలు రాజగోపాల్ రెడ్డి, దొంతి మాధవరెడ్డి, బాలు నాయక్ , మల్ రెడ్డి రంగారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ సహా పలువురు నేతలు ఢిల్లీలో మకాం వేసి తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నారు. తనకు కేబినెట్‌లో చోటు కల్పించాలని మాధవరెడ్డి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కలిశారు. పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ ఇప్పటికే ఢిల్లీలో ఉన్నారు. డీసీసీ అధ్యక్షుల సమావేశం తర్వాత ఆయన అధిష్టాన పెద్దలను కలుస్తారని సమాచారం. మరోవైపు.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కూడా శుక్రవారం ఉదయం ఢిల్లీ వెళ్లనున్నారు. ఏఐసీసీ ముసాయిదాపై జరగున్న సమావేశంలో పాల్గొననున్న భట్టి.. జాతీయ నేతలను కలసి మంత్రివర్గంలో తన వారి కోసం ప్రయత్నాలు చేస్తారనే ప్రచారం నడుస్తోంది. మంత్రివర్గంలో ఆరు బెర్తులు ఖాళీగా ఉన్నాయి. వీటిలో నాలుగు నుంచి ఐదు భర్తీ చేస్తారని తెలుస్తోంది. అతిత్వరలోనే(ఏప్రిల్ 3వ తేదీ అని ప్రచారం) మంత్రివర్గ విస్తరణ ఉండనుందని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి.

## ఢిల్లీ హైకోర్టు జడ్జి యశ్వంత్ వర్మ బదిలీకి కేంద్రం గ్రీన్ సిగ్నల్



ఢిల్లీ : హెూలీ పండుగ రోజు రాత్రి ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి యశ్వంత్ వర్మ ఇంట్లో అగ్నిప్రమాదం జరిగింది. ఆ సమయంలో కోట్లు విలువ చేసే కాలిన కరెన్సీ నోట్లు వెలుగులోకి వచ్చాయనే వార్త దేశవ్యాప్తంగా సర్వత్రా సంచలనం సృష్టించింది. ఈ ఘటనపై విచారణ చేపట్టేందుకు సుప్రీం కోర్టు ఉపక్రమించింది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని కొలీజియం ఆయనను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేసింది. నోట్ల కట్టల విషయంపై విచారణ చేపట్టేందుకు ముగ్గురు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులతో కమిటీని ఏర్పాటు చేసింది. పంజాబ్ హర్యానా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి షీల్ నాగు, హిమాచల్ ప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జీఎస్ సందవాలియా, కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి అను శివరామన్‌లను సభ్యులుగా చేర్చింది. సుప్రీం కోర్టు ఏర్పాటు చేసిన కమిటీ రెండురోజుల కిందట ఘటన జరిగిన జస్టిస్ యశ్వంత్ వర్మ నివాసానికి వెళ్లింది.అయితే, సుప్రీం కోర్టు కొలీజియం జస్టిస్ వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేయడంపై విమర్శలు వెల్లువెత్తాయి. అలహాబాద్ హైకోర్టు బార్ అసోసియేషన్‌తో పాటు దేశంలో పలు రాష్ట్రాల హైకోర్టు బార్ అసోసియేషన్‌లు సుప్రీం కోర్టు నిర్ణయాన్ని వ్యతిరేకించాయి. దీంతో ఈ నెల 21న సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని కొలీజియం ఆయనను బదిలీ చేయాలని కేంద్రానికి సిఫారసు చేసింది.ఈ క్రమంలో శుక్రవారం ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి యశ్వంత్ వర్మను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేయడానికి కేంద్రం ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఆయన తన పదవిని చేపట్టి ఉత్తరప్రదేశ్ హైకోర్టులో బాధ్యతలు స్వీకరించాలని ఆదేశించారు. కాగా, జస్టిస్ వర్మ విషయాన్ని సమీక్షిస్తున్నామని,ఒకటి లేదా రెండు రోజుల్లో ఆయన బదిలీపై నిర్ణయం తీసుకుంటామని ప్రకటించిన ఒక రోజు తర్వాత కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది.

## ఢిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్‌కు షాక్.. మరో కేసు నమోదు



ఢిల్లీ: ఆమ్‌ఆద్మీ పార్టీ అధినేత కేజ్రీవాల్‌పై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారనే ఆరోపణలపై పిటిషన్ దాఖలైన క్రమంలో ఆయనపై కేసు నమోదు చేయాలని ఇటీవల ఢిల్లీ కోర్టు ఆదేశాలు చేయగా, పోలీసులు ఆయనపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ మేరకు పోలీసులు కోర్టుకు రిపోర్ట్‌ను సమర్పించారు. ఈ కేసుకు సంబంధించిన విచారణ జరుగుతోందని, మరింత సమయం కావాలని కోర్టుకు పోలీసులు విజ్ఞప్తి చేశారు. దీంతో తదుపరి విచారణను ఏప్రిల్ 18కి కోర్టు వాయిదా వేసింది. కాగా, 2019లో ద్వారకలో భారీ హెూర్డింగ్‌లు ఏర్పాటుకు నిధులు దుర్వినియోగం చేశారని ఆరోపిస్తూ ఢిల్లీ రౌజ్‌అవెన్యూ కోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ వ్యవహారంలో కేజ్రీవాల్ సహా ఇతర నాయకులపై ఎఫ్ఐఆర్ నమోదు చేసేలా ఆదేశాలు ఇవ్వాలంటూ పిటిషనర్ న్యాయస్థానాన్ని కోరారు. ఆ అభ్యర్థనకు ఢిల్లీ కోర్టు అంగీకారం తెలిపింది. కోడ్ ఆఫ్ క్రిమినల్ ప్రొసిజర్ సెక్షన్ 156(3) కింద దరఖాస్తును అనుమతించాల్సిన అవసరం ఉందని ఈ కోర్టు అభిప్రాయపడింది. ఢిల్లీ ప్రివెన్షన్ ఆఫ్ డిఫేస్‌మెంట్ ఆఫ్ ప్రాపర్టీ యాక్ట్, 2007లోని సెక్షన్ 3 కింద నమోదు చేయాలని కోర్టు పేర్కొంది. అక్రమ హెూర్డింగ్‌లు కూలిపోవడం వల్ల గతంలో మరణాలు నమోదయ్యాయని, అందువల్ల కఠిన చర్యలు అవసరమని కోర్టు నొక్కి చెప్పింది. వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ఎస్‌హెచ్‌వోను ఆదేశించినట్లు అదనపు చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ నేహా మిట్టల్ తన తీర్పులో పేర్కొన్నారు. 2019లో దాఖలైన ఫిర్యాదులో కేజ్రీవాల్, కొందరు నేతలు ఆ ప్రాంతం అంతటా భారీ హెూర్డింగ్‌లను ఏర్పాటు చేయడం ద్వారా ప్రజా నిధులను దుర్వినియోగం చేశారని ఆరోపించారు.

## ముందస్తు బెయిల్ కోరుతూ మద్రాస్ హైకోర్టుకు కునాల్ కమ్రా



చెన్నై : స్టాండప్ కమెడియన్ కునాల్ కమ్రా అంతర్-రాష్ట్ర ముందస్తు బెయిల్ కోరుతూ మద్రాస్ హైకోర్టును ఆశ్రయించారు. జస్టిస్ సుందర్ మోహన్ ధర్మాసనం ఎదుట అత్యవసర విచారణ కోరుతూ కమ్రా తరపున న్యాయవాది వి. సురేష్ ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. గురువారం రాత్రి ఈ-ఫైలింగ్ ద్వారా ఈ పిటిషన్ దాఖలు చేయబడింది. ఈ కేసు రాజకీయ ప్రేరేపితమని, భావ ప్రకటనా స్వేచ్ఛను అడ్డుకునే యత్నమని పేర్కొన్నారు. తాను నిర్దోషినని, ఒక కళాకారుడిని వేధించడం, అడ్డుకోవడం లక్ష్యంగా పనికిరాని ఫిర్యాదుతో కేసులో ఇరికించారని కమ్రా పిటిషన్‌లో పేర్కొన్నారు. తన భద్రత, రానున్న ప్రభుత్వ సెలవుల ఆందోళనల దృష్ట్యా అంతర్‌రాష్ట్ర ముందస్తు బెయిల్ కోరుతున్నట్లు తెలిపారు. ముంబయిలో పుట్టిపెరిగినప్పటికీ భద్రత కోసం 2021లో తన నివాసాన్ని తమిళనాడు విల్లుపురానికి మార్చుకున్నట్లు తెలిపారు. ‘నయాభారత్ ‘ అనే తన తాజా షోలో ఎవరినీ ముఖ్యంగా మహారాష్ట్ర డిప్యూటీ సిఎం ఏక్‌నాథ్ షిండే పేరును పేర్కొనలేదని కోర్టుకు తెలిపారు. ఇప్పటికీ తనకు బెదిరింపులు వస్తున్నాయని అన్నారు. అంధేరీ తూర్పు ఎమ్మెల్యే ముర్జీ కాజీ పటేల్ దాఖలు చేసిన ఫిర్యాదు మేరకు ముంబయిలోని ఖార్ పోలీస్ స్టేషన్‌లో తనపై కేసు నమోదైందని పేర్కొన్నారు. ఈ కేసులో బాంబే హైకోర్టును ఆశ్రయించి ముందస్తు బెయిల్ పొందే వరకు తనకు అంతర్ రాష్ట్ర ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరారు.

# బంగ్లాతో మళ్లీ చెలిమి!



నిరుడు ఆగస్టులో జరిగిన తిరుగుబాటులో అప్పటి బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా పదవి కోల్పోయి భారత్‌లో ఆశ్రయం పొందుతున్నప్పటి నుంచీ భారత-బంగ్లాల మధ్య సంబంధాలు పూర్తిగా దెబ్బతిన్న నేపథ్యంలో తొలిసారి ప్రధాని నరేంద్ర మోదీ ఆ దేశ ప్రధాన సలహాదారు మహ్మద్ యూనుస్‌కు లేఖ రాయటం ఆహ్వానించదగ్గ పరిణామం. బంగ్లా జాతీయ దినోత్సవం సందర్భంగా త్యాగాల పునాదులపై నిర్మితమైన ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేసుకోవాలని ఆకాంక్షించారు. పదిహేనేళ్లు పాలించిన హసీనా మత ఛాందసుల్ని అదుపులో పెట్టడంలో సాధించిన విజయాలు ప్రశంసనీయమైనా, రిగ్గింగ్‌తో విజయాన్ని చేజిక్కించుకోవటం, విపక్ష నేతలను ఏళ్ల తరబడి జైళ్లపాలు చేయటం వంటి ధోరణుల్ని ఎవరూ జీర్ణించుకోలేక పోయారు. తిరుగుబాటు జరి గాక, జనం పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడినట్టయింది. హసీనా పార్టీ అవామీ లీగ్ నేత లపైనా, కార్యకర్తలపైనా దాడులతో పాటు ఆ పార్టీకి మద్దతు పలికారంటూ పలువురి ఆస్తుల్ని ధ్వంసం చేయటం మితిమీరింది. ఈ అరాచకం ఆపకపోగా అంతా సవ్యంగా ఉందంటూ యూనుస్ దబాయింపులకు దిగారు. మతఛాందసులది పైచేయి అయి మహిళలపైనా, మైనారిటీ హిందూ వర్గంపైనా దాడులకు పూనుకుంటున్నా... వివిధ ప్రాంతాల్లో హత్యలు, అత్యాచారాలు, దోపిడీలు, దొంగతనాలు బాగా పెరిగినా అదంతా తప్పుడు ప్రచారమని కొట్టిపారేశారు. గత డిసెంబర్‌లో ఆ దేశాన్ని సందర్శించిన మన విదేశాంగశాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రి ఈ నేరాలకు సంబంధించిన సాక్ష్యాధారాలను బంగ్లా విదేశాంగ సలహాదారు మహమ్మద్ తౌహిద్ హుస్సేన్‌కు అందజేశారు. భౌగోళిక రాజకీయ కోణంలో బంగ్లాదేశ్‌తో చెలిమి భారత్‌కు చాలా అవసరం. అది చిన్న దేశమే అయినా దానితో మనకు 4,096 కిలోమీటర్ల మేర సరిహద్దువుంది. ఇందులో నదీ పరీవాహక ప్రాంతం వేయి కిలోమీటర్లపైన ఉంటుంది. తాగునీటికైనా, సాగునీటికైనా తీస్తా నదీజలాలు ఆ దేశానికి ప్రాణప్రదమైనవి. ఆ నది ప్రవహించే 315 కిలోమీటర్లలోనూ 130 కిలోమీటర్లు బంగ్లాదేశ్ భూభాగంలోనే ఉంటుంది. పశ్చిమబెంగాల్‌లోని గజల్‌డోబా బరాజ్ వల్ల భారీ మొత్తం జలాలు ఆ రాష్ట్రానికే పోతాయని, తమకు మిగిలేది అతి తక్కువని బంగ్లా వాదిస్తోంది. ఆ జలాల్లో తమకు 50 శాతం వాటా ఇవ్వాలని కోరుకుంటోంది. చివరకు కనీసం తొలి దశలో 25 శాతం ఇస్తే చాలని రాజీ కొచ్చింది కూడా. కానీ మమత అందుకు కూడా ససేమిరా అన్నారు. వాస్తవానికి 2011లో నాటి యూపీఏ ప్రధాని మన్మోహన్ సింగ్ తీస్తా నదీజలాల పంపకంపై బంగ్లాతో సూత్రప్రాయంగా అంగీకారానికొచ్చారు. ఒప్పందం రూపొందింది. కానీ అప్పుడు కూడా పశ్చిమ బెంగాల్ సీఎంగా వున్న మమతా బెనర్జీ యూపీఏ భాగస్వామి కావటం, ఆ ఒప్పందానికి ఆమె ససేమిరా అనటంతో చివరి నిమిషంలో ఆగిపోయింది. ఫెనీ జలాల విషయంలోనూ ఇలాంటి పీటముడే పడింది. నదీజలాల అంశం తప్ప ఇతరేతర రంగాల్లో ద్వైపాక్షిక సంబంధాలు బాగుండేవి. భారత్ పెద్దన్న పాత్ర పోషిస్తున్నదని, తమ ప్రయోజనాలను బేఖాతరు చేస్తున్నదని బంగ్లా ప్రజానీకంలో చాన్నాళ్ల నుంచి అసంతృప్తి వుంది. దానికితోడు హసీనాకు భారత్ గట్టి మద్దతుదారుగా ఉండటంవల్లే ఆమె ఇష్టారాజ్యం సాగిందని, లక్షలాదిమంది తమ కార్యకర్తలను జైళ్లలో పెట్టారని విపక్షాల ఆరోపణ. ఈశాన్య భారత్‌లో తరచు హింసాత్మక చర్యలకు పాల్పడుతూ బంగ్లాదేశ్ శిబిరాల్లో తలదాచుకునే మిలిటెంట్లను ఆమె హయాంలో భారత్‌కు అప్పగించేవారు. ఇది కూడా అక్కడి ఛాందసవాదులకు మింగుడుపడలేదు. అయినా ఇరు దేశాలూ ఉమ్మడిగా ఎదుర్కొనాల్సిన సమస్యలూ ఉన్నాయి. ఉదాహరణకు టిబెట్‌లో బ్రహ్మపుత్ర నదిపై చైనా నిర్మించతలపెట్టిన మెడాగ్ జలవిద్యుత్ ప్రాజెక్టు ప్రపంచంలోనే అతి పెద్దది కాబోతోంది. అది మనతోపాటు బంగ్లాదేశ్ ప్రయోజనాలకు కూడా ముప్పు కలిగిస్తుంది. బంగ్లా సాగు అవసరాల్లో 55 శాతం బ్రహ్మపుత్ర నదీజలాలు తీరుస్తాయి. చైనాలోని టిబెట్‌లో యార్లుంగ్ సాంగ్పోగా మొదలై మన దేశంలో ప్రవేశించేసరికి బ్రహ్మపుత్ర అయి, బంగ్లాలో అది జమునా నదిగా మారుతుంది. ప్రస్తుత బంగ్లా వాటా జలాల్లో 5 శాతం తగ్గినా సాగు ఉత్పత్తులు 15 శాతం పడిపోతాయని మూడేళ్ల క్రితం బంగ్లా పర్యావరణ శాఖ అంచనా వేసింది. బరాజ్ నిర్మిస్తున్న ప్రాంతం భూకంపాలపరంగా ప్రమాదకరమైనది. భూ అంతర్భాగంలోని టిబెట్ పలక చురుగ్గా ఉండటమే ఇందుకు కారణం. దీనిపై ఇప్పటికే మన దేశం చైనాకు ఆందోళనను తెలియజేయగా, బంగ్లాదేశ్ సైతం ఆ బరాజ్ ప్రభావంపై రూపొందించిన నివేదికలు తమకందించాలని ఆ దేశానికి లేఖ రాసింది. బంగ్లా విముక్తి దినోత్సవంపై ప్రస్తుత పాలకులకు అంత పట్టింపు లేదు. హసీనా పతనానికి దారితీసిన ఉద్యమానికి నాయకత్వం వహించి, ప్రస్తుత ప్రభుత్వంలో ముఖ్యపాత్ర పోషిస్తున్న విద్యార్థులు తమది తటస్థ దేశంగా ఉండాలని కోరుకుంటున్నారు. ఆ ఆశయంతో గణతాంత్రిక్ ఛాత్ర సంగ్సద్ (ప్రజాతంత్ర విద్యార్థి మండలి) పేరిట గత నెలలో పార్టీ స్థాపించారు. అయితే ఛాందస వాదులు దీన్ని ఎంతవరకూ సాగనిస్తారో తెలియదు. దేశాన్ని మళ్లీ తూర్పు పాకిస్తాన్‌గా మార్చాలని వారు తహతహలాడుతున్నారు. ఇస్లామిక్ సంప్రదాయాలను అమలు చేయాలని చూస్తున్నారు. వచ్చే నెల 2 నుంచి 4 వరకూ బ్యాంకాక్‌లో జరగబోయే బంగాళాఖాత దేశాల ఆర్థిక సహకార సంఘం బిమ్‌స్టెక్ సమావేశం సందర్భంగా మోదీతో భేటీకి బంగ్లా ఆసక్తి చూపుతోంది. తాజా పరిణామంతో అది సాకారమైతే మళ్లీ ఇరు దేశాల స్నేహసంబంధాలూ పట్టాలెక్కుతాయి.

# ఇబ్బందుల్లో నల్ల సముద్ర నౌకా ఒప్పందం?



నల్ల సముద్ర ప్రాంతంలో నౌకల స్వేచ్ఛా రవాణా, ఇంధన వ్యవస్థలపై అమెరికా, రష్యా, ఉక్రెయిన్ మధ్య కుదిరిన ఒప్పందం ఇబ్బందుల్లో పడిందా అంటే వస్తున్న వార్తలు దాన్నే సూచిస్తున్నాయి. పరస్పరం ఇంధన వ్యవస్థల మీద దాడులు చేసుకోకూడదనేది దీనిలో ప్రధాన అంశం. దీన్ని ఉల్లంఘించినట్లు రెండు దేశాలు బుధవారం నాడు పరస్పరం ఆరోపించుకున్నప్పటికీ అమెరికా రంగంలోకి దిగితే పరిస్థితి చక్కపడవచ్చు. అయితే తమ వ్యవసాయ, ఎరువుల ఎగుమతి లావాదేవీలకు సంబంధించి తమ రిజర్వు, వ్యవసాయ బ్యాంకులు, ద్రవ్య సంస్థల మీద ఉన్న ఆంక్షలను ఎత్తివేస్తేనే తమ వైపు నుంచి ఒప్పందం అమలు జరుగుతుందని అంటూనే మార్చి 18 నుంచి తాము ఎలాంటి దాడులు చేయలేదని రష్యా అంటోంది. అదంతా నిజం కాదు, ఆ రోజు నుంచి ఇప్పటికి ఎనిమిది ఇంధన వసతులపై దాడి చేసినట్లు ఉక్రెయిన్ ప్రత్యారోపణ చేయగా క్రిమియా లోని గ్యాస్ నిల్వలతో సహా తమ పైప్‌లైన్ల మీద జెలెన్‌స్కీ సేనలు దాడి చేసినట్లు పుతిన్ యంత్రాంగం ప్రకటించింది. మధ్యవర్తిగా ఉన్న అమెరికా వైపు నుంచి ఇది రాసిన సమయానికి ఎలాంటి స్పందన, ప్రకటన వెలువడలేదు. ఈ ఒప్పందంతో ఐరోపా యూనియన్‌కు ఎలాంటి ప్రమేయం, పాత్ర లేదు. రష్యా సైనిక చర్యకు ప్రతిగా అమెరికాతో పాటు ఐరోపా దేశాలు కూడా ఆంక్షలు అమలు జరుపుతున్నాయి. బేషరతుగా ఉక్రెయిన్ నుంచి పుతిన్ సేనలు వైదొలిగితేనే తాము వాటి ఎత్తివేత గురించి ఆలోచిస్తామని ఐరోపా యూనియన్ ఇప్పటికే ప్రకటించింది. దీని గురించి అమెరికా నుంచి ఎలాంటి ప్రతిపాదన వెలువడలేదు. అందువలన ఏం జరుగుతుంది, ఒప్పందం ఎలా అమలు జరుగుతుందనేది ఎవరూ చెప్పలేని స్థితి. ఇంధన వ్యవస్థలపై పరస్పరం దాడులు జరుపుకున్నాయా లేదా అన్నదాన్ని పక్కన పెడితే మిగిలిన దాడులు యథాప్రకారం కొనసాగుతూనే ఉన్నాయి. ఇదిలా ఉండగా ఉక్రెయిన్‌లో శాంతికి సుముఖంగా ఉన్న కూటమి పేరుతో గురువారం నాడు పారిస్‌లో సమావేశమైన దేశాల వైఖరి ఏమిటన్నది తెలియాల్సి ఉంది. రష్యా కొత్త డిమాండ్లను ముందుకు తెచ్చిందని, ఉక్రెయిన్ ప్రతిపాదించిన 30 రోజుల కాల్పుల విరమణ గురించి స్పందించలేదని సమావేశం జరగక ముందే ఫ్రెంచి అధ్యక్షుడు మక్రాన్ ధ్వజమెత్తాడు. ఉక్రెయిన్‌కు మరో రెండు బిలియన్ల యూరోల మిలటరీ సహాయాన్ని ఫ్రాన్సు ప్రకటించింది. ఆయుధాలను వేగంగా తరలించటానికి నిర్ణయించింది. ఇది అగ్నికి ఆజ్యం పోసే వ్యవహారం తప్ప మరొకటి కాదు. బ్రిటన్, ఫ్రాన్సు దేశాల చొరవతో జరుగుతున్న పారిస్ సమావేశం ఉక్రెయిన్‌లో శాంతి స్థాపక దళాల ఏర్పాటు గురించి చర్చించనుంది. అక్కడ నాటో దళాలకు అలాంటి పాత్రను అంగీకరించేది లేదని రష్యా ముందుగానే స్పష్టం చేసింది. తాజా దాడులను ఉటంకిస్తూ మాస్కో వైపు నుంచి నిజమైన శాంతికి ప్రయత్నాలు లేవని, అందువలన కొత్త ఆంక్షలు అమలు జరపాలని పారిస్ సమావేశానికి వెళ్లే ముందు జెలెన్‌స్కీ చెప్పాడు. ఉక్రెయిన్‌లో యుద్ధం ముగిసిన వెంటనే రష్యాతో పశ్చిమ దేశాల సంబంధాలు సాధారణ స్థితికి రావటానికి దశాబ్దాలు పడుతుందని, ఎందుకంటే విశ్వాసం లేకపోవటమే అన్న నాటో ప్రధాన కార్యదర్శి మార్క్ రూటే వ్యాఖ్య పరిస్థితి సంక్లిష్టతను వెల్లడిస్తున్నది. అలాంటి ఐరోపా దేశాలు అమెరికా మాటలను నమ్మి పుతిన్‌తో రాజీకి వస్తాయా అన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న. ఈ పూర్వ రంగంలో పారిస్ సమావేశం పరిస్థితిని సమీక్షించటం తప్ప వెంటనే నూతన కార్యాచరణను చేపట్టే అవకాశాలు పరిమితం. ఇదిలా ఉండగా ఉక్రెయిన్ పోరులో రష్యా అతి పెద్ద భాగస్వామిగా ఉన్న చైనా వైఖరి మార్చుకుంటున్నట్లు కొంత మంది ఊహాగానాలతో మీడియా వార్తలను నింపుతున్నారు. భారత్, చైనా తటస్థంగా ఉన్నాయి తప్ప రష్యాకు మద్దతు ఇచ్చాయనటమే పెద్ద వక్రీకరణ. రాజకీయాల్లో ఏమైనా జరగవచ్చు. అమెరికా-రష్యా రాజీపడి దగ్గరైతే ఐరోపా దేశాలు చైనాకు దగ్గర కావచ్చని గతంలోనే జోశ్యాలు వెలువడ్డాయి. ఉక్రెయిన్‌లో శాంతిస్థాపనకు పశ్చిమ దేశాల దళాలను నియోగించాలన్న ప్రతిపాదనకు చైనా మద్దతు తెలిపినట్లు చెప్పటానికి ఆధారాలేమిటో తెలియదు. ఈ సంక్షోభం త్వరగా పరిష్కారం కావాలని చైనా గతంలోనే బహిరంగంగా ప్రకటించింది తప్ప ఎవరికీ మద్దతు ఇవ్వలేదు, ఖండించనూ లేదు. అయితే పశ్చిమదేశాల ఆంక్షలను ఖాతరు చేయకుండా రష్యా నుంచి చమురు, ఇతర ఉత్పత్తులను దిగుమతి చేసుకున్నది, అదే భారత్ కూడా చేసింది. శాంతి స్థాపక వ్యవహారాల చొరవలో తమ ప్రమేయం గురించి సీ జిన్‌పింగ్ వాకబు చేస్తున్నట్లు జర్మన్ పత్రిక ఒకటి రాసిన ఆధారం లేని వార్తను బట్టి చైనా వైఖరి మారుతున్నట్లు చిత్రిస్తున్నాయి. ఐరోపా వ్యవహారాల్లో చైనా ప్రమేయానికి అమెరికా అంగీకరిస్తుందా? దాని అనుయాయులుగా ఉన్న పశ్చిమ ఐరోపా ధనిక దేశాలు సరేనంటాయా? ఇప్పటికైతే ఊహాజనితమే, అదే జరిగితే ప్రపంచ రాజకీయ చిత్రపటమే మారిపోతుంది !

## రైతుల గోస వినని కాంగ్రెస్ ప్రభుత్వంపై ధ్వజమెత్తిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్




**(నేటి శుభోదయ):** నిజామాబాదు జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్: బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో నేడు నగరంలోని ధర్నా చౌక్ లో నిర్వహించిన రైతు సత్యాగ్రహ దీక్షలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో రైతుల పరిస్థితి దయనీయంగా మారిందని, రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేతిలో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ధ్వజమెత్తారు. అధికారంలోకి వచ్చిన వెంటనే లక్ష ఎకరాలకు సాగునీరు అందిస్తామని చేసిన హామీలు ఎక్కడికి పోయాయని ప్రశ్నించారు. పంటలకు నీరు లేక రైతులు కష్టాల్లో ఉన్నా ప్రభుత్వం చేతులెత్తేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజాం సుగర్ ఫ్యాక్టరీ పునఃప్రారంభంపై ప్రభుత్వం మౌనంగా ఉందని విమర్శించారు. రాష్ట్రంలో రైతులకు ఒక్క రూపాయి కూడా ఆర్థిక సాయం అందించలేదని, ప్రభుత్వం నిర్వాకం వల్ల రైతులు కంట నీరు పెడతున్నారని మండిపడ్డారు. అకాల వర్షాలు, కరెంట్ కొరత కారణంగా పంట నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం అందించాలని,



1?ఎకరానికి రూ.30,000 నష్టపరిహారం
2?రూ.2 లక్షల రుణమాఫీ
3?రూ.15,000 రైతు భరోసా
4?వరివరికో రూ.500 బోనస్
అందించాల్సిందిగా డిమాండ్ చేశారు.

ఇటీవల నిజామాబాద్ జిల్లాలో పసుపు బోర్డు ఏర్పాటుపై కాంగ్రెస్ నేతలు అసహనం చూపుతున్నారని, కానీ పసుపు రైతులకు ఇది ఎంతో ఉపయోగకరమని అన్నారు. గతంలో పసుపు రైతుల కోసం రోడ్డెక్కిన కాంగ్రెస్ నేతలు, ఇప్పుడు మౌనంగా ఉండటం దురదృష్టకరమన్నారు. వరి కోతలు ప్రారంభమైనందున వెంటనే ఐకేపీ కేంద్రాలు ప్రారంభించి, సకాలంలో కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని డిమాండ్ చేశారు. బస్తాలు, లారీలు తదితర సదుపాయాలు సమకూర్చాలని అన్నారు. రైతుల కష్టాలను పట్టించుకోని ఈ ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసి, సమస్యలను పరిష్కరించాలి అని ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో బీజేపీ ఇందూరు జిల్లా అధ్యక్షులు, కామారెడ్డి జిల్లా అధ్యక్షులు,రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు,మండల నాయకులు, కిసాన్ మోర్చా రాష్ట్ర, జిల్లా, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మరియు వివిధ మోర్చాల జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 17 ఏళ్ల తర్వాత చెపాక్‌లో ఆర్‌సీబీ విజయం

## చెన్నైని గెలిచారు...
## 50 పరుగులతో ఓడిన సూపర్ కింగ్స్
## పాటీదార్ అర్ధసెంచరీ, రాణించిన బౌలర్లు



ఎప్పుడో 2008లో తొలి ఐపీఎల్‌లో చెపాక్ మైదానంలో చెన్నై సూపర్ కింగ్స్‌పై రాయల్ చాలెంజర్స్ బెంగళూరు గెలిచింది. ఆ తర్వాత ఈ మైదానంలో తలపడిన ఎనిమిది మ్యాచుల్లోనూ చెన్నై చేతిలో ఓటమిపాలైంది. ఇప్పుడు ఇన్నేళ్ల తర్వాత ఎట్టకేలకు చెన్నై గడ్డపై సీఎస్‌కేపై ఆర్‌సీబీ పైచేయి సాధించింది. ముందుగా బ్యాటింగ్‌లో మెరుగైన స్కోరు సాధించిన బెంగళూరు, ఆపై పదునైన బౌలింగ్‌తో ప్రత్యర్థిని పూర్తిగా కట్టిపడేసింది. స్పిన్నర్ల రాజ్యం సాగే నెమ్మదైన తన సొంత మైదానంలో చెన్నై జట్టు ప్రభావం చూపించ లేకపోగా...స్ఫూర్తిదాయక బౌలింగ్ ప్రదర్శనతో ఆర్‌సీబీ వరుసగా రెండో విజయాన్ని నమోదు చేసింది.

చెన్నై: ఐపీఎల్ సీజన్‌లో బెంగళూరు వరుసగా రెండు ప్రత్యర్థి వేదికలపై వరుస విజయాలు అందుకుంది. శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో ఆర్‌సీబీ 50 పరుగుల తేడాతో చెన్నై సూపర్ కింగ్స్‌పై ఘన విజయం సాధించింది. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన రాయల్ చాలెంజర్స్ 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 196 పరుగులు చేసింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' రజత్ పాటీదార్ (32 బంతుల్లో 51బీ 4 ఫోర్లు, 3 సిక్స్‌లు) అర్ధ సెంచరీ సాధించగా...ఫిల్ సాల్ట్ (16 బంతుల్లో 32బీ 5 ఫోర్లు, 1 సిక్స్), విరాట్ కోహ్లి (30 బంతుల్లో 31బీ 2 ఫోర్లు, 1 సిక్స్) రాణించారు. అనంతరం చెన్నై 20 ఓవర్లలో 8 వికెట్లకు 146 పరుగులకే పరిమితమైంది. రచిన్ రవీంద్ర (31 బంతుల్లో 41బీ 5 ఫోర్లు), ఎమ్మెస్ ధోని (16 బంతుల్లో 30 నాటౌట్‌బీ 3 ఫోర్లు, 2 సిక్స్‌లు) ఫర్వాలేదనిపించారు.

పాటీదార్ అర్ధ సెంచరీ...



ఓపెనర్ సాల్ట్ దూకుడుగా ఇన్నింగ్స్ ప్రారంభించగా, మరో ఎండ్‌లో కోహ్లి మాత్రం కాస్త తడబడ్డాడు. తన స్థాయికి తగినట్లుగా వేగంగా ఆడలేకపోయాడు. ఖలీల్ వేసిన తొలి ఓవర్లో వరుసగా రెండు ఫోర్లు కొట్టిన సాల్ట్...అశ్విన్ వేసిన తర్వాత ఓవర్లో సిక్స్, 2 ఫోర్లు బాదాడు. అయితే ధోని అద్భుత స్టంపింగ్‌కు సాల్ట్ వెనుదిరగ్గా, దేవ్‌దత్ పడిక్కల్ (14 బంతుల్లో 27బీ 2 ఫోర్లు, 2 సిక్స్‌లు) క్రీజ్‌లో ఉన్నంత సేపు ధాటిని ప్రదర్శించాడు. జడేజా ఓవర్లోనే అతను 2 ఫోర్లు, సిక్స్ కొట్టాడు. ఎట్టకేలకు పతిరణ ఓవర్లో కోహ్లి వరుసగా సిక్స్, ఫోర్ కొట్టినా...నూర్ బౌలింగ్‌లో అవుటై నిరాశగానే వెనుదిరిగాడు. మరో వైపు జడేజా ఓవర్లో సిక్స్, 2 ఫోర్లతో పాటీదార్ తన జోరును కొనసాగించాడు. ఈ క్రమంలో 30 బంతుల్లో అతని హాఫ్ సెంచరీ పూర్తయింది.

ఇలాంటి స్థితిలో ఐదు పరుగుల వ్యవధిలో జితేశ్ శర్మ (12), పాటీదార్, కృనాల్ పాండ్యా (0) వికెట్లు తీసి బెంగళూరును కొద్ది సేపు చెన్నై నిలువరించగలిగింది. అయితే స్యామ్ కరన్ వేసిన ఆఖరి ఓవర్లో టిమ్ డేవిడ్ (8 బంతుల్లో 22 నాటౌట్‌బీ 1 ఫోర్, 3 సిక్స్‌లు) వరుసగా మూడు సిక్సర్లు బాది స్కోరును 200కు చేరువగా తీసుకొచ్చాడు.

సమష్టి వైఫల్యం...

ఛేదనలో చెన్నై తీవ్రంగా ఇబ్బంది పడింది. రచిన్ కొన్ని చక్కటి షాట్లు ఆడటం మినహా ఒక్క బ్యాటర్ కూడా కనీస ప్రదర్శన ఇవ్వలేదు. చెప్పుకోదగ్గ భాగస్వామ్యం కూడా లేకుండా తక్కువ వ్యవధిలో సీఎస్‌కే వరుసగా వికెట్లు కోల్పోయింది. ఒకే స్కోరు వద్ద రాహుల్ త్రిపాఠి (5), రుతురాజ్ గైక్వాడ్ (0) వెనుదిరగ్గా, దీపక్ హుడా (4), స్యామ్ కరన్ (8) పూర్తిగా విఫలమయ్యారు. శివమ్ దూబె (15 బంతుల్లో 19బీ 2 ఫోర్లు, 1 సిక్స్), రవీంద్ర జడేజా (19 బంతుల్లో 25బీ 2 ఫోర్లు, 1 సిక్స్) కూడా పెద్దగా ప్రభావం చూపలేదు. ఆర్‌సీబీ బౌలర్లు క్రమం తప్పకుండా వికెట్లు తీస్తూ చెన్నైపై ఒత్తిడిని కొనసాగించారు. ఆరంభంలో పవర్‌ప్లే ముగిసే సరికి 3 వికెట్లు కోల్పోయి 30 పరుగులు మాత్రమే చేసిన చెన్నై ఆ తర్వాత కోలుకోలేకపోయింది. ఆఖర్లో 28 బంతుల్లో 98 పరుగులు చేయాల్సిన స్థితిలో బరిలోకి దిగిన ధోని అభిమానులను అలరించే కొన్ని షాట్లు కొట్టడం మినహా అవి జట్టుకు ఏమాత్రం ఉపయోగపడలేదు. కృనాల్ వేసిన చివరి ఓవర్లో ధోని 2 సిక్స్‌లు, ఫోర్ కొట్టడానికి చాలా ముందే ఓటమి ఖాయమైపోయింది!

స్కోరు వివరాలు:

రాయల్ చాలెంజర్స్ బెంగళూరు ఇన్నింగ్స్: సాల్ట్ (స్టంప్డ్) ధోని (బి) నూర్ 32బీ కోహ్లి (సి) రచిన్ (బి) నూర్ 31బీ పడిక్కల్ (సి) గైక్వాడ్ (బి) అశ్విన్ 27బీ పాటీదార్ (సి) కరన్ (బి) పతిరణ 51బీ లివింగ్‌స్టోన్ (బి) నూర్ 10బీ జితేశ్ (సి) జడేజా (బి) అహ్మద్ 12బీ డేవిడ్ (నాటౌట్) 22బీ కృనాల్ (సి) హుడా (బి) పతిరణ 0బీ భువనేశ్వర్ (నాటౌట్) 0బీ ఎక్స్‌ట్రాలు 11బీ మొత్తం (20 ఓవర్లలో 7 వికెట్లకు) 196. వికెట్ల పతనం: 1-45, 2-76, 3-117, 4-145, 5-172, 6-176, 7-177. బౌలింగ్: ఖలీల్ అహ్మద్ 4-0-28-1, రవిచంద్రన్ అశ్విన్ 2-0-22-1, స్యామ్ కరన్ 3-0-34-0, నూర్ అహ్మద్ 4-0-36-3, రవీంద్ర జడేజా 3-0-37-0, పతిరణ 4-0-36-2.

చెన్నై సూపర్ కింగ్స్ ఇన్నింగ్స్: రచిన్ రవీంద్ర (బి) దయాళ్ 41బీ త్రిపాఠి (సి) సాల్ట్ (బి) హాజల్‌వుడ్ 5బీ గైక్వాడ్ (సి) (సబ్) భాండగే (బి) హాజల్‌వుడ్ 0బీ హుడా (సి) జితేశ్ (బి) భువనేశ్వర్ 4బీ స్యామ్ కరన్ (సి) కృనాల్ (బి) లివింగ్‌స్టోన్ 8బీ శివమ్ దూబే (బి) దయాళ్ 19బీ జడేజా (సి) సాల్ట్ (బి) హాజల్‌వుడ్ 25బీ అశ్విన్ (సి) సాల్ట్ (బి) లివింగ్‌స్టోన్ 11బీ ధోని (నాటౌట్) 30బీ నూర్ (నాటౌట్) 0బీ ఎక్స్‌ట్రాలు 3బీ మొత్తం (20 ఓవర్లలో 8 వికెట్లకు) 146. వికెట్ల పతనం: 1-8, 2-8, 3-26, 4-52, 5-75, 6-80, 7-99, 8-130. బౌలింగ్: భువనేశ్వర్ 3-0-20-1, హాజల్‌వుడ్ 4-0-21-3, యశ్ దయాళ్ 3-0-18-2, లివింగ్‌స్టోన్ 4-0-28-2, సుయాశ్ శర్మ 4-0-32-0, కృనాల్ పాండ్యా 2-0-26-0.

**ఐపీఎల్‌లో నేడు**

**గుజరాత్ X ముంబై**

**వేదిక: అహ్మదాబాద్**

**రాత్రి 7: 30 గంటల నుంచి స్టార్ స్పోర్ట్స్, జియో హాట్‌స్టార్‌లో ప్రత్యక్ష ప్రసారం**

## ఏప్రిల్‌లో పవర్‌ఫుల్ కొత్త ఎలక్ట్రిక్ కార్లు.. మారుతి సుజుకి నుంచి తొలి ఈవీ!



గత రెండు, మూడు నెలల్లో ఇండియా మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో 2025 రెండవ దశలో అనేక కొత్త కార్లు విడుదలయ్యాయి. వచ్చే ఆర్థిక సంవత్సరం మొదటి నెలలో దేశంలో ఎలక్ట్రిక్ వాహనాలు, పెట్రోల్-డీజిల్ సహా అనేక కొత్త కార్లు విడుదల కానున్నాయి. టాటా తన హారియర్ డాట్ EV ని పరిచయం చేయగా, MG రెండు కొత్త EV లను విడుదల చేస్తుంది. ఏప్రిల్ 2025 నెలలో భారత మార్కెట్లో విడుదల కానున్న కొత్త కార్లు, SUV ల జాబితా గురించి తెలుసుకుందాం. మారుతి సుజుకి తొలి ఎలక్ట్రిక్ కారు ఈ-విటారా. 2025 ఏప్రిల్‌లో భారతదేశంలో విడుదలయ్యే అవకాశం ఉంది. ఇది మారుతి సుజుకి మొట్టమొదటి ఎలక్ట్రిక్ కారు అవుతుంది. ఇండియా మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో 2025లో ఈ-విటారాను కూడా ప్రదర్శించారు. ఇది మిడ్-సైజ్ ఎలక్ట్రిక్ SUV అవుతుంది. దీనిని సుజుకి గుజరాత్ ప్లాంట్‌లో తయారు చేస్తారు. ఈ-విటారా టాటా కర్వ్ EV, MG ZS EV, హ్యుందాయ్ క్రెటా EV, మహీంద్రా BE05 లతో పోటీ పడనుంది. దీని పరిధి 500 కి.మీ. కియా కారెన్స్ ఫేస్‌లిఫ్ట్ కొరియన్ ఆటోమేకర్ కియా ఏప్రిల్ 2025లో దేశంలో కొత్త కారెన్స్ ఫేస్‌లిఫ్ట్‌ను పరిచయం చేయనుంది. 2025 కియా కారెన్స్ ఫేస్‌లిఫ్ట్ భారతీయ రోడ్లపై పరీక్షిస్తున్నట్లు చాలాసార్లు కనిపించింది. ఈ కారు కొత్త డిజైన్, కొత్త ఫీచర్లు, అప్‌గ్రేడ్ చేసిన ఇంటీరియర్‌తో వస్తుంది. ఆసక్తికరంగా ప్రస్తుత మోడల్ కొత్త కారెన్స్‌తో పాటు విక్రయించనుంది. దీనికి కొత్త నేమ్‌ప్లేట్ ఉంటుంది. టాటా హారియర్ EV టాటా మోటార్స్ ఏప్రిల్ 2025లో హారియర్ EV ధరలను ప్రకటించే అవకాశం ఉంది. ఈ మోడల్‌ను 2025 ఇండియా మొబిలిటీ ఎక్స్‌పో, ఇటీవల జరిగిన టాటా EV డేలో ప్రవేశపెట్టారు. ఇది ICE మోడల్‌ని పోలి ఉంటుంది. అయితే ఈ ఎస్‌యూవీ కొన్ని ఈవీ-నిర్దిష్ట డిజైన్ అంశాలను కలిగి ఉంది. ఈ



ఎస్‌యూవీలో కొత్త బ్లాంకెడ్-ఆఫ్ గ్రిల్, సవరించిన ఎయిర్ డ్యామ్‌లు, కొత్త స్కిడ్ ప్లేట్లు ఉన్నాయి. నిస్సాన్ మాగ్నైట్ CNG నిస్సాన్ ఏప్రిల్ 2025లో మాగ్నైట్ కాంపాక్ట్ SUV CNG వెర్షన్‌ను విడుదల చేసే అవకాశం ఉంది. ఇది 1.0-లీటర్ నేచురల్లీ-ఆస్పిరేటెడ్ పెట్రోల్ ఇంజిన్‌తో శక్తినిస్తుంది. డీలర్‌షిప్ స్థాయిలో సీఎన్‌జీ కిట్‌తో అమర్చి ఉంటుంది.

నిస్సాన్ డీలర్లు సీఎన్‌జీ కిట్‌కు 1 సంవత్సరం వారంటీని అందిస్తారు. పవర్, టార్క్ గణాంకాలు ఇంకా వెల్లడి కాలేదు. కానీ మైలేజ్ 25 కి.మీ/కి.మీ వరకు పెరుగుతుందని అంచనా. EV సైబర్‌స్టర్, MG M9 EV MG మోటార్ ఇండియా 2-డోర్ల స్పోర్ట్స్ ఎలక్ట్రిక్ కారు సైబర్‌స్టర్‌ను ఏప్రిల్ 2025లో విడుదల చేయనున్నాయి. ఇది MG సెలెక్ట్ ప్రీమియం షోరూమ్‌ల ద్వారా విక్రయించనుంది. ఎంజీ సైబర్‌స్టర్ భారతదేశంలో అత్యంత సరసమైన ఎలక్ట్రిక్‌స్పోర్ట్స్ కారు అవుతుంది. దీని ధర దాదాపు రూ. 60 లక్షలు (ఎక్స్-షోరూమ్) ఉండే అవకాశం ఉంది. ఈ కారు కేవలం 3.2 సెకన్లలోనే 0 నుండి 100 కి.మీ. వేగాన్ని అందుకోగలదు. దీని పరిధి 580 కి.మీ. MG నుండి మరో లగ్జరీ MG M9 EV MG ఏప్రిల్ లో లాంచ్ అయ్యే అవకాశం ఉంది. 'సెలెక్ట్' అవుట్‌లెట్‌ల ద్వారా విక్రయిస్తున్న రెండవ ఎంజీ మోడల్ ఇది. దీని పరిధి 430 కి.మీ.

## ఈ మెషిన్ మీ ఇంట్లో ఉంటే ఒక్క దోమ కూడా రాదు.. 70 శాతం డిస్కౌంట్‌తో..



సైన్యంపెరిగిపోయింది. దీనివల్ల రాత్రి నిద్రకు భంగం కలుగుతుంది. దోమల నుంచి వచ్చే శబ్దం కొన్నిసార్లు ఇబ్బందికరంగా మారుతుంది. ఈ రోజుల్లో మీరు ఇవన్నీ అనుభవిస్తుంటే ఈ యంత్రం మీకు సహాయం చేస్తుంది. ఒక విధంగా ఈ యంత్రం మీ ఇంటి తలుపుకు కాపలాగా ఉంటుంది. దీనివల్ల ఒక్క దోమ కూడా లోపలికి ప్రవేశించదు. ఈ యంత్రం చాలా తక్కువ ధరకు లభిస్తుంది. ఈ దోమలను చంపే యంత్రం మీకు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది పర్యావరణ అనుకూల యంత్రం. మీరు దీన్ని ఇండోర్, అవుట్‌డోర్ రెండింటిలోనూ ఉంచవచ్చు. దీనిని బెడ్ రూమ్ నుండి రెస్టారెంట్, ఆఫీస్ వరకు ఎక్కడైనా ఉపయోగించవచ్చు. అయితే, దీని అసలు ధర రూ.3,999. కానీ మీరు దీన్ని అమెజాన్ నుండి 70 శాతం తగ్గింపుతో రూ. 1,199 కి కొనుగోలు చేయవచ్చు.

**దోమల నివారిణి దీపం**

మీరు ఈ దీపాన్ని ఏదైనా ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లో రూ. 300 నుండి రూ. 400 మధ్య ధరకు పొందవచ్చు. ఈ దీపం దోమలకు ఒక ఉచ్చు. ఇది సురక్షితమైన, నిశ్శబ్ద యంత్రం. ఇది పని చేస్తున్నప్పుడు ఎలాంటి శబ్దం చేయదు.

**బ్యాట్:**

దోమలను తరిమికొట్టేందుకు బ్యాట్‌ను సైతం వాడుతుంటాము. ఇది దోమలను చంపేందుకు ఉపయోగకరంగా ఉంటుంది. ఇంట్లో ఎక్కడైనా తిరుగుతూ దోమలను చంపేయవచ్చు. దీనిని ఛార్జింగ్ చేయాల్సి ఉంటుంది. దీనిలో LED లైట్ కూడా అందుబాటులో ఉంది. మీరు దానిని ఏ స్థానిక దుకాణం నుండి అయినా పొందవచ్చు. ఆన్‌లైన్‌లో కొనుగోలు చేయడానికి, మీరు బ్లింకిట్, అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, మీషో ప్లాట్‌ఫామ్‌ల నుండి కూడా ఆర్డర్ చేయవచ్చు. ఇక్కడ మీరు దీన్ని 300 నుంచి 600 రూపాయలకు సులభంగా పొందవచ్చు. ఇది ఉపయోగించడానికి కూడా సులభం. బటన్‌ను నొక్కడం ద్వారా దోమలు కనిపించిన చోట మీరు దీన్ని ఉపయోగించవచ్చు. పిల్లలు దీనికి దూరంగా ఉండటం మంచిదంటున్నారు నిపుణులు. ఎందుకంటే ఆ బ్యాట్‌పై పిల్లల వెళ్లు పడినట్లయితే షాక్ వస్తుంది. అందుకే జాగ్రత్తగా ఉండటం మంచిది.



## పండ్లను ఖాళీ కడుపుతో తింటే ఏం జరుగుతుందో తెలుసా..?



పండ్లను ఉదయం వేళ ఖాళీ కడుపుతో తింటే కొన్ని సమస్యలు తలెత్తవచ్చు. ఆరో గ్యానికి మేలు చేసే పండ్లు ఖాళీ కడుపుతో తింటే సమస్యలు సృష్టిం చవచ్చు. పండులో ఫైబర్, పాలీ ఫినాల్స్, ఫ్రక్టోజ్ వంటి చెక్కరలు పుష్కలంగా ఉం టాయి. పండ్లను ఖాళీ కడుపుతో తింటే రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగి ప్రమాదం ఉంది. ఇది మధుమేహం ఉన్నవారికి మం చిది కాదు. ఖాళీ కడుపుతో పండ్లు తినడం ఆరో గ్యానికి మంచిదే. కానీ, కొన్ని జాగ్రత్తలు తీసు కోవడం అవసరం.ఖాళీ కడు పుతో పండ్లు తినడం వల్ల కలిగే ప్రయో జనాలు. ఆహార ముల్యం ఎక్కువగా గ్రహించ బడుతుంది - ఖాళీ కడుపుతో తింటే పండ్లలోని విటమిన్లు, మినరల్స్, ఫైబర్ బాగా శరీరానికి శోషించ బడతాయి. జీర్ణవ్యవస్థకు మేలు - కొంతమంది భోజనంతోపాటు పండ్లు తింటే అసిడిటీ, గ్యాస్ సమస్యలు వస్తాయి. కానీ ఖాళీ కడుపుతో తింటే అలా ఉండదు. శక్తిని త్వరగా అందిస్తాయి - పండ్లలో ఉన్న నేచురల్ షుగర్ తక్షణ శక్తినిస్తుంది. ముఖ్యంగా ఉదయం తింటే రోజంతా చురుకుగా ఉండొచ్చు. పాచక రసాల ఉత్పత్తిని మెరుగుపరుస్తాయి - ఇవి కడుపులో మంచి బ్యాక్టీరియాను పెంచి జీర్ణక్రియకు సహాయపడతాయి. ఎలాగైనా తినవచ్చు - సపోటా, పైనాపిల్, పుచ్చకాయ, సీతాఫలము, పాపయా, మామిడి, నారింజ, ద్రాక్ష, యాపిల్, ముసంబి. సిట్రస్ పండ్లు గ్యాస్, అసిడిటీ ఉన్నవారు ఖాళీ కడుపుతో తినకపోవడం మంచిది. కెలబడు పండ్లు (కోదిగుడ్డు పండు, అరటిపండు): కొంతమందికి జీర్ణ సమస్యలు కలిగించవచ్చు, కాబట్టి తిన్న తర్వాత నీరు త్రాగకూడదు. అసిడిటీ ఉన్నవారు - ముద్దపప్పు లేదా మైదా పదార్థాలతో పాటు తిన్నా సమస్యలుండవచ్చు. గ్యాస్ట్రిక్ సమస్యలతో బాధపడుతున్నవారు - కొన్ని పండ్లు ఖాళీ కడుపుతో తింటే సమస్యలు పెరిగే అవకాశముంది. ఖాళీ కడుపుతో తినగలిగే పండ్లు ఆరోగ్యానికి మంచివే. అయితే, మీ శరీరానికి ఏది సూటవుతుందో గమనించి తినటం ఉత్తమం.

## పండ్లను ఖాళీ కడుపుతో తింటే ఏం జరుగుతుందో తెలుసా..?

పండ్లను ఉదయం వేళ ఖాళీ కడుపుతో తింటే కొన్ని సమస్యలు తలెత్తవచ్చు. ఆరోగ్యానికి మేలు చేసే పండ్లు ఖాళీ కడుపుతో తింటే సమస్యలు సృష్టించవచ్చు.

పండులో ఫైబర్, పాలీఫినాల్స్, ఫ్రక్టోజ్ వంటి చెక్కరలు పుష్కలంగా ఉంటాయి. పండ్లను ఖాళీ కడుపుతో తింటే రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగి ప్రమాదం ఉంది. ఇది మధుమేహం ఉన్నవారికి మంచిది కాదు. ఖాళీ కడుపుతో పండ్లు తినడం ఆరోగ్యానికి మంచిదే.

కానీ, కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం అవసరం.

ఖాళీ కడుపుతో పండ్లు తినడం వల్ల కలిగే ప్రయోజనాలు. ఆహార ముల్యం ఎక్కువగా గ్రహించబడుతుంది - ఖాళీ కడుపుతో తింటే పండ్లలోని విటమిన్లు, మినరల్స్, ఫైబర్ బాగా శరీరానికి శోషించబడతాయి. జీర్ణవ్యవస్థకు మేలు - కొంతమంది భోజనంతోపాటు పండ్లు తింటే అసిడిటీ, గ్యాస్ సమస్యలు వస్తాయి.

కానీ ఖాళీ కడుపుతో తింటే అలా ఉండదు. శక్తిని త్వరగా అందిస్తాయి - పండ్లలో ఉన్న నేచురల్ షుగర్ తక్షణ శక్తినిస్తుంది. ముఖ్యంగా ఉదయం తింటే రోజంతా చురుకుగా ఉండొచ్చు. పాచక రసాల ఉత్పత్తిని మెరుగుపరుస్తాయి - ఇవి కడుపులో మంచి బ్యాక్టీరియాను పెంచి జీర్ణక్రియకు సహాయపడతాయి.

ఎలాగైనా తినవచ్చు - సపోటా, పైనాపిల్, పుచ్చకాయ, సీతాఫలము, పాపయా, మామిడి, నారింజ, ద్రాక్ష, యాపిల్, ముసంబి. సిట్రస్ పండ్లు గ్యాస్, అసిడిటీ ఉన్నవారు ఖాళీ కడుపుతో తినకపోవడం మంచిది.

కెలబడు పండ్లు (కోదిగుడ్డు పండు, అరటిపండు):

కొంతమందికి జీర్ణ సమస్యలు కలిగించవచ్చు, కాబట్టి తిన్న తర్వాత నీరు త్రాగకూడదు. అసిడిటీ ఉన్నవారు - ముద్దపప్పు లేదా మైదా పదార్థాలతో పాటు తిన్నా సమస్యలుండవచ్చు. గ్యాస్ట్రిక్ సమస్యలతో బాధపడుతున్నవారు - కొన్ని పండ్లు ఖాళీ కడుపుతో తింటే సమస్యలు పెరిగే అవకాశముంది.

ఖాళీ కడుపుతో తినగలిగే పండ్లు ఆరోగ్యానికి మంచివే. అయితే, మీ శరీరానికి ఏది సూటవుతుందో గమనించి తినటం ఉత్తమం.



## మరో బాంబ్ పేల్చిన ట్రంప్.. బంగారం ధరల్లో ఊహించని మార్పు..!

పసిడి ప్రియులకు చుక్కలు కనిపిస్తున్నాయి. దేశీయంగా, అంతర్జాతీయంగా గత నాలుగైదు రోజులుగా తగ్గినట్లే కనిపించినా.. ఇప్పుడు ఒక్కసారిగా ఊహించని మార్పు కనిపించింది. మరోసారి జీవన కాల గరిష్టాలకు చేరాయి. ఇవాళ ఇంట్రాడేలో స్పాట్ గోల్డ్ రేటు 31.10 గ్రాములకు 3059 డాలర్ల మార్కు వద్ద రికార్డు గరిష్టాల్ని చేరుకుంది. కిందటి సెషన్లో 3020 డాలర్ల స్థాయిలో ఉండగా.. ఒక్కరోజే ఒక శాతానికిపైగా పెరిగి.. చరిత్రలో తొలిసారి పసిడి ధర ఈ స్థాయికి చేరింది. అమెరికా ప్రభుత్వం ఇటీవల దిగుమతి సుంకాలను పెంచడంతో.. ఆర్థిక అనిశ్చితి పెరిగింది. దీంతో పెట్టుబడిదారులు సురక్షిత పెట్టుబడుల వైపు మొగ్గుచూపుతున్నారు. గరిష్ట స్థాయిల వద్ద ప్రాఫిట్ బుకింగ్ జరగడంతో గత వారం రోజుల్లో.. కాస్త తగ్గుముఖం పట్టాయి. కానీ ఇప్పుడు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కొత్త సుంకాల నేపథ్యంలో రేట్లు పుంజుకున్నాయి. విదేశాల్లో తయారై.. అమెరికాలోకి దిగుమతి అయ్యే కార్లపై దిగుమతి సుంకాల్ని 25 శాతం విధించనున్నట్లు ప్రకటించారు. ఈ నిర్ణయం ఏప్రిల్ 2 నుంచి అమల్లోకి రానుందని వెల్లడించారు. ఇలా ట్రంప్ నిర్ణయంతో.. మరోసారి అనిశ్చితి నెలకొని.. వాణిజ్య యుద్ధ భయాలు మరోసారి పెరిగాయి. అందుకే.. ఒక్కసారిగా ఈ మార్పు కనిపించిందని నిపుణులు చెబుతున్నారు. బంగారం అంటే పెట్టుబడిదారులకు నమ్మకం. ఏదైనా సంక్షోభం వస్తే ఆదుకుంటుందని భావిస్తుంటారు. ఈ ఏడాదిలో ఇప్పటివరకు బంగారం ధర 15 శాతానికిపైగా పెరగడం దీనికి సాక్ష్యంగా నిలుస్తోంది. ఈ ఏడాదిలో ఇప్పటికే 17 సార్లు బంగారం ధర ఆల్ టైమ్ గరిష్ట స్థాయిని చేరుకుంది. దేశీయంగా బంగారం ధరలు విషయానికి వస్తే.. హైదరాబాద్ లో తాజాగా రూ. 400 పెరగ్గా 22 క్యారెట్ల బంగారం ధర తులానికి రూ. 82,350 వద్ద ఉంది. ఇది వాస్తవ ధర కాదని గుర్తుంచుకోవాలి. జువెల్లరీ కొనుగోలు చేసినప్పుడు మేకింగ్ ఛార్జీలు సహా 3 శాతం జీఎస్టీ, హాల్ మార్క్ ఛార్జీలు వంటివి వర్తిస్తాయి. ఇక 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ. 440 పెరిగింది.దీంతో ఇప్పుడు రూ. 89,840 వద్ద ఉంది. యూఎస్ గోల్డ్ ఫ్యూచర్స్ కూడా 1.3 శాతం పెరిగి 3069 డాలర్లకు చేరుకుందని రాయిటర్స్ ప్రకటించింది. సాధారణంగా బంగారం అనేది.. అనిశ్చితి సమయంలో.. ఆర్థిక మందగమనం సమయంలో.. అధిక ద్రవ్యోల్బణం సమయంలో.. సురక్షిత పెట్టుబడి సాధనంగా మారుతుంది. ఇప్పుడు అమెరికాలో ట్రంప్ నిర్ణయాలతో ద్రవ్యోల్బణం పెరుగుతుండటం.. ఆర్థిక వృద్ధి మందగమనం సంకేతాలు ఉన్నాయి. దీంతోనే రేట్లు ఇంకా పెరుగుతూనే ఉన్నాయి. ఇంకా రాజకీయ, భౌగోళిక ఉద్రిక్త పరిస్థితుల సమయంలోనూ బంగారం ధర పెరుగుతుంటుంది.దీనికి తోడు ప్రముఖ గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ బ్యాంక్, ఆర్థిక సేవల కంపెనీ గోల్డ్మన్ సాక్స్ కూడా బంగారం ధరలను సవరించింది. ఈ ఏడాది చివరినాటికి ఔన్సుకు 3300 డాలర్లకు పెరుగుతుందని పేర్కొంది. గతంలో 3100 డాలర్లుగానే అంచనా వేసింది. కేంద్ర బ్యాంకులు కూడా బంగారం విపరీతంగా కొనుగోలు చేస్తుండటం సహా ఈటీఎఫ్లోకి పెట్టుబడుల ప్రవాహం.. పసిడికి మరింత బలం చేకూరుస్తుందని తెలిపింది.



Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620